WWW.nindam.co.in
తెలుగు దినపత్రిక
# నినాదం
నిఖార్సైన జర్నలిజం
గురువారం, జూన్ 6, 2024 | సంపుటి - 20 | సంచిక 266 | వెల - 6 | పేజీలు - 12
Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.



## 17వ లోక్‌సభ రద్దు
### సభ రద్దును కోరిన ప్రధాని
### రాష్ట్రపతికి రాజీనామా లేఖ సమర్పణ
### ప్రకటన విడుదల చేసిన రాష్ట్రపతి భవన్

02

**న్యూఢిల్లీ,జూన్5(నినాదం):**
భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము 17వ లోక్‌సభను రద్దు చేశారు. ప్రస్తుత లోక్‌సభను రద్దు చేయాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సారధ్యంలోని కేంద్ర క్యాబినెట్ బుధవారం ఉదయం సిఫారసు చేసింది. ఆ వెంటనే మోదీ తన రాజీనామాతో పాటు మంత్రివర్గ రాజీనామా పత్రాలను రాష్ట్రపతిని కలిసి నేరుగా కలిసి సమర్పించారు.

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం
## అది ఉగాది పచ్చడి లాంటిదని భావిస్తున్నాం
### బిజెపికి బిఆర్ఎస్ పూర్తిగా అమ్ముడుపోయింది

- గతంలో 3 సీట్లు ఇచ్చిన ప్రజలు ఇప్పుడు 8చోట్ల గెలిపించారు
- గెలుపోటములకు పిసిసి చీఫ్‌గా బాధ్యత పూర్తిగా నాదే
- ఉమ్మడి ఎపి సమస్యలను చర్చలతో పరిష్కరించుకుంటాం
- మీడియా సమవేశంలో సిఎం రేవంత్ రెడ్డి స్పష్టీకరణ

ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని, ఇది తమకు ఉడాది పచ్చడి లాంటిదని సిఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. పార్మలెంట్ ఎన్నికల్లో తమ మీద విశ్వాసం ఉంచిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్లమెంట్ ఎన్నికల ఫలితాలు సంతోషాన్నిచ్చాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కాంగ్రెస్‌కు మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు.



**హైదరాబాద్,జూన్5(నినాదం):**
కాంగ్రెస్ ను ఆదరించిన ప్రజలకు సీఎం రేవంత్ కృతజ్ఞతలు తెలిపారు. ఖర్గే, సోనియా దిశానిర్దేశంతో మంచి ఫలితాలు సాధించామని స్పష్టం చేశారు. వంద రోజుల పాలను ప్రజలు ఆదరించారన్నారు. అసెంబ్లీ ఎన్నికల కంటే మా ఓటింగ్ శాతం పెరిగిందని తెలిపారు. అందుకే కాంగ్రెస్ పాలనను మెచ్చుకుని ప్రజలు ఓటేశారని వెల్లడిరచారు సీఎం రేవంత్ రెడ్డి. 2019లో మూడు ఎంపీ సీట్లు ఇస్తే 2024లో ఆ సంఖ్య 8కి పెరిగిందని చెప్పారు. బీజేపీ గెలిచిన 8 సీట్లలో బీఆర్ఎస్ 7 చోట్లలో డిపాజిట్లు కోల్పోయిందని అన్నారు.

## కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్
### 8 సీట్ల గెలుపుతో తిరుగులేని నేతగా నిరూపణ
### బిజెపి బెదిరింపులు ఇక సాగక పోవచ్చు

2లో

తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు ఓ రకంగా సిఎం రేవంత్ రెడ్డికి బూస్ట్ లాంటివే. మూడు స్థానాలు ఉన్న పార్టీని 8కి చేర్చిన ఘనత రేవంత్‌దే. ఇపపుడు పార్టీలోనూ, ప్రబుత్వంలోనూ ఇక రేవంత్ రెడ్డికి తిరుగు లేనట్లే. అలాగే మున్ముందు ఆయన తీసుకోబోయే నిర్ణయాలు అతడి స్థాయిని మరింత పెంచగలవు.

## మా అసోసియేషన్ నుంచి నటి హేమ సస్పెండ్

**హైదరాబాద్, నినాదం:**

2లో..



టాలీవుడ్ నటి హేమకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను ఆమెను సస్పెండ్ చేస్తూ 'మా' అసోసియేషన్ కీలక నిర్ణయం తీసుకుంది. అయితే మా అసోసియేషన్‌లో నటి హేమ సభ్యత్వాన్ని శాశ్వతంగా రద్దు చేసే యోచనలో ఉన్నట్లు సమాచారం. ఈ విషయంపై మా అసోసియేషన్ అధ్యక్షుడు, హీరో మంచు విష్ణు గురువారం నిర్ణయం తీసుకునే అవకాశం ఉందని తెలుస్తోంది.

## బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్
### మంత్రి కోమటిరెడ్డి వ్యాఖ్యలు

2లో..



**హైదరాబాద్, నినాదం:**
బై బై బీఆర్ఎస్ అంటూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వ్యాఖ్యానించారు. నాలుగు నెలలకే రెఫరెండం అని ప్రజల్లోకి వెళ్లి ఓటు శాతం పెంచుకున్నామన్నారు. బీఆర్ఎస్ సిట్టింగ్ స్థానం గెలుచుకోవడం సంతోషంగా ఉందన్నారు.

## కొనసాగుతున్న దోస్త్
### నేడు డిగ్రీల్లో ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు

**హైదరాబాద్,నినాదం:**
రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేట్ డిగ్రీ కళాశాలల్లో ప్రవేశాల కోసం దోస్త్ రిజిస్ట్రేషన్ల పక్రియ కొనసాగుతోంది. దోస్త్ ఫస్ట్ ఫేజ్ సీట్ల కేటాయింపు 6వ తేదీన జరగనుంది. ఉన్నత విద్యా మండలిలో మధ్యాహ్నం 3 గంటలకు సమావేశం ఏర్పాటు చేసి సీట్ల కేటాయింపు చేయనున్నారు.రాష్ట్రంలోని 1066 కాలేజీల్లో మొత్తం 4,49,449 సీట్లు అందుబాటులో ఉన్నాయి. మూడు విడతల్లో దోస్త్ పక్రియను పూర్తిచేస్తారు.

# అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా
## మంత్రివర్గ భేటీలో ప్రధాని మోడీ స్పష్టీకరణ



2లో

**న్యూఢిల్లీ,జూన్5(నినాదం):**
సార్వత్రిక ఎన్నికల్లో హ్యాట్రిక్ విజయం సాధించిన ఎన్డీయే కూటమి కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు సిద్ధమైంది. ఈ క్రమంలోనే బుధవారం ప్రధాని నివాసంలో కేంద్ర మంత్రివర్గం చివరిసారిగా సమావేశమైంది. ఈ సందర్భంగా మోదీ కేబినెట్‌కు కీలక సూచనలు చేసినట్లు తెలుస్తోంది. ఎన్నికల ఫలితాలపై కూడా ఆయన మాట్లాడారు. ఫలితాల్లో నంబర్ల గేమ్ కొనసాగుతూనే ఉంటుంది. ఇది రాజకీయాల్లో భాగమే. దశాబ్ద కాలంలో దేశ అభివృద్ధికి సర్కార్ ఎంతో కృషి చేసింది. అందుకు మీరూ ఎంతో శ్రమించారు. దీన్ని ఇలాగే కొనసాగించండి. అవినీతిపై పోరాటం మరింత పటిష్ఠంగా మారుతోంది. రాజకీయ ప్రయోజనాల కోసం అవినీతిని కొందరు కీర్తిస్తున్నారు. ఈ సారి అవినీతిని రూపుమాపడంపై ఎన్డీయే దృష్టి సారిస్తుంది. ప్రపంచంలో భారత్ బలమైన శక్తిగా అవతరిస్తుంది.

## విద్యా,వైద్యరంగాలను సంస్కరించాలి
### గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
### సంకీర్ణ ప్రభుత్వం దీన్నొక బాధ్యతగా తీసుకోవాలి

4లో..

## రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్
### సమర్థంగా తిప్పికొట్టడంలో బిజెపి వైఫల్యం
### ఇకనైనా బిజెపి విశ్లేషించుకుని ముందుకు సాగాలి

# విధ్వంసానికి గురైన ఎపిని గాడిలో పెడతాం
## ఎంతటి త్యాగాలకైనా వెనకాడకుండా పనిచేస్తాం

- జగన్ ఐదేళ్ల పాలనను గతంలో ఎప్పుడూ చూడలే
- భావితరాల భవిష్యత్ కోసం ముందుకు సాగుతాం
- ఇంతటి చారిత్రక విజయం ప్రజలిచ్చిన వరం
- వారి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ పోతాం
- పవన్ కళ్యాణ్ సంకల్ప బలం బాగా కలసి వచ్చింది
- మీడియా సమావేశంలో చంద్రబాబు నాయుడు

**అమరావతి,జూన్5(నినాదం):**
విధ్వంసానికి గురైన ఎపిని గాడిన పెట్టి, పరిస్థితులను చక్కబెట్టడమే తమ ముందున్న ప్రధాన బాధ్యత అని టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. తన రాజకీయ జీవితంలో ఇంతటి విధ్వంసాన్ని, ఇలాంటి పాలనను చూడలేదని అన్నారు. ఎన్నికల్లో కూటమికి అఖండ విజయం కట్టబెట్టినందుకు రాష్ట్ర ప్రజలకు మనస్ఫూర్తిగా శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని చంద్రబాబు తెలిపారు.

2లో..



మీడియా సహా ప్రజలందరికీ ధన్యవాదాలు చెప్పారు. ఉండవల్లిలోని తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో చంద్రబాబు మాట్లాడారు.





# 17వ లోక్‌సభ రద్దు

**మొదటిపేజీ తరువాయి**

రాష్ట్రపతి వెంటనే ఆమోదం తెలుపుతూ, కొత్త ప్రభుత్వం ప్రమాణస్వీకారం చేసేంతవరకూ ఆపద్ధర్మ ప్రధానిగా కొనసాగాలని మోదీని కోరారు. అనంతరం కొద్ది గంటలకే 17వ లోక్‌సభను రద్దయినట్టు రాష్ట్రపతి భవన్ నుంచి ఒక ప్రకటన వెలువడిరది. జూన్ 5వ తేదీ 2024న కేంద్ర మంత్రివర్గం చేసిన సిఫారసు మేరకు రాజ్యాంగంలోని 85వ నిబంధన సబ్‌`క్లాజ్ (2) కింద నాకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకుంటూ 17వ లోక్‌సభను రద్దు చేస్తున్నాను‘ అని రాష్ట్రపతి భవన్ నుంచి వెలువడిన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము పేర్కొన్నారు. కాగా, ప్రస్తుత లోక్‌సభ రద్దు కావడంతో 18వ లోక్‌సభ ఏర్పాటుకు, కొత్త ప్రభుత్వం కేంద్రంలో పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. షెడ్యూల్ ప్రకారం 17వ లోక్‌సభ గడువు జూన్ 16వ తేదీతో ముగియాల్సి ఉంది.

# అవినీతిపై దండయాత్ర కొనసాగిస్తా

**మొదటిపేజీ తరువాయి**

మనమంతా సమష్టిగా కృషి చేస్తే సరికొత్త అధ్యాయాన్ని లిఖించవచ్చు. ఇదే ప్రజలకు మోదీ హామీ అని ప్రధాని అన్నారు. ఇందుకు కూటమి కట్టుబడి ఉంది..కొందరు 10 గంటలు పనిచేస్తే.. నేను దేశం కోసం 18 గంటలు శ్రమిస్తా. వారు రెండు అడుగులు వేస్తే.. నాలుగు అడుగులతో ముందుకు సాగుతా. అన్ని ప్రాంతాలు, వివిధ వర్గాల ప్రజల అభివృద్ధికి ఎన్డీయే కూటమి కట్టుబడి ఉందని మోదీ పేర్కొన్నారు. సమావేశం అనంతరం ప్రధాని తన పదవికి రాజీనామా చేశారు. రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు రాజీనామా పత్రాన్ని సమర్పించారు. రాజీనామాను రాష్ట్రపతి ఆమోదించారు. జూన్ 8న మోదీ ప్రధానిగా మరోసారి ప్రమాణ స్వీకారానికి ముహూర్తం ఖరారైనట్లు తెలుస్తోంది. దిల్లీలోని కర్తవ్యపథ్‌లో ఈ కార్యక్రమం జరగనున్నట్లు సంబంధిత వర్గాలు వెల్లడిరచాయి.

# మా అసోసియేషన్ నుండి నటి హేమ సస్పెండ్

**మొదటిపేజీ తరువాయి**

ఇప్పటికే మా అసోసియేషన్ గ్రూప్‌లో సందేశం పంపినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా సభ్యత్వం శాశ్వత రద్దుపై అభిప్రాయాలు సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది.బెంగళూరులో జరిగిన రేవ్ పార్టీలో గత నెల 20న తెలుగు సినీ నటి హేమ దొరికిపోయిన విషయం తెలిసిందే. మొదటగా ఆమె తప్పుడు సమాచారం ఇచ్చేందుకు ప్రయత్నించి అడ్డంగా దొరికిపోయింది. బెంగళూరు రేవ్ పార్టీలో ఉన్న హేమ.. హైదరాబాద్ ఫాంహౌస్‌లో ఎంజాయ్ చేస్తున్నట్లు వీడియో రూపంలో విడుదల చేసి పోలీసులతో పాటు అందరినీ తప్పు దారి పట్టించింది. ఈ విషయం తెలుసుకున్న బెంగళూరు పోలీసులు అమెను అరెస్ట్ చేసింది. తర్వాత సీసీబీ పోలీసులు ఎదుట విచారణ చేశారు. అయితే డ్రగ్స్ కూడా సప్లై చేసిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీంతో హెబ్బగోడి పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు కావడంతో అనేకల్ నాల్గో అడిషనల్ సివిల్, జేఎంఎఫ్‌సీ కోర్టులో హేమను హాజరుపరిచారు. ఇందులో భాగంగా ఆమెకు జూన్ 14వరకు జ్యుడీషియల్ కస్టడీ విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది.

# బిఆర్ఎస్ ఛాప్టర్ క్లోజ్

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ నేతలు ఆవేదనలో, బాధలో ఉన్నారన్నారు. కేసీఆర్ బస్సు ఎక్కి తిరిగినా డిపాజిట్లు కూడా రాలేదన్నారు. బీఆర్ఎస్ అధ్యాయం ముగిసిందని.. కేసీఆర్ తన పార్టీ క్లోజ్ చేసుకుంటే మంచిదన్నారు. ఈ రిజల్ట్‌తో మాలో ఆత్మ విశ్వాసం పెరిగిందన్నారు. ఇకపై ఏ ఎన్నికలు వచ్చినా మా టీమ్ లీడర్ రేవంత్ నాయకత్వంలో క్లీన్ స్వీప్ చేస్తామన్నారు. 15 ఏళ్లు అధికారంలో తామే ఉంటామని కోమటిరెడ్డి వెల్లడిరచారు.

# విధ్వంసానికి గురైన ఎపిని గాడిలో పెడతాం

**మొదటిపేజీ తరువాయి**

తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఈ ఐదేళ్ల తరహా ప్రభుత్వాన్ని ఎప్పుడూ చూడలేదన్నారు. ఐదేళ్లలో వ్యవస్థలన్నీ కుప్పకూలిపోయాయని చెప్పారు. సహజ సంపద విచ్చలవిడిగా దోచుకున్నారన్నారు. తాము మిగులు విద్యుత్ తీసుకొస్తే వైకాపా నాశనం చేసింది. 9 సార్లు విద్యుత్ ఛార్జీలను పెంచేసి ప్రజలపై భారం మోపారని వివరించారు.వైకాపా పాలనలో ప్రజాస్వామ్య వ్యవస్థలన్నీ ఎలా ఇబ్బంది పడ్డాయో చూశాం. ప్రజలు గెలవాలి.. రాష్ట్రం నిలబడాలన్నదే మా ధ్యేయం. భావితరాల భవిష్యత్తు కోసం ముందుకెళ్లాం. రాజకీయాల్లో ఎవరూ శాశ్వతం కాదు. దేశం, ప్రజాస్వామ్యం, పార్టీలు శాశ్వతం. పార్టీలు కూడా సక్రమంగా పనిచేస్తే మళ్లీ ప్రజలు ఆదరిస్తారు. ఇంత చరిత్రాత్మకమైన ఎన్నికలు ఎప్పుడూ చూడలేదు. అమెరికాలో ఉండే వ్యక్తి కూడా తపనతో వచ్చి పనిచేశారు. పక్క రాష్టాల్లో కూలీ పనులకు వెళ్లిన వ్యక్తులు కూడా వచ్చి ఓటు వేశారు. తెదేపా చరిత్రలో సువర్ణాక్షరాలతో లిఖించదగ్గ ఎన్నికలు ఇవి. ఎన్టీఆర్ పార్టీ పెట్టినపుడు 1983లో 200 సీట్లు వచ్చాయి. మళ్లీ ఇప్పుడు ఊహించని విధంగా ఫలితాలు వచ్చాయి. కూటమికి 55.38 శాతం ఓట్లు వచ్చాయి. 45.60 శాతం తెదేపాకు, 39.37 శాతం వైకాపాకు వచ్చాయి. అవినీతి, అరాచకాలతో పనిచేసినందునే ఆ పార్టీకి ఇలాంటి గతి పట్టింది. మూడు పార్టీలు ఉమ్మడిగా కలసికట్టుగా పోరాడాయని అన్నారు. అలాగే పవన్ కళ్యాణ్ ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలకూడదన్న సంకల్పంతో పనిచేశారని అందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఐదేళ్లూ మా కార్యకర్తలు చాలా మంది ఇబ్బంది పడ్డారు. వారు కంటినిండా నిద్రపోలేదు. ప్రాణాలతో ఉండాలంటే జై జగన్ అనాలని హింసించారు. జై తెలుగుదేశం.. జై చంద్రబాబు అంటూ ప్రాణాలు వదిలిన పరిస్థితిని చూశాం. కార్యకర్తల త్యాగాల ఫలితమే ప్రజాస్వామ్యాన్ని కాపాడిరది. మీడియా కూడా ఐదేళ్లు అనేక ఇబ్బందులు ఎదుర్కొంది. ప్రజాస్వామ్యమే సిగ్గుతో తల దించుకునే ఘటనలు జరిగాయి. ఎవరినైనా.. ఏదైనా చేయొచ్చని దాడులు చేశారు. విశాఖపట్నం వెళ్తే జనసేన అధినేత పవన్‌కల్యాణ్‌ను వెనక్కి పంపించేశారు. కేసులు ఎందుకు పెట్టారని ఎవరైనా అడిగితే అరెస్ట్ చేశారు. మేం పాలకులం కాదు.. సేవకులమని పనిచేస్తాం. మా ఎన్నికల మ్యానిఫెస్టో ప్రజల్లోకి బలంగా వెళ్లింది. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీలడానికి వీల్లేదని పవన్ పట్టుబట్టారు. రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని ఆయన కృషి చేశారు. పవన్‌తో పాటు కూటమిలో భాజపా భాగస్వామ్యమైంది. ఎలాంటి పొరపాటు లేకుండా మేమంతా కలిసి పనిచేశాం. ఎన్డీయేలో భాగస్వాములుగా బాధ్యతతో ముందుకెళ్లాం. సమష్టి కృషితోనే అనూహ్య విజయం సాధించగలిగాం అని చంద్రబాబు చెప్పారు.

# నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డిమందు పట్టివేత

## ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసిన పోలీసులు

సూర్యాపేట : సూర్యాపేట జిల్లాలో నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డిమందును పోలీసులు పట్టుకున్నారు. నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు పోలీసులు దాడులు నిర్వహించి 52 కిలోల నకిలీ పత్తి విత్తనాలు, మూడు లక్షల రూపాయల విలువగల 300 లీటర్ల నిషేధిత గడ్డి మందులను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిరచారు. నకిలీ విత్తనాలు, నిషేధిత గడ్డిమందునక్విక్రయిస్తున్న సంకేపల్లి సోమిరెడ్డి(53 ), గుగులోత్ ప్రేమ్ కుమర్ (29) అనే ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నామన్నారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని వారిని త్వరలో పట్టుకుంటామన్నారు. అలాగే అర్వపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని కోడూరు గ్రామంలో నకిలీ పత్తి విత్తనాలను విక్రయిస్తున్న నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకొని 22 కిలోల నకిలీ పత్తి విత్తనాలు సీజ్ చేశారని తెలిపారు. మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని పేర్కొన్నారు.

# ప్రజల తీర్పుతో సంతోషంగా ఉన్నాం

**మొదటిపేజీ తరువాయి**

బీఆర్ఎస్ నేతలు ఆత్మబలిదానం చేసుకుని బీజేపీని గెలిపించారన్నారు. జేపీని గెలిపించడానికి కేసీఆర్ బలహినమైన అభ్యర్థులను పెట్టారంటూ ఆరోపించారు. గాంధీభవన్‌లో ఆయన మంత్రులు, ఎమ్మెల్యేలతో కలసి మీడియాతో మాట్లాడారు. సిద్దిపేటలో హరీష్ రావు బీఆర్ఎస్ ఓట్లను బీజేపీకి మళ్లించారన్నారు. కేసీఆర్, హరీష్ కలిసి మెదక్ లో బీజేపీని గెలిపించారని తెలిపారు. వెంకట్రామిరెడ్డిని నమ్మించి మోసం చేశారని తెలిపారు. 37 శాతం ఓట్లున్న బీఆర్ఎస్‌కు 16 శాతానికి చేరిందన్నారు. ఇక దేశ వ్యాప్తంగా ప్రజాస్వామ్య వాదులును రాహుల్ గాంధీ ఏకం చేశారని చెప్పారు సీఎం రేవంత్. మోదీ వ్యతిరేక విధానాలను రాహుల్ ప్రజలకు వివరించారు. అలాగే తెలంగాణలో వంద రోజుల్లో గ్యారంటీలను అమలు చేశామని టీపీసీసీ అధ్యక్షుడు, సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలన నచ్చితే



ఓటు వేయాలని లోక్‌సభ ఎన్నికల్లో కోరామని.. 8 మంది తమ అభ్యర్థులు గెలిచారని చెప్పారు. వందరోజుల పాలన తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్‌కు 41 శాతం ఓట్లు వచ్చాయన్నారు. అసెంబ్లీ ఓట్ల శాతం కంటే ఎక్కువగా లోక్‌సభ ఎన్నికల్లో వచ్చాయి. కాంగ్రెస్ పరిపాలన పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారని మేం భావిస్తున్నాం. 8 మంది ఎంపీలను గెలిపించి ఆశీర్వదించారు. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలకు కృతజ్ఞతలు. 2019 ఎన్నికల్లో మాకు 3 సీట్లు వస్తే.. ఇప్పుడు ఆ సంఖ్య 8కి చేరింది. భారాస ఏడు సీట్లలో డిపాజిట్లు కోల్పోయింది. ఆ 7 సీట్లలో భాజపాను గెలిపించి అవయవదానం చేశారు. భారాస నుంచి బలహీన అభ్యర్థులను పెట్టి భాజపా నేతల గెలుపు కోసం కేసీఆర్ కృషి చేశారు. మెదక్‌లో కాషాయ పార్టీ విజయానికి హరీశ్‌రావు సహకారం అందించారని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇదిలావుంటే ప్రజల తీర్పును గౌరవించి ప్రధాని పదవికి మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. అంతేగాకుండా మోదీ మళ్లీ ప్రధాని పదవి చేపట్టకూడదన్నారు. ఎన్‌డిఎ మిత్రపక్షాలు మోదీని రాజీనామా కోరాలన్నారు. మోదీ హుందాగా రాజీనామా చేసి ప్రధానిగా తప్పుకుంటే బాగుంటుదని తెలిపారు. రాజకీయ విలువలు చెప్పడానికే మోదీ కానీ వాటిని పాటించరని విమర్శించారు. రాముడి పేరుతో ఓట్లు అడిగితే దేవుడే గుణపాఠం చెప్పాడన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఎన్‌డి, ఇండియా కూటమికి సమానంగా ఫలితాలు వచ్చాయన్నారు సీఎం రేవంత్ రెడ్డి . మోదీ గ్యారెంటీ పేరుతో వెళ్తే జనం తిప్పికొట్టారని చెప్పారు. మోదీ కాలం చెల్లిందని ప్రజలు తీర్పు చెప్పారన్నారు. ఎన్నికల ఫలితాలు ఉగాది పచ్చడి లాంటివని చెప్పారు. ప్రజలు ఏ తీర్పు ఇచ్చినా శిరసావహిస్తామని అన్నారు. గెలుపు, ఓటమి అన్నిటికీ పీసీసీ చీఫ్‌గా, సీఎంగా తనదే బాధ్యత అని చెప్పుకొచ్చారు. తమకు ఎవరితో ఎలాంటి భేషాజాలు చెప్పిన సీఎం రేవంత్... రాష్ట్ర ప్రయోజనాల కోసం ఎవరితోనైనా కొట్లాడుతామన్నారు. ఏపీ ప్రత్యేక హోదాకు కాంగ్రెస్ కట్టుబడి ఉందన్నారు. ఎపిలో చంద్రబాబు ప్రమాణానికి ఆహ్వానిస్తే వెళతామన్నారు. అలాగే ఇప్పుడు హైదరాబాద్ పూర్తిగా తెలంగాణ రాజధాని అని, మిగతా సమస్యలప ఇకముందు కలిసి చర్చించుకుంటామని అన్నారు. మీడియా సమావేశంలో మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్., కడియం శ్రీహరి, మహేశ్ కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్‌లో పట్టు సాధించిన రేవంత్

లోక్‌సబ ఫలితాలను బట్టి రేవంత్ రెడ్డి ప్రభుత్వ మనుగడ ఉంటుందని రాజకీయ వర్గాలు అంచనాకు వేశాయి. కాంగ్రెస్ తిరుగులేని విజయం సాధించకపోయినా 8 సీట్లు సాధించడం గొప్ప విషయంగానే చూడాలి. దీంతో ఆ పార్టీ ప్రభుత్వానికి వచ్చే నష్టమేం లేదన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. దీనికి కారణం బీజేపీతో సమానంగా సీట్లు తెచ్చుకోవడమే కాదు కేంద్రంలో బీజేపీకి సంపూర్ణ మెజార్టీ రాకపోవడం కూడా ఓ కారణమని అంచనా వేస్తున్నారు. కేంద్రంలో సంకీర్ణ ప్రభుత్వం కారణంగా మోడీ దూకుడు రాజకీయాలు ఇక పనిచేయవు. రాష్ట్రాలను ఇక్కట్లకు గురిచేసే చర్యలకు దిగకపోవచ్చు. చెరో ఎనిమిది సీట్లు గెల్చుకున్న కాంగ్రెస్, బీజేపీలు బిఆర్ఎస్‌ను ఉనికిలో లేకుండా చేశాయి. ఈ క్రమంలో ప్రస్తుతం ఆ పార్టీలో ఉన్న ఎమ్మెల్యేలు కూడా జంప్ చేయడం ఖాయంగా కనిపిస్తోంది. తెలంగాణ లోక్‌సభ ఎన్నికల ఫలితాలు అనుకున్నట్లుగానే బీజేపీ, కాంగ్రెస్ మధ్య పోటాపోటాగా సాగాయి. చివరికి రెండు పార్టీలు చెరో ఎనిమిది సీట్లను గెల్చుకున్నాయి. మజ్లిస్ పార్టీ తన హైదరాబాద్ సీటును నిలబెట్టుకుంది. బీఆర్ఎస్ పార్టీకి ఒక్కటంటే ఒక్కటి కూడా రాలేదు. రెండు, మూడు చోట్ల మినహా అన్ని చోట్ల మూడో స్థానంలో ఉంది. చాలా చోట్ల డిపాజిట్లు కోల్పోయింది. కంటోన్మెంట్ ఉపఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి విజయం సాధించారు. అంటే.. కాంగ్రెస్ కు మరో ఎమ్మెల్యే యాడ్ అయ్యారు. ఇప్పుడు కాంగ్రెస్ కు అధికారికంగా అరవై ఐదు మంది ఎమ్మెల్యేలు ఉంటారు. బీఆర్ఎస్ నుంచి వచ్చి చేరిన వారు అదనం. బీజేపీ కాంగ్రెస్ కన్నా ఒకటి , రెండు సీట్లలో ఎక్కువ సాధించి ఉన్నట్లయితే..ఆ పార్టీ నుంచి కాపాడుకోవడం కష్టమయ్యేది. ఇప్పుడు కేంద్రంలోనూ బీజేపీ బలహీన ప్రభుత్వమే ఏర్పడుతోంది. మిత్రపక్షాల మీద ఆధారపడి ప్రభుత్వాన్ని నడపాల్సి ఉంటుంది. అందుకే వారు తెలంగాణ ప్రభుత్వం జోలికి వచ్చే అవకాశం లేదు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పటి నుండి ఆ ప్రభుత్వం ఉండదని పదే పదే అభిప్రాయం చెప్పేవారే ఎక్కువగా ఉన్నారు. ముఖ్యంగా బీఆర్ఎస్ నేతలు ఇదే పాట పాడుతూ వచ్చారు. ఎలా జరుగుతుందో కూడా విశ్లేషించే వారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరిమితంగా సీట్లు వస్తాయని.. బీజేపీకి ఎక్కువ వస్తాయని ఆ తర్వాత బీజేపీ ఆ ప్రభుత్వాన్ని పడగొట్టేస్తుందని అంచనాలు వేస్తూ వచ్చారు. కేసీఆర్ కూడా తమ పార్టీ సమావేశాల్లో ఇవే చెబుతూ వచ్చారు. వందకుపైగా ఎమ్మెల్యేలు ఉన్న తన ప్రభుత్వాన్నే కూల్చేందుకు బీజేపీ నేతలు ప్రయత్నించారని కాంగ్రెస్ కు సహించే ప్రశ్నే ఉండదని ఆయన అభిప్రాయం. ఈ పరిస్థితి తీసుకు రావడానికి ప్రత్యక్షంగానో.. పరోక్షంగానో కేసీఆర్ బీజేపీకి సహకరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేకత పెరిగిందని తేల్చేందుకు బీజేపీకి సైలెంట్‌గా సపోర్టు చేశారు. అది లోక్ సభ ఎన్నికల ఫలితాల్లో స్పష్టమయింది. అయితే తెలంగాణలో బీజేపీ .. ఎనిమిది సీట్లు సాధించింది కానీ... దేశంలో అంత ప్రోత్సాహకర ఫలితాలు లేవు. అందుకే బీజేపీ సంయమనం పాటించే అవకాశం ఉంది. అయితే బీజేపీ బలపడే ప్రయత్నాలు మాత్రం ఆపదు. బీఆర్ఎస్ ఉనికిని వీలైనంతంగా పరిమితం చేసేందుకు ప్రయత్నిస్తుంది. బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ ను కాపాడుకోలేకపోయింది. ఇప్పుడు ఆ పార్టీకి చెందిన క్యాడర్ ను బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు పంచుకుంటాయి. ఎక్కువగా బీజేపీ పంచన చేరిపోతారు. ఎందుకంటే.. మరో రెండు, మూడేళ్ల తర్వాత అయినా కాంగ్రెస్ కు ప్రత్యామ్నాయంగా నిలబడే పార్టీగా బీజేపీనే చూస్తారు. అందుకే ఆ పార్టీలో చేరిపోతారు. బీఆర్ఎస్ క్రమంగా బలహీనపడుతుంది. బీఆర్ఎస్ స్థానాన్ని బీజేపీ ఆక్రమిస్తుంది. ఎమ్మెల్యేల చేరికలతో అసెంబ్లీలోనూ ప్రతిపక్ష స్థానానికి బీజేపీ చేరినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం ఉండదు. సొంత జిల్లా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానంలో గట్టిగా పోరాడినా ఓడిపోవాల్సి వచ్చింది. అసెంబ్లీ ఎన్నికల్లో ఏడు చోట్ల కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచినా పార్టీ ఓడిపోయింది. డీకే అరుణకు.. బీఆర్ఎస్ పార్టీ సహకరించడమే కారణం అని విశ్లేషిస్తున్నారు. అలాగే తన సిట్టింగ్ సీటు మల్కాజిగిరిలో బీజేపీ అభ్యర్థి ఈటల భారీ మెజారిటీతో గెలిచారు.

# మోడీపై ప్రజలకు సంపూర్ణ విశ్వాసం

## షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి: అర్వింద్

నిజామాబాద్ :
ప్రజలు బిజెపి పట్ల, మోడీపైనా విశ్వాసంతో తనను మరోమారు గెలిపించారని, అందుకు వారికి కృతజ్ఞతలని నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. మోడీ నాయకత్వంపై తెలంగాణ ప్రజలు సంపూర్ణ విశ్వాసంతో ఉన్నారని అన్నారు. అందుకే గతంలో 4 సీట్లు ఉన్న బిజెపిని 8కి చేర్చారని అన్నారు. నిజాబమాబాద్ పసుపు రైతుల సమస్య తీరిందని అన్నారు. తనను అక్కున చేర్చుకున్న రైతులకు అండగా ఉంటానని అన్నారు. అలాగే షుగర్ ఫ్యాక్టరీ తెరిపించేందుకు కృషి చేస్తానని అన్నారు. తను ఇచ్చిన మేరకు హామీల అమలుకు కృషి చేస్తానని బుధవారం నాడిక్కడ పార్టీ కార్యాలయంలో మీడియాతో అన్నారు. ఇది మోదీ కుటుంబ విజయమని ఎంపీ ధర్మపురి అర్వింద్ పేర్కొన్నారు. మోదీ కుటుంబ సభ్యులైన ఎమ్మెల్యేలు, జిల్లా, మండల నేతలు, మోర్చా నాయకులు, బూత్‌స్థాయి కార్యకర్తలు ఇలా ప్రతి ఒక్కరు కష్టపడి గెలిపించారన్నారు. రైతులు, యువత, అన్నివర్గాలు ఓట్లేసి బలపరిచారని, ముఖ్యంగా మహిళలకు చేతులెత్తి దండం పెట్టడంతో పాటు పాదాభివందనం చేస్తున్నానని చెప్పారు. తనకంటే ఎక్కువగా నాయకులు, కార్యకర్తలు కష్టపడ్డారని పేర్కొన్నారు. ఇది బృంద విజయమన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లోనూ గెలిచామన్నారు. భారీ మెజారిటీతో పార్టీ ఎదుగుదలకు పునాది పడిరదన్నారు. మూడోసారి నరేంద్ర మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేయబోతున్నారని చెప్పారు. కశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ప్రతి కార్యకర్త సంబరాలు చేసుకోవాల్సిన తరుణమిదన్నారు.



భాజపా తన సిట్టింగ్ సీటు నిజామాబాద్ లోక్‌సభ స్థానాన్ని నిలబెట్టుకొంది. ఆ పార్టీ అభ్యర్థి ధర్మపురి అర్వింద్ ఇక్కడి నుంచి వరుసగా రెండోసారి విజయం సాధించారు. ఆయన తన సమీప ప్రత్యర్థి, కాంగ్రెస్ అభ్యర్థి జీవన్‌రెడ్డిపై 1,09,241 ఓట్ల భారీ ఆధిక్యంతో గెలుపొందారు. అర్వింద్‌కు 5,92,318 ఓట్లు రాగా.. జీవన్‌రెడ్డికి 4,83,077 ఓట్లు పోలయ్యాయి. గత ఎన్నికల్లో భారాస అభ్యర్థి కవితపై 70 వేల పైచిలుకు ఓట్ల తేడాతో గెలుపొందిన అర్వింద్, ఈసారి మెజార్టీని మరో 40 వేలు పెంచుకున్నారు. గత లోక్‌సభ ఎన్నికల్లో మాదిరిగానే నాలుగు అసెంబ్లీ స్థానాల పరిధిలో పెద్ద సంఖ్యలో ఆధిక్యం సాధించారు. నిజామాబాద్ రూరల్, కోరుట్ల, బాల్కొండ, ఆర్మూర్ నియోజకవర్గాల్లో ప్రత్యర్థి పార్టీల అంచనాలు తారుమారు చేశారు. నిజామాబాద్ అర్బన్‌లో మాత్రం ఆయన అనుకున్న స్థాయిలో ఓట్లు రాలేదని పార్టీ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# అఖిలేష్ జిల్లా నుంచి ఏడుగురు ఎంపిలు

## వివిధ స్థానాల నుంచి గెలుపొందిన నేతలు

లక్నో, నినాదం:
ఎంతో ఉత్కంఠ రేపిన ఎన్నికల సార్వత్రిక ఎన్నికల పర్వం ముగిసింది. వార్ వన్ సైడే అనుకున్న వారందరికీ బిగ్ షాక్ ఇచ్చాయి ఎలక్షన్ రిజల్ట్స్. ఈ ఎన్నికలు దేశ రాజకీయ చరిత్రలోనే ఎన్నో రికార్డులకు కేరాఫ్‌గా మారింది. అలాంటి రికార్డులలో ప్రత్యేకమైన ఒక అంశం అందరినీ ఆకర్శిస్తోంది. సాధారణంగా ఒక జిల్లాలో అనేక మంది రాజకీయ నాయకులు ఉంటారు. వారిలో ఎవరో కొందరు మాత్రమే పదవులను చేపట్టే అవకాశం ఉంటుంది. కానీ, ఈ జిల్లాకు చెందిన నాయకులు మాత్రం.. దేశాన్నే ఆశ్చర్యపరిచారు. ఎందుకంటే.. ఈ జిల్లాకు చెందిన కీలక నాయకులంతా ఎంపీలుగా గెలుపొందారు. ఒకరు కాదు ఇద్దరు కాదు.. ఏకంగా ఏడుగురు నాయకులు ఎంపీలుగా గెలుపొంది పార్లమెంట్‌లో అడుగుపెట్టేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల కమిషన్ వివరాల ప్రకారం.. తొలిసారిగా జిల్లాకు చెందిన ఏడుగురు నాయకులు లోక్‌సభ ఎన్నికల్లో అద్వితీయ విజయాన్ని నమోదు చేశారు. ఈ నేతలంతా ఉత్తరప్రదేశ్‌లోని వివిధ లోక్‌సభ స్థానాల నుంచి గెలుపొందారు. అయితే, వీరందరూ సమాజ్‌వాదీ పార్టీకి చెందిన వారే కావడం విశేషం. అందులోనూ ఇటావా జిల్లాకు చెందిన వారు కావడం మరింత విశేషం. 1999 తరువాత ఉత్తరప్రదేశ్‌లో సమాజ్‌వాదీ పార్టీ అద్భుత ప్రదర్శన చేసి ఈసారి 37 లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకుంది. ఈ విజయం అఖిలేష్ యాదవ్, సమాజ్‌వాదీ పార్టీతో పాటు.. కాంగ్రెస్‌కు కూడా ఎంతో కీలకంగా మారింది. అయితే, ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో ఇటావాకు చెందిన ఏడుగురు నేతలు అపూర్వ రికార్డ్ నమోదు చేశారు. ఇటావా నుంచి జితేంద్ర దోహ్రే, కనౌజ్ నుంచి ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్, మెయిన్‌పురి నుంచి డిరపుల్ యాదవ్, అజంఘడ్ నుంచి ధర్మేంద్ర యాదవ్, బదౌన్ నుంచి ఆదిత్య యాదవ్, ఫిరోజాబాద్ నుంచి అక్షయ్ యాదవ్, ఎటా నుంచి దేవేశ్ షాక్యా గెలుపొందారు. ఈసారి లోక్‌సభ ఎన్నికల్లో యాదవ కుటుంబానికి చెందిన ఐదుగురు అభ్యర్థులు విజయం సాధించారు. ఈ దఫా ఎన్నికల్లో అఖిలేష్ తన కుటుంబ సభ్యులకు మినహా యాదవ అభ్యర్థులకు ఎక్కువగా టిక్కెట్ ఇవ్వలేదు. అంతేకాదు.. నలుగురు ముస్లిం అభ్యర్థులను మాత్రమే రంగంలోకి దించారు. టికెట్ దక్కిన నేతలంతా ఎన్నికల్లో గెలుపొందడం విశేషం. రాంపూర్, కైరానా, మొరాదాబాద్, సంభాల్ స్థానాల్లో సమాజ్ వాదీ పార్టీ ముస్లిం అభ్యర్థులను నిలబెట్టింది. వీరంతా గెలుపొందారు.

# రాహుల్ ఏ సీటును వదులుకుంటారు?

## ఇప్పుడు దేశవ్యాప్తంగా ఇదే చర్చ

## రాయబరేలిని చెల్లికోసం వదులుకుంటారని టాక్

న్యూఢిల్లీ, నినాదం:

రెండుచోట్ల గెలిచిన రాహుల్ గాంధీ ఏ స్థానం వదులుకుంటారన్నది చర్చగా మారింది. వయనాడ్, రాయబరేలి నుంచి గెలిచిన రాహుల్ ఈ రెంటిలో ఏదో ఒకస్థానం నుంచి రాజీనామా చేయాల్సిందే. ఈ క్రమంలో యాన రాయబరేలికి రాజీనామా చేసి, చెల్లి ప్రియాంకను ఇక్కడ గెలిపించాలని చూస్తున్నట్లు సమాచారం. దీనిపై త్వరలోనే స్పష్టత రానుంది. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మెరుగైన పనితీరు కనబరిచిన కాంగ్రెస్.. అనేక చోట్ల అధికార భాజపాకు గట్టిపోటీ ఇచ్చింది. అగ్రనేత రాహుల్ గాంధీ.. వయనాడ్‌తో పాటు రాయ్‌బరేలీ లోక్‌సభ స్థానాల నుంచి 3లక్షలకు పైగా మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఆయన ఏదో ఒక స్థానానికే ప్రాతినిధ్యం వహించాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో కుటుంబ కంచుకోటగా ఉన్న రాయ్‌బరేలీకి పరిమితమవుతారా? లేక ఆపన్నహస్తం అందించిన వయనాడ్ నుంచే కొనసాగుతారా?అనే విషయంపై ఆసక్తి నెలకొంది. వయనాడ్ లోక్‌సభ స్థానం పరిధిలోని మూడు జిల్లాల్లో మొత్తం ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలున్నాయి. ఇందులో వయనాడ్ జిల్లాలో రెండు ఎస్టీ రిజర్వ్‌డ్ కాగా మలప్పురంలో ఒకటి ఎస్సీ రిజర్వ్‌డ్ స్థానం ఉంది. ఇక్కడ ముస్లిం జనాభా కూడా ఎక్కువే. కోజికోడ్ జిల్లాలో క్రైస్తవ ఓటు బ్యాంకు ఎక్కువగా ఉంటుంది. వ్యవసాయ ఆధారిత కుటుంబాలు అధికంగా ఉన్న ఈ ప్రాంతంలో పంటలకు మద్దతు ధర, పంట నష్టం, గిరిజనుల సంక్షేమం, పర్యావరణ పరిరక్షణ, మౌలిక సదుపాయాలు వంటివి ప్రధాన సమస్యలుగా ఉన్నాయి. కాంగ్రెస్ నేతృత్వంలోని యూడీఎఫ్ ఇక్కడ బలంగా ఉండటం




తోపాటు.. జాతీయ స్థాయిలో విపక్ష కూటమి తరఫున ప్రధానమంత్రి అభ్యర్థి రాహుల్ అయ్యే అవకాశాలున్నాయంటూ స్థానిక కాంగ్రెస్ శ్రేణులు ప్రచారం చేశాయి. చేసిన అభివృద్ధి, స్థానిక సమస్యలను జాతీయ స్థాయికి తీసుకెళ్లడం వంటివి ప్రస్తావించిన కాంగ్రెస్.. కల్పెట్టాలో ఏప్రిల్ 3న రాహుల్ నిర్వహించిన రోడ్ షో ద్వారా దేశవ్యాప్త దృష్టిని ఆకర్షించింది. గతంలో మిత్రపక్షంగా ఉన్న ఐయూఎంఎల్ జెండాలను ప్రదర్శించడం ఇబ్బందికరంగా మారడంతో.. ఈసారి పార్టీ జెండాలను పక్కనపెట్టి రంగు రంగుల బెలూన్లను ప్రదర్శించి వివాదం లేకుండా చూసుకోవడం వంటివి కలిసొచ్చిన అంశంగా విశ్లేషకులు చెబుతున్నారు. భాజపా, వామపక్ష పార్టీ బలమైన అభ్యర్థులను రంగంలోకి దింపాయి. సీపీఐ నుంచి అన్నీరాజా, భాజపా నుంచి ఆ రాష్ట్ర అధ్యక్షుడు కే సురేంద్రన్ పోటీలో కొనసాగారు. ఈ నియోజకవర్గం గురించి పట్టించుకోవడం లేదని రాహుల్ గాంధీపై ప్రత్యర్థులు విమర్శలు చేశారు. ఒకవేళ ఉత్తరాది నుంచి పోటీచేసి గెలిస్తే ఆయన రాయ్‌బరేలీకి వెళ్లిపోతారని కాషాయ పార్టీ ప్రచారం చేసింది. అయినప్పటికీ.. వయనాడ్ నుంచి రెండోసారి 3.64లక్షలకుపైగా ఓట్ల మెజార్టీతో రాహుల్ విజయం సాధించారు. రాయ్‌బరేలీ గత కొన్ని దశాబ్దాలుగా కాంగ్రెస్‌కు కంచుకోటగా కొనసాగుతోంది. 1951 నుంచి ఈ నియోజకవర్గంలో కేవలం మూడుసార్లు మాత్రమే ఆ పార్టీ అభ్యర్థులు ఓడిపోయారు. మాజీ ప్రధాని ఇందిరాగాంధీ, ఫిరోజ్ గాంధీ, సోనియాగాంధీ వంటి అగ్రనేతలు ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించారు. సోనియా గాంధీ ఇటీవల రాజ్యసభకు ఎన్నిక కావడంతో బరిలో దిగిన రాహుల్.. భారీ మెజార్టీ సొంతం చేసుకున్నారు. రాహుల్ రాయ్‌బరేలీని వదులుకుంటే అక్కడ నుంచి ప్రియాంకాగాంధీ పోటీ చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వ్యూహంతోనే ఆమెను సార్వత్రిక ఎన్నికల్లో వేరే చోట నుంచి బరిలో దింపలేదనే వాదనా ఉంది. ఇదే విషయాన్ని ఎన్నికలకు ముందు పరోక్షంగా ప్రస్తావించిన ఆ పార్టీ సీనియర్ నేత జైరాం రమేశ్.. ప్రియాంక దేశవ్యాప్తంగా ప్రచారం చేస్తూ మోదీ అసత్యాలను ఎండగడుతున్నందునే ప్రస్తుత ఎన్నికల్లో పోటీలో ఉంచలేదని అన్నారు. ఎక్కడైనా ఉప ఎన్నిక ద్వారా ఆమె పార్లమెంటుకు వెళ్లవచ్చని జోస్యం చెప్పడం చూస్తుంటే, అది రాయ్‌బరేలీ కావొచ్చనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.

## సంపాదకీయం

# సంకీర్ణ రాజకీయాలను మోడీ అలవర్చుకోవాలి !

సార్వత్రిక ఎన్నికల ఫలితాలు బిజెపికి ముఖ్యంగా మోడీ ద్వయానికి ఓ హెచ్చరిక లాంటివి. తమకు తిరుగులేదని వ్యవహరిస్తున్న ఈ ఇద్దరు నేతలకు ఫలితాలు మింగుడు పడనివే. 400 సీట్ల లక్ష్యంతో ఎన్నికల సమరంలో దూకిన వీరు కనీస మద్దతును కూడా తెచ్చుకోలేక పోయారు. దీంతో అసలు సిసలు ఎన్‌డిఎ ప్రభుత్వం ఇప్పుడు ఏర్పడ బోతోంది. ఓ రకంగా చెప్పాలంటే ఈ ఇద్దరూ సంకీర్ణ ప్రభుత్వానికి కొత్త. గత రెండు పర్యాయాలు పూర్తి మెజార్టీతో పాలన చేపట్టిన మోడీ ద్వయం, ఎన్‌డిఎ మిత్రపక్షాలను పురుగుల్లా చూశారు. వారికి పెద్దగా ప్రాధాన్యం ఇవ్వలేదు. పార్లమెంట్ లోపలా, బయటా వారికి విలువ ఇవ్వలేదు. కానీ ఇప్పుడలా కాదు. సంకీరణ ప్రభుత్వం ఏర్పాటులో అందరి అభిప్రాయాలను తీసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. అలాగే ఎందుకింత తక్కువగా సీట్లు సాధించారో కూడా చర్చించాలి. ప్రజలు క్షేత్ర స్థాయిలో పడుతున్న ఇబ్బందులను ఈ ఇద్దరూ ఏనాడూ చర్చించలేదు. పార్టీ వేదికలపైనా ప్రస్తావించలేదు. తాము పట్టిన కుందేటికి మూడే కొమ్ములు అన్నచందంగా ముందుకు సాగారు. నిర్ణయం ఏకపక్షంగా తీసుకోవడం, అమలు చేయడం చేశారు. జిఎస్టీని అద్భుతమైన బ్రహ్మపదార్థంగా చూపారు. దానివల్ల సామాన్యులు పడుతున్న ఇబ్బందులను పక్కన పెట్టారు. ఇన్‌కమ్ టాక్స్ బాధలను పట్టించుకోలేదు. పెరుగుతున్న ద్రవ్యోల్బణం గురించి చర్చించలేదు. అలాగే ధరల పెరుగుదల, మందుల ధరల పెరుగుదలను పట్టించు కోవడం లేదు. ఈ దేశంలో ఏం జరిగినా మాకెందుకులే అన్న రీతిలో పాలన సాగింది. ఇప్పుడీ వ్యవహారాలు సాగకుండా ఎన్‌డిఎ నేతలు కట్టడి చేయాలి. అసలుసిసలు సమస్యలపై నిర్మాణాత్మక దృష్టి పెట్టాలి. ముందుగా పార్టీలో అంతర్గత ప్రజాస్వామ్యం నెలకొల్పాలి. పార్టీ ఎంపిల అభిప్రాయాలను తీసుకోవాలి. పార్లమెంటులో విపక్షాల చర్చలకు ప్రాధాన్యం ఇవ్వాలి. నిర్ణయాలపై పార్లమెంటులో సమగ్రంగా చర్చించ డం అలవచర్చుకోవాలి. ఇకపోతే విపక్షం కూడా ఇప్పుడు బలంగా ఉంది. గతంలో లాగా ఇష్టం వచ్చినట్లు చేద్దామంటే కుదరదు. ఎన్‌డీఏ కూటమి మరోసారి విజయం సాధించినా..పెద్దగా తమకు బలం లేదని, తాము సంకీర్ణ ప్రభుత్వాన్ని నడుపుతున్నామని నరేంద్ర మోదీ గుర్తుంచుకుని పాలన సాగించాలి. ఇకపోతే మూడోసారి ప్రధానిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా మోడీ తొలి ప్రధాని నెహ్రూ రికార్డు సమం చేయను న్నారు. ఈ క్రమంలో ఆనాడు నెహ్రూ సాధించిన విజయాలను గుర్తించి అందులో కొన్నయినా సాధించ గలగాలి. నదుల అనుసంధానం, వ్యవసాయ పురోభివృద్ధి, ప్రాజెక్టుల నిర్మాణం వంటి విషయాల్లో గట్టి నిర్ణయాలు తీసుకోవాలి. మిత్రపక్షాల సాయంతోనే బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఏర్పడిరది కనుక వారి మాటలకు విలువ ఇవ్వాలి. అలాగే బిజెపిలోని ఎంపిలకు, సిఎంలకు విలువ ఇవ్వాలి. ఉమ్మడి నిర్ణయాలతో ముందుకు సాగడం మోడీ అలవర్చుకోవాలి. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేయాలి. కేంద్ర రాష్ట్రాల మధ్య సంబంధాలను మెరుగు పర్చాలి. రాష్ట్రాలకు చట్టబద్దంగా ఇవ్వాల్సిన నిధులు విడుదల కావాలి. అభివృద్ధికి సంబంధించిన పనులను వేగాంగా అమలు చేయడం అలవర్చుకోవాలి. ప్రజాస్వామ్య దేశంలో ప్రజల సంక్షేమం అన్నది ఉమ్మడిగా నిర్ణయించి ముందుకు సాగాల్సి ఉంది. పార్లమెంటులో సమస్యలపై చర్చించ లేదు. నీతి ఆయోగ్‌లోనూ ప్రధాని ప్రసంగానికే పెద్దపీట వేస్తున్నారు. హాజరైన సిఎంలు ప్రస్తావించిన అంశాలపై చర్చించడం లేదా, తదుపరి చర్యలు కానరావడం లేదు. మొత్తంగా దేశంలో కేంద్రంలో బిజెపి అధికారంలో ఉన్న కారణంగా ఇంతకాలం సమావేశాలు, చర్చలు అన్నవి తూతూ మంత్రంగా సాగాయి. సమావేశాలు, చర్చలు అమలు చేస్తున్న కార్యక్రమాలు ప్రజల ఇష్టా ఇష్టాలతో సంబంధం లేకుండా సాగాయి. అనేక సందర్భాల్లో నీతి ఆయోగ్ సమావేశాల్లో అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులు వివిధ సమస్యలపై నేరుగానే ప్రశ్నించారు. ఆయా రాష్ట్రాల సమస్యలను దేశం దృష్టికి తీసుకెళ్లారు. అయినా లాభం లేకపోవడంతో ఇక సమావేశాలకు హాజరు కావడం దండగ అన్న భావనలో ఉన్నారు. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రధాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా ఈ పదేళ్లుగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పనిచేయడం లేదు. మళ్లీ పాతపద్దతిలోనే సాగుతామంటే ఇప్పుడు కుదరదని మోడీ గుర్తించాలి. రాష్ట్రాల సిఎంలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వారిచ్చే విలువైన సూచనలకు ప్రాధాన్యం ఇవ్వాలి. వివిధ సమస్యలపై ప్రజలు అనేక సందర్భాల్లో తమ నిరసనలు వ్యక్తం చేస్తున్నా పట్టించుకోవడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం బదులు నానాటికి దిగజారుస్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివిని ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ధ చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. రాజకీయ సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విలాసాలకు ఖర్చు చేసుకుంటున్నారు. రాజ్యంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. ఉమ్మడి నిర్ణయాలతోనే ఇది సాధ్యమవుతుంది. అందువల్ల మోడీ ద్వయం ఇక సంకీర్ణ పాలనకు మానసికంగా సిద్దపడి ముందుకు సాగాలి. గతంలో లాగా ఏకపక్ష నిర్ణయాలు తగవని గుర్తించాలి. ప్రజల కోణంలో నిర్ణయాలు ఉండాల్సిందే. ఎన్‌డిఎ పక్షాలు కూడా పాలనపై పట్టు తప్పకుండా నిఘా పెట్టాలి.

# విద్యా,వైద్యరంగాలను సంస్కరించాలి

### గ్రామాలను ఆర్థికంగా బలోపేతం చేయాలి
### సంకీర్ణ ప్రభుత్వం దీన్నొక బాధ్యతగా తీసుకోవాలి

న్యూఢిల్లీ:

దేశంలోనిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు సంకీర్ణ పాలకులు చిత్తశుద్దితో కృషి చేయాలి. ఇప్పుడు కేవలం బిజెపి పాలనలాగా కాకుండా ఎన్‌డిఎ పాలనలాగా అన్ని పార్టీలు బాధ్యతతో వ్యవహరించాల్సి ఉంది. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచెత్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్యరంగం ఎందుకు వెనకబడి ఉందో తెలుసు కోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. గ్రామాలను విద్య,వైద్యపరంగా పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందేలా చేయాలి. దేశీయంగా ఉన్న సాంకేతికతను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్దికి సన్నద్దం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రజలు సంపూర్ణత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడమెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ కూడా ఇంకా దారిద్యం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటి స్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ



పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు.ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. ఇంతగా డబ్బు ఎక్కడి నుంచి వస్తుందో గమనించాలి. రాజకీయాలు చేసేవారికి వస్తున్న డబ్బుపై దృష్టి సారించాలి. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకురాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడతాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. నీతి ఆయోగ్‌ను బలోపేతం చేస్తూ రాష్ట్రాలను విశ్వాసంలోకి తీసుకుని ఉమ్మడిగా ముందుకు సాగాల్సి ఉంది. అప్పుడే దేశం అభివృద్ధి సాధిస్తుందని గుర్తించాలి.

# రిజర్వేషన్ల రద్దు ప్రచారంతో దెబ్బతీసిన కాంగ్రెస్

### సమర్థంగా తిప్పికొట్టడంలో బిజెపి వైఫల్యం

న్యూఢిల్లీ:

సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమి ఎన్‌డికు గట్టి పోటీని ఇచ్చింది. కాంగ్రెస్ ముక్త భారత్ లక్ష్యంలో మోడీ ద్వయం అన్నీ మరచి రాజకీయాలు చేశారు. ఎదుటి పార్టీలను ఆర్థికంగా దెబ్బతీయడం, వారిని కేసుల్లో ఇరికించి లోపల పెట్టడం వంటటి దుశ్చర్యలను ఇకనైనా మానుకోవాలి. పార్టీలను చీల్చడం, ప్రభుత్వాలను కూల్చడం జరగకుండా చూసుకోవాలి. సంకీర్ణ పార్టీలు కూడా బాధ్యతగా నడుచుకోవాలి. ఎన్నికల్లో ఓటమికి గల అంశాలను బిజెపి విశ్లేషించుకుని ముందుకు సాగితే మంచిది. ప్రధానంగా యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో బీజేపీకి గట్టిపోటీ ఇచ్చింది. ఈ మూడు రాష్ట్రాలతోపాటు మరికొన్ని ప్రాంతాల్లోనూ బీజేపీపై అనేక అంశాలు ప్రభావం చూపినప్పటికీ.. ప్రధానంగా రిజర్వేషన్ల అంశం వెంటాడిరది. దేశంలో ఆదివాసీలు, దళితుల జనాభా ఎక్కువ కాగా.. గత రెండు ఎన్నికల్లోనూ ఆ రెండు సామాజిక వర్గాలు బీజేపీకి మద్దతు ఇచ్చాయి. కానీ.. ఈ దఫా ఎన్నికలకు ముందు కొంతమంది బీజేపీ నేతలు రిజర్వేషన్లపై చేసిన కామెంట్స్ విపక్షాలకు ప్రాణం పోశాయి. రాజ్యాంగాన్ని మార్చివేస్తామన్న బీజేపీ నేతల మాటలను ప్రధాన అస్త్రంగా మార్చుకున్నాయి. రిజర్వేషన్లను రద్దు అంశాలన్ని ఇండి కూటమి మారుమూల ప్రాంతాల్లోకి బలంగా తీసుకెళ్లింది. దాంతో.. తమ రిజర్వేషన్లపై బీజేపీ ప్రభావం చూపిస్తుందన్న ఆందోళనతో ఆ పార్టీకి వ్యతిరేకంగా ఓట్లు వేసినట్లు తెలుస్తోంది. అయితే.. కాంగ్రెస్ విమర్శలను ప్రధాని మోదీతోపాటు అగ్రనేతలు తిప్పికొట్టినా పార్టీ యంత్రాంగం ఆయా వర్గాల్లోకి తీసుకెళ్లడంలో విఫలమైంది. పార్టీ వ్యవస్థ సక్రమంగా పనిచేయకపోవడం, భారత రాజ్య వ్యవస్థ అప్రజాస్వామిక స్వభావం, లోపభూయిష్టమైన ఆర్థికాభివృద్ధి నమూనా, మన అస్తిత్వ ప్రాకృతిక ప్రాతిపదికల విధ్వంసం... ఈ సమస్యల మూలాలు మన



రిపబ్లిక్ నిర్మాణ వ్యవస్థల్లో ఉన్నాయి. వాటికి ప్రధాన బాధ్యత దశాబ్దాల పాటు దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీదే. అయితే 2014లో నరేంద్ర మోదీ ప్రధానమంత్రి అయిన తరువాత అవి మరింతగా విషమించాయి. పర్యవసానంగా దేశ పురోగతి బాగా కుంటువడిరది. గవర్నర్ వ్యవస్త వివాదాస్పదంగా మారింది. ఇందిరాగాంధీ హయాంలో అధికరణ 356ను తరచుగా ఉపయోగించడం జరిగిందని కూడా బీజేపీ శ్రేణులు ఫిర్యాదు చేస్తుంటాయి. అయితే బీజేపీయేతర పార్టీల ప్రభుత్వాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల పట్ల కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం శత్రుత్వ భావంతో వ్యవహరించడం జరిగింది. ఇప్పుడది మానుకోవాలి. బీజేపీ పాలనలో లేని రాష్ట్రాల న్యాయబద్ధ హక్కులను ప్రధాని మోదీ, కేంద్ర హోం మంత్రి అమిత్ షా పూర్తిగా ఉపేక్షిస్తున్నారు. గవర్నర్లుగా నియమితులయిన పెద్ద మనుషులు ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను చికాకు పెట్టేలా చీటికీ మాటికీ అనేక అవరోధాలు కల్పిస్తున్నారు. ఇదిలావుంటే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతోనూ బీజేపీ భారీ మూల్యం చెల్లించుకున్నట్లే తెలుస్తోంది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ప్రధాని మోదీ, అమిత్ షా సహా పలువురు బీజేపీ అగ్ర నేతలంతా తాము మళ్లీ అధికారంలోకి వచ్చాక.. ముస్లిం రిజర్వేషన్లు రద్దు చేస్తామంటూ పెద్దయెత్తున ప్రచారం చేశారు. ఎక్కడికి వెళ్లినా.. ఏ సభలో మాట్లాడిన.. బీజేపీ అగ్ర నేతలంతా ముస్లిం రిజర్వేషన్ల రద్దు చేస్తామని ఘంటాపథంగా చెప్పడంతో ఆయా వర్గాల్లో భయాందోళన నెలకొంది. దాంతో.. ముస్లిం వర్గాలన్నీ బీజేపీకి వ్యతిరేకంగా ఓటింగ్ చేసినట్లు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. దానికి.. యూపీ, మహారాష్ట్ర, బంగాల్‌లో సీట్లు తగ్గడమే నిదర్శనమని అంచనా వేస్తున్నారు. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదంతో బీజేపీకి మేలుకంటే కీడే ఎక్కువ జరిగిందని చెప్పుకొస్తున్నారు. రిజర్వేషన్లకు ఎక్కడ నష్టం వాటిల్లుతుందోనని భావించిన ఆయా వర్గాలు.. బీజేపీకి వ్యతిరేకంగా ఓట్లు వేయడం.. కాంగ్రెస్‌కు ప్లస్ పాయింట్‌గా మారింది. ఇంకా చెప్పాలంటే.. యూపీలో కాస్త ముస్లిం ఓటర్లు ఎక్కువ. గత ఎన్నికల్లో యూపీలోని మెజార్టీ ముస్లింలు బీజేపీని ఆదరించారు. గంపగుత్తగా కమలం పార్టీ ఖాతాలో ఓట్లు వేశారు ముస్లింలు. కానీ.. ఈ ఎన్నికల్లో ఎప్పుడైతే.. ముస్లిం రిజర్వేషన్ల రద్దు నినాదాన్ని బీజేపీ భుజానకెత్తుకుందో అప్పటినుంచి ఆయా వర్గాల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చింది. ఈ క్రమంలో.. గతంలో బీజేపీకి ఓట్లు వేసిన ముస్లిం వర్గాలు.. ఈ సారి కాంగ్రెస్ ఆధ్వర్యంలోని.. ఇండి కూటమి వైపునకు మళ్లారు. దాంతో.. టార్గెట్ 400 సీట్లు అని ప్రచారం చేసిన బీజేపీ.. కనీసం 300 మార్క్‌ను కూడా దాటలేకపోయిందని చెప్పొచ్చు. యూపీ, బెంగాల్, మహారాష్ట్రలో ముస్లిం ఓటర్లు ఎక్కువ ఉండగా.. అయా రాష్టాల్లో బీజేపీ అనుకున్న రేంజ్‌లో సీట్లు సాధించలేకపోయింది.



# పర్యావరణ పరిరక్షణ బాధ్యత మనదే

### ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్న మంత్రి పొన్నం

హైదరాబాద్:

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు. బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా తన నివాస ఆవరణలో మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. భవిష్యత్ తరాలు ఆరోగ్యంగా ఉండాలంటే విధిగా ప్రతి పౌరుడు మొక్కలు నాటాలని తెలిపారు. మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు. రాబోయే సమాజాన్ని కాపాడటంలో మనమంతా భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. పిల్లలకు ప్రతి రోజు మొక్కలకు నీళ్లు పోసే విధంగా అలవాటు చేయాలన్నారు. పర్యావరణాన్ని రక్షిస్తేనే ఆ పర్యావరణం మనల్ని రక్షిస్తుందన్నారు. పర్యావరణాన్ని చెడగొట్టే విధంగా చెట్లు కొట్టవద్దని కోరారు. మొక్కలు నాటకపోవడంతో ప్లాస్టిక్ వాడకం పెరిగి ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని హెచ్చరించారు. ఇప్పటికే కాలుష్యం పెరిగి క్యాన్సర్ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరిగిపోతుందన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాష్టాన్ని పచ్చదనంతో నింపి పర్యావరణాన్ని రక్షించాలని పిలుపునిచ్చారు. కాలుష్యరహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

# బిజెపిని దెబ్బకొట్టిన యూపి

### సీట్లను కొల్లగొట్టిన ఇండియా కూటమి
### కొత్త భాగస్వాముల కోసం చూపు

లక్నో:

బీజేపీ ఎన్నో ఆశలు పెట్టుకున్న ఉత్తర ప్రదేశ్ ప్రజలు ఈసారి ఆ పార్టీకి చేదు ఫలితాలను మిగిల్చారు. రామాలయ నిర్మాణం కూడా రక్షించలేక పోయింది. యూపిలో ముస్లింలు, యాదవులు, ఎస్సీలు, ఎస్టీలు రిజర్వేషన్ల భయంతో వ్యతిరేకంగా ఓటేశారని అంచనా వేస్తున్నారు. యోగి పాలన భేషుగ్గా ఉన్నా ప్రజలకు కొత్త భయాలు వెన్నాడాయని అంటున్నారు. దేశంలోనే అత్యధిక లోక్‌సభ స్థానాలు కలిగిన రాష్ట్రంలో బీజేపీ భారీగా సీట్లు కోల్పోయింది. యూపీలోని మొత్తం 80 నియోజకవర్గాలకు గానూ బీజేపీ 2014లో 71 స్థానాలను, 2019లో 62 స్థానాలను గెలుచుకున్నది. ఈ ఎన్నికల్లో మాత్రం బీజేపీ 74 స్థానాల్లో పోటీ చేసి 33 స్థానాలను మాత్రమే గెలుచుకోగలిగింది. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీ పొత్తు ఇక్కడ బీజేపీ సీట్లకు భారీగా గండి కొట్టింది. అఖిలేశ్ యాదవ్ నేతృత్వంలోని సమాజ్‌వాదీ పార్టీ అనూహ్యంగా పుంజుకున్నది. అయోధ్య రామమందిర నిర్మాణం బీజేపీకి రాజకీయంగా లాభం చేకూర్చలేదు. ఆ పార్టీ గొప్పగా చెప్పుకున్న యోగి ఆదిత్యనాథ్ బుల్డోజర్ పాలసీ బెడిసికొట్టింది. రాష్ట్రం నుంచే పోటీ చేసినప్పటికీ మోదీ మ్యాజిక్ ఈసారి పని చేయలేదు. అప్నాదల్(సోనేవాల్), ఆర్ఎల్‌డీ, సుహల్‌దేవ్ భారతీయ సమాజ్ పార్టీ, నిషాద్ పార్టీలతో పొత్తు కుదుర్చుకొని, సామాజిక సమీకరణాలను అనుకూలంగా మార్చుకునేందుకు కమలం పార్టీ చేసిన ప్రయత్నాలు కూడా అంతగా ఫలించలేదు. ఉత్తరప్రదేశ్‌లో పదేండ్ల తర్వాత మొదటిసారి బీజేపీ దూకుడుకు బ్రేకులు పడ్డాయి. సమాజ్‌వాదీ, కాంగ్రెస్ పార్టీల పొత్తు ఇండియా కూటమికి సత్ఫలితాలను ఇచ్చింది. 2014లో కేవలం 5 స్థానాలు, 2019లో 5 స్థానాలకే పరిమితమైన సమాజ్‌వాదీ పార్టీ ఈసారి 62 స్థానాల్లో పోటీ చేసి ఏకంగా 37 స్థానాలను కైవసం చేసుకుంది. 2019లో ఒకే ఒక్క స్థానానికి పరిమితమై ఉనికి కోల్పోయే స్థితిలో ఉన్న కాంగ్రెస్ ఈసారి ఆరు స్థానాలను గెలుచుకుంది. గత ఎన్నికల్లో రాహుల్ గాంధీ ఓడిపోయిన అమేథీలో ఈసారి కాంగ్రెస్ అభ్యర్థి కిశోరీలాల్.. స్మృతి ఇరానీని ఓడించారు.

# తెలంగాణ తరహాలోనే ఎపిలోనూ తీర్పు

### అహంకారంపై అంకుశం
### అక్రమాలపై ప్రజల త్రివిక్రమావతారం
### ప్రజల నాడి ప ట్టలేక పోయిన వైకాపా నేతలు

అమరావతి :

ప్రజలు కేవలం డబ్బుల పందేరాన్ని కాకుండా అభివృద్దిని కూడా కోరుకుంటారని, అలాగే అరాచకాలను సహించరని ఎపి ప్రజలు స్పష్టం చేశారు. జగన్ ఇంత ఘోరంగా ఓడిపోవడానికి ఈ రెండూ కారణమని రాజకీయ వేత్తలు విశ్లేషిస్తున్నారు. ప్రశాంత్ కిశోర్ ముందే ఈ విషయం చెప్పారు. కేవలం డబ్బులు పందేరం చేసి, అభివృద్దిని పక్కన పెట్టరాదన్నారు. అలాగే నిరంకుశ, అక్రమాలను కూడా సమించరని అర్థం అయిపోయింది. ప్రజలు దేనినైనా సహిస్తారు కానీ.. అహంకారాన్ని ఉపేక్షించబోరనడానికి తెలంగాణ, ఏపీ ఎన్నికల ఫలితాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి. తమకు తిరుగులేదు అన్ని స్థానాల్లో విజయం మాదే.. అభ్యర్థికంటే తనను చూసే ఓటేస్తారని తెలంగాణలో గత ఏడాది జరిగిన శాసనసభ ఎన్నికల్లో కేసీఆర్ భావించారు. కానీ ప్రజలు మాత్రం అభివృద్ధి, సంక్షేమం పక్కనపెడితే అహంకారాన్ని సహించబోమని తీర్పునిచ్చారు.

ప్రతిపక్షాలను పట్టించుకోకుండా.. ప్రజలను చిన్నచూపు చేసే నాయకులు మాకొద్దని తిరస్కరించారు. వ్యవస్థలను తప్పుదోవపట్టించి.. రాజకీయ ప్రయోజనాలకోసం వాడుకుంటే సహించేది లేదంటూ కేసీఆర్‌ను గద్దె దించారు. ప్రస్తుతం ఏపీ ఎన్నికల ఫలితాల్లోనూ అదే పరిస్థితి కనిపించింది. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రఅభివృద్ధిని పక్కన పెట్టి.. రాజకీయ కక్ష తీర్చుకోవడానికి వ్యవస్థలను ఉపయోగించుకున్నారనేది బహిరంగ రహస్యం. తప్పుడు కేసులతో ప్రతిపక్ష నాయకులను జైల్లో పెట్టి వేధింపులకు గురిచేయడం ప్రజలకు నచ్చలేదు. ప్రజాపాలన అందిచమని అధికారం ఇస్తే ప్రజలను, రాష్ట్ర అభివృద్ధి గాలికొదిలేసి రాజకీయ స్వార్థ ప్రయోజనాల కోసం పనిచేయడాన్ని ప్రజలు తిరస్కరించారనేది ఎన్నికల ఫలితం స్పష్టం చేస్తోంది.ఈ క్రమంలో తాము కోరుకుంటున్న విధంగా ఏపీ ప్రజలు స్పష్టమైన తీర్పు ఇచ్చారు. ఐదేళ్ల వైసీపీ పాలనపై ఓటర్లు ఎంత వ్యతిరేకంగా ఉన్నారో ఫలితాలు స్పష్టం చేశాయి. సంక్షేమ పథకాల పేరుతో వేల కోట్ల రూపాయిలు నేరుగా ప్రజల ఖాతాల్లో వేసినా ఓట్లు పడకపోవడం వైసీపీ అధినేత జగన్‌ను ఆశ్చర్యం కలిగించింది. ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్దపొందిన లబ్దిదారులు ఓట్లు వేస్తారని భావించిన జగన్ ఆశలు నెరవేరలేదు. ఐదేళ్లలో దేశంలో ఏ రాష్ట్రం అమలు చేయని సంక్షేమ పథకాలు అమలు చేశామని జగన్ చెప్పుకున్న గొప్పలను ప్రజలు విశ్వసించ లేదు. రాష్ట్ర అభివృద్ధిని గాలికొదిలేసి.. సంక్షేమ పథకాల కోసం లక్షల కోట్లు అప్పులు చేయడం ప్రజలకు నచ్చలేదు. రాజధాని విషయంలో జగన్ నిర్ణయాన్ని ప్రజలు తప్పుపట్టారనేది ఎన్నికల ఫలితాలు తెలియ జేస్తున్నాయి.

# మల్కాజ్గిరి పార్లమెంట్ సంపూర్ణ అభివృద్ధి సాధిస్తా

**-ప్రజా సమస్యలు పరిష్కరించి వారి ఆశయాలు నెరవేరుస్తా.**

**-మల్కాజిగిరి పార్లమెంట్ ఎంపీ ఈటెల రాజేందర్**



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్):** సార్వత్రిక ఎన్నికలలో మల్కాజ్గిరి పార్లమెంట్ ఓటర్లు తనను తమ ఆత్మీయుడుగా, సహోదరుడుగా భావించి ఉద్యమ నేతకు అందించే సహకారంను పునికి పుచ్చుకొని అఖండ మెజార్టీ అందించిన మల్కాజిగిరి పార్లమెంట్ సంపూర్ణ అభివృద్ధి సాధిస్తానని నూతనంగా మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎంపికైన ఈటెల రాజేందర్ అభిమానుల సమక్షంలో తెలిపారు. ఎన్నికల ఫలితాలు వెలువడిన అనంతరం అఖండ మెజార్టీ సాధించి ప్రజా నాయకుడిగా గెలుపొందిన ఈటెల రాజేందర్ ను అభిమానులు పార్టీ శ్రేణులు ఆనందోత్సాహాల మధ్య మతాబులు పేల్చి మిఠాయిలు పంచుకొని ఆయా ప్రాంతాలలో సందడి చేశారు. బుధవారం ఈటెల రాజేందర్ నివాసం వద్దకు వేలాదిగా పార్టీ శ్రేణులు, అభిమానులు తరలివచ్చి ఈటెల రాజేందర్ కు శాలువాలు కప్పి శుభాకాంక్షలు, అభినందనలు అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ పరిధిలోని ప్రజల ఆశయాలు, ఆకాంక్షలు నెరవేర్చుటకు నిరంతరము ప్రజల మధ్యనే ఉంటూ నెరవేర్చుతానని భరోసా ఇచ్చారు. తనపై సంపూర్ణ నమ్మకంతో విజయాన్ని అందించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపి వారి సమస్యల పరిష్కారానికి అనునిత్యం అందుబాటులో ఉండి పరిష్కరిస్తానన్నారు. నిరుద్యోగులు, యువత, స్వయం ఉపాధి కోసం ఆరాటపడుతున్న మహిళామణులు, ఉత్సాహవంతులం దరికీ కేంద్ర ప్రభుత్వం ద్వారా సంపూర్ణ సహకారం అందించుటకు హితోధికంగా కృషి చేస్తానని ఆయన వివరించారు. ఓటర్లే దేవుళ్ళని వారి ఆకాంక్షను కలలో కూడా మరిచిపోనని నిరంతరం ప్రజా శ్రేయస్సు కోసం, ప్రాంత అభ్యున్నతికి పాటుపడతానని వాపోయారు. కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ మూడోసారి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి పండిట్ జవహర్లాల్ నెహ్రూ అనంతరం హ్యాట్రిక్ ప్రధానిగా నరేంద్ర మోడీ ఆ పదవిని అలంకరిస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకు సాగుతుందని అందుకు సార్వత్రిక ఎన్నికలలో మోడీ ప్రభుత్వానికి, అభ్యర్థుల గెలుపు కోసం ప్రజలు చూపిన ఆదరణ నిదర్శనమని ఈటెల రాజేందర్ ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. రానున్న కాలంలో కేంద్ర ప్రభుత్వం ద్వారా ఈ ప్రాంత అభివృద్ధి కోసం కావలసిన నిధులను తెప్పించుటకు శాయశక్తుల కృషి చేస్తానని ఆయన వివరించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు తనపై పెట్టుకున్న నమ్మకాన్ని ఎట్టి పరిస్థితులలో వమ్ము చేసుకోనని, వారి నమ్మకాన్ని నిలబెట్టి మల్కాజిగిర పార్లమెంట్ నియోజకవర్గ ఓటర్లందరిలో వారి కుటుంబ సభ్యుడిగా, శ్రేయోభిలాషిగా, ఆపదలో ఉండే వారికి సహోదరుడిగా నిలబడతానని ఈటెల రాజేందర్ ఓటర్లకు అభిమానులకు పార్టీ శ్రేణులకు కృతజ్ఞతతో అభినందనలు తెలుపుతూ భరోసా ఇచ్చారు.

## వికారాబాద్ తహసిల్దార్ కార్యాలయం స్ట్రాంగ్ రూంలో వివి ప్యాట్‌లను భద్రపరచిన అధికారులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 5 నినాదం న్యూస్:**

పార్లమెంట్ ఎన్నికల అనంతరం జిల్లాలో నాలుగు నియోజకవర్గాలకు సంబంధించి వివి ప్యాట్ లను స్తానిక తహసీల్దారు కార్యాలయం స్ట్రాంగ్ రూమ్ నందు బద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి అన్నారు. బుధవారము జిల్లా ఎస్పి కోటి రెడ్డి గార్లతో కలిసి ఇవిఎం లను బద్రపరచిన ఏఎంసి గోడౌన్. తహసిల్దార్ కార్యాలయ స్ట్రాంగ్ రూమ్లను పరిశీలించారు, ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ పూర్తి అయిన సందర్బంగా వికారాబాద్, కోడంగల్, పరిగి, తాండూర్ నియోజకవర్గాలకు సంబంధించి ఎన్నికల నిర్వహణకు ఉపయోగించిన ఈ.వి.యం లు,కంట్రోల్ యూనిట్లు, బ్యాలట్ యూనిట్లను ఏఎంసి గోడౌన్ నందు బద్రపరచడం జరిగిందన్నారు. సంబంధిత రిజిష్టర్ లలో సంతకాలు చేశారు. నిరంతర సిసి కెమెరాల పర్యవేక్షణ ఉండాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జడ్పిసిఇఓ సుదీర్, ఆర్డిఓ వాసుచంద్ర , తహసిల్దార్ లక్ష్మినారాయణ ఎన్నికల సిబంది తదితరులు ఉన్నారు.

## వికారాబాద్ జిల్లా కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్తులు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 5 నినాదం న్యూస్:** వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో కోర్ట్ ఆవరణలో మొక్కలు నాటిన న్యాయమూర్థులు పర్యావరణ దినోత్సవము పురస్కరించుకొని ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కోర్ట్ ఆవరణలో మొక్కలలు నాటారు, ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు న్యాయమూర్తి చంద్రకిశోర్, సీనియర్ సివిల్ జడ్జి డిబి శీతల్, జూనిర్ ప్రిన్సుపాల్ న్యాయమూర్తి శ్రీకాంత్, అదనపు న్యాయమూర్తి శృతి దూతా మరియు బార్ ప్రేసిడెంట్ అశోక్ కుమార్ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్ కయ్యుమ్ మరియు న్యాయవాదులు, టి వెంకటేష్, మహిపాల్ రెడ్డి, గోపాల్, పి ఆనంద్, పిపిలు అన్వేష్ సింగ్ పాల్గొన్నారు.

## ఈటలకు అభినందనలు తెలిపిన కార్పొరేటర్ శ్రవణ్



**మల్కాజిగిరి, జూన్ 5(నినాదం న్యూస్):** మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గం లో బిజేపీ అభ్యర్థిగా పోటీ చేసి భారీ మెజార్టీతో గెలిచిన ఈటల రాజేందర్ ను వారి నివాసంలో మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఈటల గెలుపుతో మల్కాజిగిరి మరింత అభివృద్ధి చెందుతుందని, బిజేపీ పార్టీ కి ఓటు వేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలోసీనియర్ నాయకులు శ్రీకాంత్, శ్రీనివాస్, ప్రభు గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ కలహాలతో వియ్యంకురాలి హత్య

**-అల్లుడి తల్లిపై సుత్తితో దాడి చేసిన మామ**



**మహేశ్వరం, జూన్ 5 (నినాదం న్యూస్):** రెండు కుటుంబాల మధ్య తలెత్తిన కలహాలు ఓ మహిళ హత్యకు దారి తీశాయి. సొంత అల్లుడి తల్లి(వియ్యంకురాలి)పై మామ లలిత (ఫైల్) సుత్తితో దాడి చేసి హతమార్చాడు. మీర్ పేట్ పోలీసుస్టేషన్ పరిధిలోని అల్మాస్గూడ వినాయకహిల్స్ ఈ సంఘటన జరి గింది. ఎస్సై గోవిందుస్వామి తెలిపిన వివరాలిలా ఉన్నాయి.. రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం కేసీ తండాకు చెందిన జాటావత్ ప్రభు(45) డ్రైవర్. ఆయన తన కూతురిని అల్మాస్గూడలోని వినాయక హిల్స్ లో నివసించే కొర్రె జయరాముకు ఇచ్చి వివాహం చేశాడు. కొన్నాళ్లుగా రెండు కుటుంబాల మధ్య గొడవలు ఉన్నాయి. ఈ క్రమంలో మంగళవారం ప్రభు తన భార్య శాంతితో కలిసి వినాయకహిల్స్‌ని కూతురు ఇంటికి వచ్చారు. అక్కడ మరోసారి ఇరు కుటుంబాల మధ్య వివాదం తలెత్తడంతో ప్రభు తన అల్లుడి తల్లి లలితను కోపంతో నెట్టేశాడు. ఆమె కిందపడగా ఇంట్లో ఉన్న సుత్తితో ఆమెపై దాడి చేశాడు. దాంతో తలకు తీవ్ర గాయాలైన ఆమె అక్కడికక్కడే తుది శ్వాస విడి చింది. నిందితుడు ప్రభు అక్కడి నుంచి పరారు కాగా, మృతురాలి కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు..

## ఆంధ్ర ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారు

**-తెలుగు యువత రాష్ట ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్**

**మల్కాజిగిరి, జూన్ 5(నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్ ప్రజలు చారిత్రాత్మకమైన తీర్పునిచ్చారని తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్ కొనియాడారు. ఆంధ్రప్రదేశ్ లో తెలుగుదేశం పార్టీ కూటమి అసెంబ్లీ ఎన్నికలలో అఖండ విజయం సాధించడంతో మల్కాజిగిరి నియోజకవర్గం గౌతమ్ నగర్ డివిజన్ లోని వేకంటేశ్వర స్వామి దేవాలయమునందు బుధవారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు వై సుధాకర్ రెడ్డి, తెలుగు యువత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతల నరేష్ ముదిరాజ్, నాయకులు పితాని సత్యనారాయణ లు విశేష పూజ చేయించి నూట పదకొండు (111) కొబ్బరికాయలను స్వామివారికి సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎన్డీఏ కూటమితో కలిసి ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను కచ్చితంగా అమలు చేస్తుందన్నారు. కూటమికి ఇంతటి అఖండ విజయాన్ని చేకూర్చిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## మన్భూమి యాజమాన్యం సెంట్రింగ్ కాంట్రాక్టర్ డబ్బులు చెల్లించాలి



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్) :**

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామరం డివిజన్ పరికిచెరువు ఆనుకొని చేపట్టిన భారీ భవన నిర్మాణ సంస్థ మన్భూమి యాజమాన్యం మొండి వైఖరి మానుకొని సెంట్రింగ్ కాంట్రాక్టర్ కు చెల్లించవలసిన లక్షలాది రూపాయలు వెంటనే చెల్లించాలని సిపిఐ నియోజవర్గ కార్యదర్శి ఉమా మహేష్ డిమాండ్ చేశారు. మన్భూమి నిర్మాణ సంస్థ పరికి చరువు పక్కన కొనుగోలు చేసిన ప్రైవేట్ స్థలముతో పాటు చెరువుకు సంబంధించిన ఎఫ్ టి ఎల్ లో కొంత స్థలమును ఆక్రమించుకొని అక్రమంగా నిర్మాణం సాగించడమే నేరమని ఆయన భవన నిర్మాణ సంస్థ పన్నాగంను తప్పుపట్టారు. మన్భూమి నిర్మాణ సంస్థ సెంట్రింగ్ కాంట్రాక్ట్ కోసం ఏర్పాటు చేసుకున్న నిబంధనల మేరకు ఇప్పటివరకు జరిగిన పనులకు చెల్లించవలసిన లక్షలాది రూపాయలు ఇవ్వకుండా కార్మికులను ఇబ్బంది పెట్టడం అమానుష చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మనభూమి నిర్మాణ సంస్థ గేటు వద్ద నిరసన కార్యక్రమం చేపట్టారు. తమకు న్యాయం చేయాలని, ఇంతవరకు చేసిన నిర్మాణ పనులకు రావలసిన సెంట్రింగ్ డబ్బులు చెల్లిస్తూ, సెంట్రింగ్ నిర్వహించుటకు కావలసిన మిషనరీ, ఇతర సామాగ్రి మొత్తము తమకు అప్పగించాలని కోరుతూ గేటు వందలాది మంది ధర్నా చేపట్టారు. ఈ ధర్నా కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేష్ వారికి సంపూర్ణ మద్దతు తెలిపి ధర్నాలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమా మహేష్ మాట్లాడుతూ మన్భూమి నిర్మాణ సంస్థ లో ఇప్పటివరకు నిర్మాణం చేసిన సెంట్రింగ్ కాంట్రాక్టర్ కు చెల్లించవలసిన బకాయి డబ్బులు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడమే కాకుండా సెంట్రింగ్ కాంట్రాక్టర్ మన్భూమి నిర్మాణ సంస్థకే తిరిగి డబ్బులు చెల్లించాలని దౌర్జన్యం చెయ్యడం అన్యాయమని పేర్కొన్నారు. సెంట్రింగ్ కాంట్రాక్టర్కు కార్మికులకు రావలసిన బకాయి డబ్బులు మొత్తము చెల్లించే వరకు భవన నిర్మాణ కార్మిక సంఘం, కాంట్రాక్టర్, కార్మికులు చేస్తున్న నిరసనకు తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని, వారికి న్యాయం జరిగేంత వరకు కార్మికులకు సీపీఐ అండగా ఉంటుందని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కోశాధికారి సదానంద్, భవన నిర్మాణ నాయకులు చిన్నారవు, బాధిత సెంట్రింగ్ కాంట్రాక్టర్, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## కొండాకు విధేయుడుగా విజయంలో భాగస్వామ్యమైన వడ్ల నందు



**వికారాబాద్ జిల్లా ప్రతినిధి జూన్ 5 నినాదం న్యూస్:** చేవెళ్ల పార్లమెంట్ బిజెపి ఎంపీ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తూ చేరికలకు ప్రాధాన్యం కల్పించారు, అయితే గతంలో కూడా ఎంపీగా పనిచేసిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తన అనుచర సన్నిహితులను పార్టీకి దగ్గరగా చేసుకొని చేవెళ్ల గడ్డపై మొట్టమొదటిసారి భారీ మెజారిటీతో కాషాయ జెండా విజయకేతనం ఎగురవేశారు, అయితే వికారాబాద్ నియోజకవర్గంలో పార్టీ అనుకున్న స్థాయిలో లేదని గమనించి ఆ లోటును గుర్తించిన కొండా విశ్వేశ్వర్ రెడ్డి తనకు అత్యంత సన్నిహితుడైన వడ్ల నందు ను పార్టీలోకి ఆహ్వానించి ఇతర పార్టీల ఓటు బ్యాంకుకు భారీ గండి కొట్టాడు విశ్వేశ్వర్ రెడ్డి అంచనాలకు మించి వడ్ల నందు పార్టీలో చేరిన నాటి నుండి చేరికలపై ప్రత్యేక దృష్టి పెట్టి ముఖ్యమైన ప్రజాప్రతినిధులను బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీల నుండి బిజెపిలో చేర్చుకొని నియోజకవర్గంలోని అన్ని పార్టీల నాయకులను కూడగట్టుకుని ప్రత్యక్షంగా పరోక్షంగా బిజెపి పార్టీకి ఓట్లు వేయించి, తన సొంత మండలమైన ధారూర్ మండలం కాంగ్రెస్ పార్టీకి కంచుకోటగా ఉండగా చరిత్ర తిరగరాసి సొంత మండలం నుండి 500 పైచిలుకు ఓట్ల మెజారిటీ సాధించారు రెండు మండలాల్లో బిజెపికి లీడ్ వచ్చేలా మిగతా మండలాలలో మెజారిటీ ఓట్లు వచ్చేలా జిల్లా పార్టీ నాయకత్వంతో మమేకమై రేయింబవళ్లు కష్టపడి విశ్వేశ్వర్ రెడ్డి గారి తనయుడు విశ్వజిత్ రెడ్డితో ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షించుకొని ప్లాన్ ప్రకారం వికారాబాద్ నియోజకవర్గంలో వారి సంఖ్యలో ఓట్లు సాధించి చేవెళ్ల పార్లమెంట్ స్థానాన్ని అఖండ మెజారిటీతో విజయాన్ని సాధించారు.

## నిరుపేద సరస్వతీ పుత్రుడికి అండగా నిలిచిన..

## శ్రీ.ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి

**-నిరుపేద సరస్వతీ పుత్రుడికి అండగా నిలిచిన..**

**-శ్రీ.ఎస్.పి.ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్) :** నిరుపేద సరస్వతీ పుత్రుడు చదువు సాఫీగా కొనసాగించుటకు కావలసిన ఆర్థిక సహాయం అందించుటకు శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి అండగా నిలిచారు. కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజులరామారం125 డివిజన్ అంబేద్కర్ నగర్ లో నివసిస్తున్న లక్ష్మణ్ నాయక్ అనే విద్యార్థి కంప్యూటర్ అప్లికేషన్ కోర్స్ మూడవ సంవత్సరం చదువుతున్నాడు. ఆ విద్యార్థి కుటుంబ ఆర్థిక పరిస్థితి బాగోలేదని కళాశాలలో చెల్లించవలసిన ఫీజు కట్టడం చాలా ఇబ్బందిగా మారిందని ట్రస్ట్ చైర్మన్ సొంటి రెడ్డి పున్నారెడ్డి దృష్టికి వచ్చింది. విషయం తెలుసుకున్న శ్రీ ఎస్ పి ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లక్ష్మణ్ నాయక్ అనే నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించుటకు సానుకూలంగా స్పందించి సొంటి రెడ్డి పున్నారెడ్డి తన తల్లిదండ్రులు సొంటిరెడ్డి రమణారెడ్డి, సొంటిరెడ్డి సుశీల చేతుల మీదుగా ఆర్థిక సహాయమును అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుపై అమితాసక్తి కలిగి ఉండి చదువుకునే ఆర్థిక స్తోమత లేని నిరుపేద సరస్వతీ పుత్రులకు, పుత్రికలకు తమ సమస్త ద్వారా ఆర్థిక సహాయం అందించి ప్రోత్సహిస్తామని ఈ సందర్భంగా సొంటి రెడ్డి పున్నారెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్పిఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు దండే రాజు, పవన్, లాల్ బాబు, మిత్రులు శ్రేయోభిలాషులు పాల్గొన్నారు.

## వృక్ష సంపదను పెంచుదాం పర్యావరణాన్ని కాపాడుదాం

**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్) :** మానవ జీవనం ఆరోగ్యవంతంగా సాఫీగా సాగాలంటే పర్యావరణ సమతుల్యత ఎంతో అవసరమని అందుకు వృక్ష సంపదను పెంచి పర్యావరణాన్ని కాపాడమే పరిష్కారమని పర్యావరణ ప్రేమికుడు కోలా రవీందర్ ముదిరాజ్ ప్రజలకు సూచించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా ఆయన తన కుటుంబ సభ్యులతో కలిసి తమ నివాస దాబాపై ఇంటి చుట్టుపక్కల ఖాళీ స్థలంలో పూల మొక్కలు ఇతర మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి వ్యక్తి బాధ్యతగా తీసుకుంటేనే మానవ మనుగడ ఆరోగ్యవంతంగా కొనసాగుతుందని సూచించారు. నేటి ఆధునిక సమాజంలో అనేక రకాల పర్యావరణ కలుషితము ఏర్పడుతుందని వాటి నివారణకు వృక్ష సంపద పెంచడం ఏకైక మార్గమని ఆయన తెలిపారు. ప్రతి సంవత్సరం ప్రతి వ్యక్తి కనీసం నీడనిచ్చే ఒక మొక్కతో పాటు ఇంటి పరిసరాలలో దాబాలపై వివిధ రకాల పూల మొక్కలను పెంచి ఆరోగ్యవంతమైన ప్రాణవాయువును ఉచితంగా పొందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. భూ వాతావరణం అధిక వేడి కాకుండా సమతుల్యత ఏర్పడి కావలసిన వర్షాలు కురువాలంటే వాతావరణాన్ని కాలుష్యం చేస్తున్న కాలుష్య కారకాలను నివారించుటకు ప్రతి వ్యక్తి తన వంతు సహకారం అందించాలని ఆయన వివరించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోలా రవీందర్ ముదిరాజ్ అతని నాన్న ఈశ్వరయ్య, మనుమరాలు ఇషాని, జయని శ్రీ, రిధి



కృష్ణ, ధిరణ్ సాయి లతో కలిసి అందమైన పూల మొక్కలను నాటారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి కుటుంబం బాధ్యతగా మొక్కలను నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.

## అయ్యప్ప స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకకు హాజరుకావాలని ఎమ్మెల్యే కేపీ వివేకానందకు ఆహ్వానం



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్):** కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద వారి కార్యాలయంలో డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ చైర్మెన్ కోలన్ చంద్రశేఖర్ రెడ్డి, ఎన్ఎంసి బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రంగరాయ ప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిశారు. నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ,26వ డివిజన్ లో జూన్ 8-06-2024 శనివారం శ్రీనివాస నగర్ లో శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించబడే శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ ప్రథమ వార్షికోత్సవ వేడుకకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని ఎమ్మెల్యే కు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీదర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఉంగరాల శ్రీనివాస్, ఎన్.హరి బాబు, దీపక్, గురుస్వామి వెంకట్ రెడ్డి, నాయకులు సాంబశివరెడ్డి, నీరుడు యాదగిరి, జలగం చంద్రయ్య,వేముల శ్రీనివాస్, రవీందర్ రెడ్డి, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికైన ఈటెల రాజేందర్ దంపతులకు శుభాకాంక్షలు వెల్లువ

**-జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారాచంద్రారెడ్డి**



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్):** మల్కాజ్గిరి పార్లమెంట్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ తో ఘన విజయం సాధించిన ఈటెల రాజేందర్, ఆయన సతీమణి ఈటెల జమున లకు శుభాకాంక్షలు వెల్లువ వెల్లువిరిసాయి. అందులో భాగంగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ తారా చంద్రా రెడ్డి, బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హాజరై రాజేందర్ దంపతులకు శాలువాలు కప్పి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఈటెల రాజేందర్ కుత్బుల్లాపూర్ జంట సర్కిల్లో భాజపా కార్పొరేటర్ గా గెలుపొందిన ఏకైక అభ్యర్థి చెరుకుపల్లి తారాచంద్రారెడ్డిని శాలువా కప్పి అభినందించారు. ఈ కార్యక్రమం లో రాధా రాణి (ఝాన్సీ), ప్రభాకర్ రెడ్డి , నర్సింహా రెడ్డి , రాజు, ,నార్లకంటి పెంటయ్య,చక్రి ,అరవింద్ ,సతీష్,యశ్వంత్ , వెంకు ,వెంకట్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి, నాగదీప్ గౌడ్, మానస,కృష్ణవేణి, సోనీ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**కుత్బుల్లాపూర్, జూన్ 5 (నినాదం న్యూస్):** సార్వత్రిక ఎన్నికలలో హెూరాహెూరీగా ప్రచారం నిర్వహించి తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎనిమిది పార్లమెంట్ స్థానాలు గెలిచిన సందర్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని జూబ్లీ హిల్స్ లోని ఆయన నివాసంలో బుధవారం మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నేత కూన శ్రీశైలం గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పవన్ గెలుపుతో..
## ఇల్లందులో జనసైనికుల సంబురాలు..

**- భారీ బైక్ ర్యాలీ**

**- ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ**



**ఇల్లందు,జూన్ 5 (నినాదం న్యూస్):**
మంగళవారం ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో కూటమి అత్యధిక సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన విషయం విధితమే.కూటమి గెలుపుకు కీలక పాత్ర పోషించి,పిఠాపురం నియోజకవర్గ తొలిసారిగా ఎమ్మెల్యేగా కొణిదెల పవన్ కళ్యాణ్ గెలుపొందడంతో ఇల్లందులో జనసైనికులు భారీ బైక్ ర్యాలీ నిర్వహించి సంబురాలు చేసుకున్నారు.ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు,పండ్లు అందజేశారు.అనంతరం జనసైనికులు మాట్లాడుతూ.. పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ సినీ పరిశ్రమలో తనదైన ముద్ర వేసుకొని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కొరకు ఒక్కడిగా రాజకీయాల్లోకి వచ్చి పోరాడి ఓడిన నేడు తెలుగుదేశం,బిజెపి పార్టీలతో కూటమిగా ఏర్పడి ఏకంగా 164 సీట్లతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఆనందకరంగా ఉందన్నారు.భవిష్యత్తులో పవన్ కళ్యాణ్ ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఆకాంక్షించారు.జనసైనికులు మద్ది సాయికుమార్,కడారి నటరాజ్,గోపి,బొల్లి రాజు,చంటి,బ్రహ్మం,పాషా,ప్రసన్నకుమార్, నవీన్,మధు,కలీం,నజీర్, ఖాదీఫ్,తదితరులు పాల్గొన్నారు.

## 'శ్రీ చైతన్య' ర్యాంకుల ప్రభంజనం




**ఇల్లందు,జూన్5(నినాదం న్యూస్):**
నీట్-2024 ఫలితాల్లో ఇల్లందుకు చెందిన శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు.శ్రీ చైతన్య విద్యార్థి సాయి చంద్ 720కి 448 మార్కులతో ఆలిండియా 5565వ ర్యాంకు సాధించారు.మరో విద్యార్థిని భవ్యశ్రీ 442 మార్కులతో 24614వ ర్యాంకును కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులను బుధవారం కలశాలలో యాజమాన్యం ఘనంగా సన్మానించింది.శ్రీ చైతన్య విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించారన్నారు.నిష్ణాతులైన ఫ్యాకల్టీ సహకారంతో నాణ్యమైన శిక్షణ అందించడం వల్లే ఇంతటి అద్భుత ఫలితాలు సాధ్యమయ్యాయన్నారు.ర్యాంకులు సాధించిన విద్యార్థులు,వారి తల్లిదండ్రులు,అధ్యాపక సిబ్బందిని శ్రీ చైతన్య కళాశాల ప్రిన్సిపల్ పత్తి శ్రీనివాస్ అభినందించారు.

## విజయవంతంగా మొదటి బ్యాచ్ శిక్షణ తరగతులు

**-పరీక్షలో ప్రతిభ కనబరిచిన సిబ్బందికి బహుమతులు**



ఇల్లందు,జూన్5(నినాదం న్యూస్):
భారతీయ నాగరిక్ సురక్ష సంహిత-2023,భారతీయ న్యాయ సంహిత-2023, భారతీయ సాక్ష్యా అధినియం-2023 అనే మూడు కొత్త క్రిమినల్ చట్టాలపై పోలీసులకు శిక్షణ తరగతులు గురువారం ఇల్లందులో ప్రారంభమైన విషయం విధితమే.అందులో భాగంగానే మొదటి బ్యాచ్ బుధవారం విజయవంతంగా ముగిసిందని డిఎస్పి ఎన్.చంద్రభాను అన్నారు.శిక్షణ పొందిన సిబ్బందికి పరీక్ష నిర్వహించి ప్రతిభ కనబరిచిన మొదటి,రెండవ,మూడవ బహుమతులు అందజేశారు.అదే విధంగా నేటి నుంచి రెండవ బ్యాచ్ కు శిక్షణ తరగతులు ప్రారంభమవుతాయని డిఎస్పి తెలిపారు.

## కరకగూడెం మండలంలో గాలివాన బీభత్సం
## పిడుగుపాటుకు మూడు దుక్కిటేద్దులు మృతి



**మణుగూరు జూన్ 5( నినాదం న్యూస్)**
కరకగూడెం మండలంలో గాలి వాన బీభత్సం సృష్టించింది. మండల పరిధిలో గొల్లగూడెం కొత్తగూడెం అనంతరం గ్రామాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షం బీభత్సం సృష్టించింది. పిడుగుపాటుకు గొల్లగూడెం గ్రామంలో మూడు దిద్దులు మృతి చెందినట్లు గ్రామస్తులు తెలిపారు. అలాగే మండల పరిధిలో అనేక రేకుల షెడ్లు పూరి గుడిసెలు గాలి వానకి లేచిపోయాయి. కరక గూడెం మండలంలో విద్యుత్ సరఫరా పూర్తిగా నిలిచిపోయింది అనేక విద్యుత్ స్తంభాలు నేలకొరిగాయి. కరకగూడెం మండలం పూర్తి ఏజెన్సీ ప్రాంత కావడంతో అనేక చెట్లు విరిగి ప్రధాన రహదారిపై పడ్డాయి.విద్యుత్ తీగలపై పడటంతో అత్యవసరంగా విద్యుత్ సరఫరా విద్యుత్ శాఖ అధికారులు నిలిపివేసినట్లు తెలిపారు. ఆళ్లపల్లి మండలంలో పిడుగు పాటుకు సీతానగరం గ్రామానికి చెందిన మేకలు సంతోష్ 13 సంవత్సరాలు అనే బాలుడు మృతి చెందినట్లు సమాచారం. గాలివాన పిడుగులుకి భయపడే వరి చేలల్లో పనిచేస్తున్న కూలీలు పరుగులు పరుగులతో గ్రామాలకు చేరుకున్నారు. గాలివాన బీభత్సానికి అనేక పూరీలు కూడా ధ్వంసం అనేక షెడ్లు కూడా గాలికి లేచిపోవడం జరిగింది. ప్రధాన రహదారులపై చెట్లు విరిగిపడటంతో కరకగూడెం తాడువాయి మధ్యలో ట్రాఫిక్ తీవ్ర అంతరాయం ఏర్పడింది. స్థానిక పోలీసులు సహాయంతో ప్రధాన రహదారిపై పడ్డ చెట్లను తొలగిస్తున్నారు

# అక్రమానికి గురైన అటవీ భూమినిని స్వాధీనం చేసుకుంటాం



**మణుగూరు జూన్ 5( నినాదం న్యూస్) :** మణుగూరు సబ్ డివిజన్ పరిధిలో ఎక్కడైనా అటవీ భూమి ఆక్రమణకు గురైఉంటే ఎట్టి పరిస్థితుల్లో అటువంటి భూమిని స్వాధీనం చేసుకుంటామని మణుగూరు ఎఫ్డిఎఫ్ఓ సయ్యద్ ముక్సూర్ మోహినిద్దీన్ హెచ్చరించారు. బుధవారం ప్రపంచ అటవీ దినోత్సవం సందర్భంగా ఆయన మణుగూరు మండలం కమలాపురం గ్రామ పరిధిలో అటవీ భూమిని అక్రమంగా నిర్మాణాలను చేపట్టిన వారిని హెచ్చరించారు. ఎటువంటి పరిస్థితుల్లో కూడా ఆక్రమణకు గురైన ప్రభుత్వ భూమిని స్వాధీనం చేసుకొని ఆ భూమిలో అటవీ సంరక్షణ మొక్కలను నాటి చూపిస్తామని హెచ్చరిక జారీ చేశారు. నివాసాల కోసం అడివి భూములను నరకడంతో పర్యావరణ పరిరక్షణ భంగం కలుగుతూ కాలుష్యం పెరిగిపోతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అడవులు ధ్వంసం వాతావరణంలో మార్పులు రావడం సకాలంలో వర్షాలు వర్షించుకుపోవడం తద్వారా అనేక సమస్యలు ఉత్పన్నం అవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. అటవీ సంరక్షణపై ఉక్కు పాదం మోపే కార్యక్రమము ను ప్రారంభించినట్లు ఆయన పేర్కొన్నారు. అటవీ భూములపై గాని అడవులపై గాని చెయ్యి పడితే అటువంటి వారిని గుర్తించి చట్టప్రకారం ఉక్కుపాదంతో అణిచివేస్తామని ఆయన హెచ్చరించారు. అడుగులను రక్షించడం మొక్కలు నాటడం అడవుల శాతాన్ని పెంచడం ప్రతి ఒక్కరు బాధ్యతని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు. మొక్కలు నాటుతూ అటవీ సంరక్షణకు తోడ్పాటున అందించే వారిపై డిపార్ట్మెంట్ పరంగా సన్మాన కార్యక్రమాలు కూడా మేము చేపడుతున్నట్లు తెలిపారు. అటవీ ప్రదేశంలో ఆదివాసి గిరిజనులు గుడిసెలు వేయటం ఆ తర్వాత అడవులను ధ్వంసం చేయటం తదితర కార్యక్రమాలు చట్ట విరుద్ధమని అటువంటి కార్యక్రమాలు పై ఎట్టి పరిస్థితులు ఉపేక్షించే పరిస్థితి లేదని ఆయన హెచ్చరించారు. కొన్ని అనివార్య కారణాలవల్ల అడవులను సంరక్షించడంలో కొంత జాప్యం జరిగిందని దీనిని ఆసరాగా తీసుకొని ఆదివాసి గిరిజనులు అడవులను ధ్వంసం చేసి అటవీ భూములను స్వాధీనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. గిరిజనుల పేరుతో నివాసగృహాలు ప్రచారంతో కొన్ని వందల ఎకరాల్లో అటవీ భూమి సర్వనాశనం అయిపోయింది అని అటువంటి వారిపై ఉక్కు పాదం మోపి తిరిగి ఆక్రమం గురైన భూములను స్వాధీనం చేసుకొని ఆ భూముల్లో వన సంరక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని అని పేర్కొన్నారు. కమలాపురం అటవీ ప్రాంతంలో స్వాధీనం చేసుకున్న ఆక్రమిత భూములను స్వాధీనం చేసుకొని వన సంరక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు దీనిపై అడ్డం వచ్చే వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ఉక్కుపాదంతో అణిచివేస్తామని ఆయన ఎఫ్డిఎఫ్ఓ హెచ్చరించారు. పర్యావరణ పరిరక్షణ సామాజిక బాధ్యతగా ప్రతి ఒక్కరు గుర్తించాలని అడవులను రక్షించాలని అని సందర్భంగా అన్ని వర్గాల ప్రజలను ఈ విజ్ఞప్తి చేశారు.

## పర్యావరణ పరిరక్షణకు సింగరేణి కృషి : జిఎం



**ఇల్లందు, జూన్ 5(నినాదం న్యూస్):** పర్యావరణాన్ని కాపాడేందుకు సింగరేణి కృషి చేస్తుందని జిఎం జాన్ ఆనంద్ పేర్కొన్నారు.పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం జిఎం కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో ఆయన ఉద్యోగులతో పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ..ప్రతీ యేటా జూన్ 5న పర్యావరణ దినోత్సవ వేడుకలను నిర్వహించడం జరుగుతుందన్నారు. పర్యావరణాన్ని కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు.పీల్చే గాలి,తాగే నీరు,పంచ భూతాలను మనం ఏ విధంగా కలుషితం చేస్తున్నామో ఒక్కసారి ఆలోచించుకుని అవి కలుషితం కాకుండా కాపాడాలన్నారు.సింగరేణి ఇప్పటివరకు 5 కోట్ల మొక్కలను 14,680 హెక్టార్లను ప్లాంటేషన్ కిందకు తీసుకు రావడం జరిగిందని,గని ప్రభావిత గ్రామస్తులకు 2.25 కోట్ల మొక్కలను ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది అన్నారు. అనంతరం దేవస్థానం పండ్ల మొక్కలు కరపత్రాలు అందజేశారు.ఎస్ఓటు జిఎం మల్లారపు మల్లయ్య,ఐడి ఇంజనీర్ గిరిధర్ రావు,ఏరియా ఇంజనీర్ నరసింహారాజు,డిజిఎం పర్సనల్ జీవి మోహన్ రావు,డీజిఎం సివిల్ రవికుమార్,డిజిఎం సర్వే బాలాజీ నాయుడు,ఇతర శాఖ అధికారులు దిలీప్ కుమార్,యూసఫ్,మధుబాబు,సందీప్,సాయి స్వరూప్,తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటడం సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత



**మణుగూరు జూన్ 5( నినాదం న్యూస్) :** మొక్కలు నాటడం వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరు బాధ్యతని మొక్కలు నాటిన వాళ్లే సంరక్షణ బాధ్యత చేపట్టా లని మణుగూరు ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కంభపు సూర్ రెడ్డి అన్నారు. బుధవారం మణుగూరు కోర్టు ప్రాంగణ హాల్లో మొక్కలను నాటి నీరు పోసి వాటిని సంరక్షించే బాధ్యత కూడా ఆయనే చేపట్టినట్టు పేర్కొన్నారు. అనంతరం వన సంరక్షణ బాధ్యత సామాజిక బాధ్యతగా గుర్తించాలని మణుగూరు కోర్టు ప్రాంగణం నుంచి టెలిఫోన్ ఎక్స్చేంజ్ వరకు ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్యవంతం చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ ఎప్పుడు కోర్టు ఆవరణంలో కేసుల్లో బిజీగా ఉండే మేము కూడా వన సంరక్షణలో పాల్గొంటామని ఆయన ఉల్లాసంగా ప్రకటించారు. ఇలా మొక్కలు నాటి వన సంరక్షణ చేసేవాళ్లు సమాజంలో ముందుండాలని అటువంటి వారిని గుర్తించాల్సిన అవసరం కూడా సంబంధించిన శాఖ అధికారులకు ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే చాలావరకు అడవులు ధ్వంసం అయిపోయి వాతావరణంలో అనేక మార్పులు కారణంగా సకాలంలో వర్షాలు లేక తద్వారా ప్రజలకు త్రాగునీరు సాగునీరు దొరక్క నానా అవస్థలు పడాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నాయని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు చాలా వరకు అడవులు నశించి పోవడం జరిగిందని వాటిని సంరక్షించే బాధ్యత అటవీశాఖదే కాదని ప్రతి ఉద్యోగి సమాజంలో ప్రతి వ్యక్తి సామాజిక బాధ్యతగా చేపట్టాలని ఆయన సూచించారు. మొక్కలు నాటిన వాళ్లే సంరక్షించే బాధ్యత కూడా చేపడాల్సిన అవసరం ఉంటుందని తద్వారా ఈ కార్యక్రమానికి ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు పిపి సాంబ దుర్గాబాయి సీనియర్ అడ్వకేట్ కందిమల్ల నరసింహారావు విజయ్ పోచం భాస్కర్ రావు రుద్ర వెంకట్ సర్వేశ్వరరావు వాగబోయిన రమేష్ తదితరులు పాల్గొన్నారు

## యశోద హాస్పిటల్ హైటెక్ సిటీలో క్యాన్సర్ కు అరుదైన చికిత్స

**- క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్**



**ఖమ్మం జిల్లా ప్రతినిధి జూన్ 5 ( నినాదం న్యూస్):**
ఖమ్మం, జూన్ 5: హైదరాబాద్ హైటెక్ సిటీ లోని యశోద హాస్పిటల్ లో క్యాన్సర్ కు అరుదైన చికిత్స చేసినట్లు ప్రముఖ క్యాన్సర్ స్పెషలిస్ట్, రోబోటిక్ సర్జన్ డాక్టర్ రాజేష్ గౌడ్ పేర్కొన్నారు. ఖమ్మం లోని ప్రెస్ క్లబ్ లో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏడాది బాబుకు చేసిన అరుదైన చికిత్స గురించి వివరించారు. ఖమ్మం జిల్లా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండాకు చెందిన షేక్ అబ్దుల్ ఇషాక్ అనే ఏడాది బాబుకి కడుపు నొప్పి, బరువు పెరగకపోవడం, విరేచనం కాకపోవడం వంటి సమస్యలతో ఇబ్బంది పడుతుండడంతో అతని తల్లిదండ్రులు పలు హాస్పిటళ్లకు తిరిగి చివరకు తమ వద్దకు వచ్చారన్నారు. బాబుకు పరీక్షలు నిర్వహించగా కడుపులో 2.5 కేజీల కణితి ఉన్నట్లు గుర్తించామన్నారు. దీనితో బయాప్సి చేయగా క్యాన్సర్ అని తేలిందిన్నారు. కాంప్రహెన్సివ్ క్యాన్సర్ కేర్ విత్ పర్సనలైజ్డ్ ట్రీట్మెంట్ లో భాగంగా కీమో థెరపీ చేసి కణితి ని కరిగించి అడ్వాన్స్ టెక్నాలజీ సహాయంతో బ్లాడర్ వాల్ తో కణితి ని రిమూవ్ చేసినట్లు తెలిపారు. అదే విధంగా యూరిన్, మోషన్ కెళ్లే నరాలను ప్రిజర్వ్ చేసి సర్జరీ చేయడంతో రోగి కొలుకున్నట్లు తెలిపారు. రెండు రోజుల్లో నే డిస్చార్జి చేశామన్నారు. ఇప్పుడు బాబు నార్మల్ గానే యూరిన్ కెళ్తున్నాడని ,ఇబ్బంది లేదని తెలిపారు. ఎటువంటి క్యాన్సర్ కైనా యశోద హాస్పిటల్ హైటెక్ సిటీ బ్రాంచ్ లో వైద్యం అందుబాటులో ఉందని తెలిపారు. ముందుగా నే క్యాన్సర్ ను గుర్తించడం ద్వారా అడ్వాన్స్ టెక్నాలజీ వైద్యం ద్వారా తగ్గించవచ్చని తెలిపారు. ఉన్నతమైన వైద్యం ఇప్పుడు తమ హాస్పిటల్ లో అందుతోందన్నారు. ఈ సమావేశంలో రోగి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తరాలకు రక్షణ

**ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కీర్తి చంద్రిక రెడ్డి..**



ఇల్లందు,జూన్5(నినాదం న్యూస్): పర్యావరణ పరిరక్షణే భవిష్యత్తరాలకు రక్షణ అని ఇల్లందు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి దేవరపల్లి కీర్తి చంద్రిక రెడ్డి అన్నారు.బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా జాతీయ న్యాయ సేవ అధికార సంస్థ,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్టు ఆదేశాల మేరకు ఇల్లందు మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ఆమె కోర్టు ఆవరణలో మొక్కలు నాటారు.అనంతరం "సేవ్ ట్రీస్" నినాదాలతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు.నేడు పర్యావరణాన్ని అందరూ పరిరక్షించినప్పుడే భవిష్యత్తు తరాలు ఆరోగ్యమైన జీవితాన్ని గడపగలుగుతారని సూచించారు.ఇల్లందు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు భూక్య రవికుమార్ నాయక్,ఉపాధ్యక్షుడు కే.ఉమామహేశ్వరరావు, సంయుక్త కార్యదర్శి కీర్తి కార్తిక్,కోర్టు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటు కమల వికాసం కోసం అహర్నిశలు శ్రమిస్తా

**- పార్టీ పార్లమెంటు అభ్యర్థి తాండ్ర వినోద్ రావు**



**ఖమ్మం జూన్ 05, ( నినాదం న్యూస్ ):**
బిజెపి కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ, కమలం వికాసం కోసం శ్రమిస్తానని ఖమ్మం పార్లమెంటరీ పార్టీ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు అన్నారు. బుధవారం బీజేపీ క్యాంపు కార్యాలయంలో జరిగిన మీడియా సమావేశంలో జిల్లా నాయకులతో కలిసి ఆయన మాట్లాడారు. ఖమ్మం ప్రజలతో ఉండి ఎప్పటికి వారికి సేవ చేయాలని తాను వచ్చానని, ఎన్నికల ఫలితాలతో సంబంధం లేకుండా అనునిత్యం వారితో మమేకమై ఉంటానని చెప్పారు. డబ్బు ప్రభావం ఎక్కువగా ఉన్నా, ఖమ్మం ప్రజలు 1.18 లక్షల ఓట్లు ఇవ్వడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టిగా కృషి చేస్తామని తెలియజేస్తూ కాంగ్రెస్ నుండి పోటీ చేసి ఘన విజయం సాధించిన రామ సహాయం రఘురామి రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసారు.గత మూడు నెలలు గా నా వెన్నంటే ఉండి నా గెలుపు కోసం కృషి చేసిన బీజేపీ నాయకులకు, కార్యకర్తలకు, తెలుగుదేశం, జన సేన, ఎం ఆర్ పీ ఎస్ క్యాడర్ కు, మీడియా మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్ రాథోడ్, ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాస్, కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షులు చావా కిరణ్, సీనియర్ నాయకులు, గెంటెల విద్యాసాగర్, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి, దానియకుల వెంకటనారాయణ పాల్గొన్నారు.

## పరీక్ష ఏదైనా విజయం మాత్రం "లిటిల్ ఫ్లవర్స్" కే సొంతం

**-నీట్ ఫలితాలలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల ప్రభంజనం**



**భద్రాచలం, నినాదం న్యూస్ :**
ఎన్ టి ఏ ప్రకటించిన నీట్ 20 24 ఫలితాలలో భద్రాచలం పట్టణానికి చెందిన లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి ప్రభంజనం సృష్టించారు.లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులైన బి శర్వాణి పావని.538/720 మార్కులు సాధించి 8071వ ర్యాంకు సాధించి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే చరిత్రను సృష్టించారు. అంతేకాకుండా మరో విద్యార్థిని బి మేఘన 495/720 మార్కులతో సత్తా చాటగా ఎన్ మేఘన 465/720 మార్కులు సాధించడంతో లిటిల్ ఫ్లవర్స్ కీర్తి ప్రతిష్టలు అంతకంతకు పెరిగాయి. వీరితోపాటు మణిదీప్ నూర్జహాన్ సమహార భాను శ్రీ నిశాంత్ తదితర విద్యార్థులు ఉత్తమ ర్యాంకులు సాధించి నీట్ లో హరతను పొందారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన అభినందన సభలో లిటిల్ ఫ్లవర్స్ డైరెక్టర్లు మాగంటి ప్రసాద్ బాబు మాగంటి రమేష్ బాబులు మాట్లాడుతూ పరీక్ష ఏదైనా విజయం మాత్రం లిటిల్ ఫ్లవర్స్ కే సొంతమని అన్నారు. ఇంటర్ ఫలితాలలో రాష్ట్ర స్థాయి ర్యాంకులు సాధించడంతోపాటు ఎంసెట్ ఫలితాలలో అద్భుతమైన విజయాలు సాధించినా లిటిల్ ఫ్లవర్స్ విద్యార్థులు నీట్ లోనూ ప్రభంజనం సృష్టించారని కొనియాడారు. ఈ విజయానికి ప్రధానంగా ఉపాధ్యాయుల సమిష్టి కృషితో పాటు విద్యార్థుల తల్లితండ్రుల సహకారం మరువలేనిదని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థలు సాధించిన అసాధారణ ఫలితాలు కార్పొరేట్ విద్యా సంస్థలు కూడా సాధ్యం కాలేదని స్పష్టం చేశారు.

## భారీ మెజారిటీ అందించిన ప్రజలకు కృతజ్ఞతలు

**సత్తుపల్లి, జూన్ 5 (నినాదం న్యూస్):**
సత్తుపల్లి నియోజకవర్గం లో ఆరు నెలల్లో జరిగిన పనితీరుకు నిదర్శనం 70 వేల మెజారిటీ అని ఎం.ఎల్.ఎ డా.మట్టా రాగమయి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్ అన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకుడు గాదే చెన్నారావు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి రామసహాయం రఘురామిరెడ్డి గెలుపు కోసం కష్టపడిన కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు, నాయకుల సమిష్టి కృషి వల్లే ఎంపీ అభ్యర్థి గెలుపు సాధ్యమైందన్నారు. గత 10 ఏళ్లలో జరగని అభివృద్ధిని, ఆరు నెలల్లోనే చేసామని ప్రజలు మమ్మల్ని ఆశీర్వదించి భారీ మెజారిటీని కట్టబెట్టారన్నారు.10 సంవత్సరాల పాలనలో వారు చేయలేని పనులు మేము చేయడంతో ప్రజలు 61 శాతం ఓట్లు వేశారన్నారు. ఈ విజయం మా బాధ్యతను మరింత పెంచిందని, రానున్న స్థానిక సంస్థలైన పంచాయతీ, మున్సిపాలిటీ, మండల పరిషత్ ఎన్నికలలో మరిన్ని విజయాలు సాధిస్తామన్నారు. ఇందుకోసం కార్యకర్తలు, నాయకులు మరింత కష్టపడి పని చేయాలన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు పార్లమెంట్ ఎన్నికలకు చాలా వ్యత్యాసం ఉందని, ఆనాడు డబ్బు వరదలా పారిందని, నేడు ఆ పరిస్థితి లేదన్నారు. రానున్న రోజులలో తమ పనితనం నీతి, నిజాయితీగా ఉంటుందన్నారు. తాము ఉన్నంతకాలం మాఫియా ఇక్కడ కుదరవని హెచ్చరించారు.

# నైతిక విజయం ఇండియా కూటమిదే...

- దేశంలో పడిపోయిన మోడీ గ్రాఫ్
- చంద్రబాబు, నితీష్ కుమార్‌లు ఇద్దరూ మోడీ బాధితులే
- ఇండియా కూటమికి మద్దతు ఇవ్వాలి
- సిపీఎంకు ఓటు వేసిన వారందరికీ కృతజ్ఞతలు: జూలకంటి

**మిర్యాలగూడ, జూన్ 5(నినాదం న్యూస్):** దేశవ్యాప్తంగా మోడీ గ్రాఫ్ పడిపోయిందని, నైతికంగా ఇండియా కూటమి విజయం సాధించిందని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. బుధవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. దేశంలో గతంలో బిజెపి మోడీ ప్రభుత్వానికి 303 సీట్లు ఉండవని ప్రస్తుతం 240 సీట్లకు పరిమితమైందని చెప్పారు. 63 సీట్లు బిజెపి కోల్పోవాల్సి వచ్చిందని తెలిపారు. రాముని పేరుతో అయోధ్యలో ఎన్నికలకు వెళితే అదే నియోజకవర్గంలో బిజెపి ఓడిపోవలసి వచ్చిందని చెప్పారు ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలో 29 స్థానాలు గతంలో కంటే బిజెపికి తగ్గిపోయాయని గుర్తు చేశారు.



దేశవ్యాప్తంగా ఇండియాకుటమికి ప్రజలు ఆదరించారని గతంలో కంటే ప్రస్తుతం మెరుగైన ఫలితాలు వచ్చాయని చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వం, మోడీ కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉపయోగించుకొని విపక్షాలకు తీవ్ర ఇబ్బందులు గురిచేసిందని ఆరోపించారు. ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ సరిగా పనిచేయలేదని విపక్షాలు చేసిన ఫిర్యాదులపై స్పందించినట్లయితే ఇండియా కుటమికి మరిన్ని సీట్లు పెరిగేవివని తెలిపారు. కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటుకు చంద్రబాబు నీతిష్ కుమార్ కీలకంగా మారారని, వీరు కూడా గతంలో మోడీ బాధితులేనని అనివార్యంగా, గత్యంతరం లేక మోడీకి మద్దతు తెలుపుతున్నారని చెప్పారు. ప్రజాస్వామ్యం, రాజ్యాంగం, దేశ భవిష్యత్తు కాపాడేందుకు లౌకికవాదాన్ని దృష్టిలో ఉంచుకొని ఆ ఇరువురు ఇండియా కూటమికి మద్దతు ఇస్తే బాగుంటుందని చెప్పారు. తెలంగాణలో బీజేపీ ఎన్నో ప్రయత్నాలు చేసిందని బిఆర్ఎస్ ఓట్లు బిజెపి క్రాస్ అయ్యాయని దాని ఫలితంగా ఎనిమిది స్థానాలు గెలుచుకుందన్నారు. దక్షిణ భారతదేశంలో నల్గొండ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి కుందూరు రఘువీరారెడ్డికి అత్యధిక మెజార్టీ లభించి అగ్రస్థానంలో నిలిచారని చెప్పారు గెలిచిన ప్రజాప్రతినిధులు పార్టీలు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని కోరారు. భువన గిరి పార్లమెంట్లో సిపిఎం ఒంటరిగా పోటీ చేసిందని, డబ్బులు ఖర్చు పెట్టకుండా పేద ప్రజల ఆదరభిమానులతో 28,730 సాధించుకోవడం జహంగీర్ నైతికంగా విజయం సాధించినట్లు చెప్పారు. సిపిఎం కు ఓటు వేసిన ఓటర్లకు కృతజ్ఞతలు తెలిపారు. సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు రవి నాయక్, డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, భవాండ్ల పాండు, వినోద్ నాయక్,రాగిరెడ్డి మంగారెడ్డి, నాయకులు వాడపల్లి రమేష్, ముత్యాల లక్ష్మీ నారాయణ, కోటిరెడ్డి, డబ్బికార్ రఘు తదితరులు పాల్గొన్నారు.

### జనసేన అధినేత శ్రమకు ఫలితం

## ఏపీ ఎన్నికల ఫలితాలు

**జనసేన పార్టీ పాలకుర్తి ఇన్చార్జ్ వెల్తూరి నగేష్**



**తొర్రూరు, జూన్ 5 (నినాదం న్యూస్):** ఆంధ్రప్రదేశ్‌లో జనసేన పార్టీ అధినేత పది సంవత్సరాల శ్రమకు ఫలితంగా ఎన్నికల ఫలితాలు వచ్చాయని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ వెల్తూరి నగేష్ హర్ష%శీ% వెలిబుచ్చారు. జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ 20 ఎమ్మెల్యే సీట్లు 2 ఎంపీ సీట్లు గెలిచిన సందర్భంగా ఫలితాలు వెలువడిన రాత్రి మంగళవారం తొర్రూరు డివిజన్ కేంద్రంలో పాలకుర్తి నియోజకవర్గం జనసేన పార్టీ ఆధ్వర్యంలో పటాసులు పేల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వెల్తూరి నగేష్ మాట్లాడుతూ మా అధినేత పవన్ కళ్యాణ్ పది సంవత్సరాల శ్రమకల మాఅందరి కల నెరవేరిందని అన్నారు. జనసేన టిడిపి కూటమిలో కీలకపాత్ర వహించిన మా అధినేతకు ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జనసేన టిడిపి కార్యకర్తలు అందరి తరపున శుభాకాంక్షలు తెలియజేశారు. రానున్న రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో కూడా పోటీ చేస్తామని అన్నారు. తెలంగాణలో రానున్న సర్పంచ్ మండల పరిషత్ జిల్లా పరిషత్ ఎన్నికల్లో జనసేన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటామని దీమా వ్యక్తం చేశారు. జనసేన పార్టీ అభ్యర్థులను ఆదరించి భారీ మెజారిటీతో గెలిపించిన ఆంధ్రప్రదేశ్ ప్రజలకు తెలంగాణ జనసేన పార్టీ తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఎంపీ రఘువీర్ రెడ్డి గెలుపు.. కార్యకర్తల గెలుపు

### ఎమ్మెల్యే, బాలు నాయక్



**చింతపల్లి ,జూన్ 5 ( నినాదం న్యూస్)** నల్లగొండ పార్లమెంటు నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కుందూరు రఘువీర్ రెడ్డి గెలుపు, కార్యకర్తల గెలుపుగా స్థానిక ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అభివర్ణించారు. నల్గొండ పార్లమెంటు నియోజకవర్గం ఎన్నికల్లో 5లక్షల 60వేల మెజార్టీతో అఖండ విజయం సాధించిన కుందూరు రఘువీర్ రెడ్డికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన మాట్లాడుతూ రఘువీర్ రెడ్డి గెలుపు కోసం కృషిచేసిన ప్రతి కార్యకర్తను ఆయన అభినందించారు. దేవరకొండ నియోజకవర్గంలో సుమారు అరవై వేల మెజార్టీ ఇచ్చి, రఘువీర్‌రెడ్డి గెలుపులో పాలుపంచుకున్న నియోజకవర్గ ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. నల్గొండ ఎంపీగా రఘువీర్ రెడ్డి నిరంతరం ప్రజలకు అందుబా టులో ఉంటాడని, నియోజక వర్గ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడంలో ఎంపీ రఘువీర్ రెడ్డి ముం దుంటారని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో నియోజకవర్గ అభివృద్ధికి ఎంపీ తోపాటు తానుకృషిచేస్తానని ఆయన తెలిపారు. నక్కల గండి పథకాన్ని పూర్తి చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తామని ఆయన అన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్నిమండలాల నాయకులు, పార్టీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు ఎంతో చిత్తశుద్ధితో పనిచేశారని ఆయన అభినందించారు. ఇదే స్ఫూర్తితో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు ,నాయకులు పని చేయాలని ఆయన కోరారు. గ్రామాలలో ప్రజా సమస్యల పట్ల స్పందించి, సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఆయన కోరారు.

# క్యాన్సర్ బాధితుడికి అండగా జనసేన సైనికులు...

### రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేత...



**కోదాడ,జూన్ 5(నినాదం న్యూస్):** అనంతగిరి మండలం గొండ్రియల గ్రామానికి చెందిన మేక గోపి క్యాన్సర్ తో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న జనసేన సైనికులు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ పిఠాపురంలో భారీ మెజార్టీతో గెలవడంతో బుధవారం 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. దాతలు ఎవరైనా ఉంటే ముందుకు రావాలని గోపి కుటుంబానికి అండగా నిలవాలని జనసైనికులు ఈ సందర్భంగా కోరారు. పాల్గొన్న వారిలో తోట నవీన్ కిషోర్ గోపి వినోద్ పాపారావు జానీ పాషా టీవీ రాజు తదితర జనసేనకులు ఉన్నారు.

### నీట్‌లో ఆదర్శ పాఠశాల

## విద్యార్థినికి స్టేట్ ర్యాంక్



**తుంగతుర్తి,జూన్ 5(నినాదం న్యూస్):**మంగళవారం ప్రకటించిన నీట్ ఫలితాల్లో నాగారం మండల పరిధిలోని పసునూరు ఆదర్శ పాఠశాలకు చెందిన విద్యార్థిని శిగ గౌతమి 720 కి గాను 512 మార్కులు సాధించి స్టేట్ ర్యాంక్ సాధించిందని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ కుంట రమేష్ తెలిపారు.నీట్ లో రాష్ట్రస్థాయిలో ర్యాంక్ సాధించడం గర్వించదగ్గ విషయమని ఆయన అన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత



**వరంగల్ జిల్లా ప్రతినిధి జూన్ 05 (నినాదం న్యూస్):** వరంగల్ మహానగర పాలక సంస్థ, ఐటీసీ–వావ్, ఈ శ్రీ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా 59వ డివిజన్ భవాని నగర్ కాలనీ నందు కాలనీ కమిటీ సభ్యులతో ర్యాలీ నిర్వహించి కమిటీ హాల్ నందు మొక్కలు నాటడం జరిగినది, ఈ సందర్భంగా కమిటీ హాల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఐటీసీ–వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ దోమ పవన్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్లాస్టిక్ ని వాడకుండా దానికి ప్రత్యమ్నాయంగా పేపర్ బ్యాగ్స్, జూట్ బాగ్స్ వాడాలని, అదే విధంగా ప్రతి ఒక్కరు మొక్కలను పెంచి వాటిని సంరక్షించాలని, చెత్తని రోడ్ల పై పడవేయకుండా తడి, పొడి గా వేరు చేసి స్వచ్ ఆటో సిబ్బందికి అందచేసి పర్యావరణ పరిరక్షణలో ప్రతిఒక్కరు భాగస్వాములు కావాల్సిం దిగా కోరారు.కార్యక్రమంలో భవాని నగర్ కాలనీ కమిటీ సభ్యులు నర్సింహామూర్తి, టి దామోదర్ రెడ్డి, గుడి లక్ష్మారెడ్డి, జె జనార్ధన్ రావు, శ్రీధర్, సానిటరీ ఇన్స్పెక్టర్ గోల్కొండ శ్రీను, ఐటీసీ–వావ్ ఫీల్డ్ కో ఆర్డినేటర్ పవన్, డి ఆర్ సి సి ఆపరేటర్స్, కాలనీ కమిటీ సభ్యులు, సానిటరీ జవాన్స్, తదితరులు పాల్గొన్నారు.

### గుండెపోటుతో

## యువకుడు మృతి



**మంథని జూన్ 5 (నినాదం న్యూస్):** ముత్తారం మండలం ఇప్పలపల్లి (రామ కృష్ణాపూర్) గ్రామానికి చెందిన ఇసంపల్లి ప్రదీప్ అలియాస్ బద్రి(21) బుధవారం గుండెపోటుతో మృతి చెందాడు. కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ప్రదీప్ తనకు అనారోగ్యంగా ఉందని చాతిలో నొప్పి వస్తుందని చెప్పడంతో కుటుంబ సభ్యులు గోదావరిఖని ఆస్పత్రికి తరలించగా గుండెపోటుతో మరణించాడు. ప్రదీప్ ఆకాల మరణంతో ఇప్పలపల్లి గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

## మిషన్ గ్రీన్ ఇండియాను ప్రారంభించిన సహస్ర ఫౌండేషన్ చైర్మన్



**చౌటుప్పల్ జూన్ 5(నినాదం న్యూస్ )**ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని సమాజానికి మిషన్ గ్రీన్ ఇండియా కార్యక్రమాన్ని తన సొంత గ్రామమైన పంతంగి గ్రామంలో మొక్కలు నాటి ఈ యొక్క కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగినది ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని సహస్ర ఫౌండేషన్ పర్యావరణాన్ని కాపాడుకోవడానికి మిషన్ గ్రీన్ ఇండియాను ప్రారంభిస్తున్నామని ఈ సందర్భంగా తెలంగాణ వ్యాప్తంగా సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రజలందరూ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడుతున్నారని ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ప్రజలందరూ మిషన్ గ్రీన్ ఇండియా ఛాలెంజ్ ను స్వీకరించి స్వీకరించి విజయవంతం చేయాలని ప్రతి ఒక్కరూ ప్రతి ఇంటిలో ఒక మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని దీనివలన ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందని గ్లోబల్ వార్మింగ్ తగ్గించుకోవచ్చని ఈ సందర్భంగా వారు మాట్లాడటం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ చినుకానీ శివప్రసాద్ పంచాయతీ కార్యదర్శి చింతల శ్రీకాంత్ మలగ వేణు సహస్ర ఫౌండేషన్ సభ్యులు హెల్త్ డిపార్ట్మెంట్ ఆశా వర్కర్లు సిహెచ్ఓ జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమిదే నైతిక విజయం

### ప్రజామిత్ర రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్

కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ ): పార్లమెంట్ ఎన్నికల్లో దేశంలో ఇండియా కూటమిదే నైతిక విజయం అని ప్రజామిత్ర ప్రోగ్రెసివ్ డెమొక్రటిక్ ఫ్రంట్ రాష్ట్ర అధ్యక్షులు కొరివి వేణుగోపాల్ అన్నారు. బుధవారం స్థానిక ప్రెస్ భవన్లో ఆయన ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ప్రజామిత్ర మొదటి నుంచి ఈ దేశానికి ఇండియా కూటమి, కూటమిలోని పార్టీలైన కాంగ్రెస్, సమాజ్ వాది పార్టీ, తృణముల్ కాంగ్రెస్, నేషనల్ లిస్ట్ కాంగ్రెస్ పార్టీ, డీఎంకే, హ ఆమ్ ఆద్మీ పార్టీల నాయకత్వం అవసరం ఉన్నదని చెపూ వస్తున్నామన్నారు. ఆ ప్రకారంగానే ఎన్డీఏ కూటమికి 293 సీట్లు, ఇండియా కూటమికి 223 సీట్లు రావడం జరిగిందన్నారు. మేం గతంలో ఇండియా కూటమికి 300 సీట్లు వస్తాయని చెప్పడం జరిగింది . ఈ 60 నుంచి 70 సీట్లు తారుమారు ఎందుకు జరిగిందంటే గత బిజెపి కేంద్ర ప్రభుత్వం తీవ్రమైన నిర్బంధాన్ని ప్రతిపక్ష పార్టీలపై సృష్టించింది అన్నారు. కాంగ్రెస్ పార్టీ బ్యాంక్ అకౌంట్లను ఫ్రిజ్ చేయడం ఈ డి, సి బి ఐ కేసులని ఒత్తిడి సృష్టించి వివిధ పార్టీలలోని నాయకులను బిజెపిలో చేర్చుకుందన్నారు. రెండు రాష్ట్రాలలో ముఖ్యమంత్రులపై తీరమైన ఒత్తిడి సృష్టించిందన్నారు.



ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో ఇండియా కూటమికి సీట్లు తగ్గాయని చెప్పారు. లేకుంటే ఇండియా కోటమే దేశంలో అధికారంలోకి వచ్చేది అన్నారు. అయినా కూడా ఒక బలమైన ప్రతిపక్ష పాత్రను పోషించే స్థాయిలో ఉందన్నారు. ఇది ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ పరిరక్షణకు ఇది ఎంతో అవసరం పరిస్థితి అన్నారు. నిర్బంధాలను రాజకీయ మాయలను అధిగమించి భారత దేశ ప్రజలు విస్మృతమైన,తీర్పు ఇచ్చి ప్రజాస్వామ్య పరిరక్షణకు దోహద పడుతున్నందుకు భారతదేశ ప్రజల గొప్పతనంగా భావిస్తున్నామన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ కు బిజెపికి పట్టం కట్టారని చెప్పారు. బిఆర్ఎస్ కు మాత్రం గుండు సున్నా ఇచ్చి కేసీఆర్, కేటీఆర్ ల అహంకారాన్ని నిలువరించారన్నారు. ఎందుకనగా మలిదశ తెలంగాణ ఉద్యమం 1996 లో గద్దర్ సారధ్యంలో భువనగిరి సభతో ప్రారంభమై తెలంగాణ మహాసభ, తెలంగాణ జన సభ తెలంగాణ ఐక్యవేదికలు లాంటి సంస్థలు ఆవిర్భవించయని అన్నారు. 1997 లో నా సారథ్యంలో కాళోజి నారాయణరావు, ప్రొఫెసర్ జయశంకర్, భూపతి కృష్ణమూర్తిలను కరీంనగర్ పిలిచి మొదటి తెలంగాణ సమావేశాన్ని కరీంనగర్ లో ఏర్పాటు, చేసానన్నారు. 2000 సంవత్సరంలో కాంగ్రెస్ పార్టీ టిసిఎల్ఎఫ్ 42 మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీకి వెళ్లి సోనియాగాంధీని, అటల్ బీహార్ వాజ్పేయిలను కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ చరిత్ర ను అంతా కెసిఆర్ తుంగలో తొక్కి నేనే 2001 లో తెలంగాణ ఉద్యమాన్ని స్థాపించానని , నేనే తెలంగాణ కోసం పోరాడినాని, నేను లేనిది నీళ్లు నిధులు ఎక్కడివి అని కెసిఆర్ గొప్పలు చెప్పుకుంటున్నారని ప్రజలు భావించి ఈ పార్లమెంట్ ఎన్నికల్లో ఆయనకు ఒక్క సీటు రాకుండా చేశారని చెప్పారు. ఇది ప్రజల విజయమన్నారు. ఈ మీడియా సమావేశంలో బోయిన్పల్లి చంద్రయ్య, బాపు రెడ్డి, రామ్ రెడ్డి లు పాల్గొన్నారు.

## అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట



**చింతపల్లి, జూన్ 5(నినాదం న్యూస్)** మండలంలోని గొల్లపల్లి, బిసి కాలనీలలో బుధవారం అంగన్వాడి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ జ్ఞానేశ్వరీ మాట్లాడుతూ గ్రామంలోని 3 నుంచి 6 సంవత్సరాల వయసు కలిగిన బాల బాలికలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించడానికి ఉపాద్యాయులు, హెల్పర్ లు కృషి చేయాలని అన్నారు.గ్రామాల్లో పర్యావరణ పరిరక్షణ పట్ల అవగాహన కల్పించాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ ఉపాద్యాయులు రజిత, వినోద, హేల్పర్‌లు రాణి, పద్మమ్మ, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటరు దేవుళ్ళకు ధన్యవాదాలు

**జిల్లా బీజేపీ కోశాధికారి వోలం శ్రీనివాస్**



**కేసముద్రం, జూన్ 5, (నినాదం న్యూస్)** నిన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల ఫలితాలలో దేశ ప్రజలు నరేంద్ర మోడీ పరిపాలనకు ఆకర్షితులై, భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి, విజయవంతంగా మూడవసారి అధికారంలోకి తీసుకొచ్చిన దేశ ప్రజలకు, తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించి 8స్థానాలు కైవాసం చేసుకు న్నందుకు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ ఈసందర్భంగా విజయోత్సవ సంబరాలు కేసముద్రం మండలంలోని స్థానిక కూడలిలో బాణాసంచాలు పేల్చి మిఠాయిలు పంచినారు. ఈవిజయం దేశ ప్రజలది, తెలంగాణ రాష్ట్ర ప్రజలందరి విజయం, ఇదే ఉత్సాహంతో రాబోయే స్థానిక సంస్థల్లో భారతీయ జనతా పార్టీని ఆదరించి స్థానిక సంస్థలను గెలిపించాలని, జిల్లా కోశాధికారి వోలం శ్రీనివాస్ ప్రజలను కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పొదిల్లా నరసింహారెడ్డి, జిల్లా కోశాధికారి ఓలం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శులు గాంతి వెంకటరెడ్డి, బోగోజు నాగేశ్వర చారి బోనగిరీ ఉపేందర్, లంకలపల్లి శ్రీనివాస్ బచ్చు లక్ష్మీనారాయణ ఉప్పునూతల రమేష్ మధు, నవనీత్, ఎలాబోయిన కరుణాకర్, మంగిశెట్టి నాగయ్య, వేల్పుల ఐలయ్య, సురేష, చంద్రకళ, వీరభద్రాచారి వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

### శిలా పలకని ధ్వంసం చేసిన

# గుర్తు తెలియని వ్యక్తులు

**మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్**



**డోర్నకల్ జూన్ 5(నినాదం న్యూస్ ):** మహబూబాద్ జిల్లా కురవి మండలంలోని లింగ్య తండా గ్రామపంచాయతీలో బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి చేసిన ఎస్సారెస్పీ కెనాల్ కల్వర్టు శిలాఫలకాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారని ఆ గ్రామ మాజీ సర్పంచ్ గుగులోత్ రాంలాల్ నాయక్ అన్నారు.గత ప్రభుత్వం చేసిన అభివృద్ధి పథకాల శిలాఫలకాలను కావాలనే కొందరు వ్యక్తులు ధ్వంసం చేస్తున్నారని, కావున కురవి పోలీస్ స్టేషన్లో ఎస్సై కి ఫిర్యాదు చేయగా శిలా పలకాన్ని ధ్వంసం చేసిన వారిని గుర్తించి వారిపై తగ్గినచర్యలు తీసుకుంటామనిఅన్నారన్నారు.ఆ కల్వర్టునిర్మాణం కోసం ఎంతో శ్రమించి, కృషి చేసే రైతులకు నీరు అందించడానికి 5 లక్షల రూపాయలతో నిర్మాణం చేశామన్నారు.

### సీపీఐ బలపరచిన అభ్యర్థుల గెలుపునకు

# సహకరించిన ప్రజలకు కృతజ్ఞతలు

**సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు ఎన్ ఎ స్టాలిన్**



**కేసముద్రం జూన్ 5 (నినాదం న్యూస్):** రాష్ట్రంలో ఇండియా కూటమి కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపుకు సహకరించిన కార్మిక, కర్షక, విద్యార్థి, మేధావులకు సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు నద్దునూరి అశోక్ స్టాలిన్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఎన్ఎ స్టాలిన్ పత్రిక ప్రకటన విడుదల చేస్తూ మాట్లాడుతూ రాష్ట్రంలో ఇండియా కూటమి సిపిఐ బలపరిచిన కాంగ్రెస్ ఎంపి అభ్యర్థుల గెలుపుకు సహకరించిన తెలంగాణ ప్రజానీకానికి ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర విభజన చట్టం హామిలైన బయ్యారం ఉక్కు కర్మాగార పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ వ్యాగిన్ పరిశ్రమ, ఐఐఐటీ, ఎయిమ్స్, నవోదయ పాఠశాలల కేటాయింపుకు నూతనంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులు కృషి చేయాలని ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలో మాజీ మంత్రివర్యులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ కి మహబూబాబాద్ పార్లమెంట్ చరిత్రలో ఎప్పుడు లేని మెజారిటితో గెలిపించిన మహబూబాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలకు, మిత్ర పక్షాల పార్టీలకు, వివిధ ప్రజా సంఘాల బాధ్యులకు అందరికీ పేరుపేరునా ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

### బలరాముడు గెలుపుపై

# ఇంటికన్నె కాంగ్రెస్ పార్టీ హర్షం



**కేసముద్ర జూన్ 5 (నినాదం న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి పోరిక బలరామ్ నాయక్ గెలుపు పట్ల ఇంటికన్నె కాంగ్రెస్ పార్టీ హర్షం వ్యక్తం చేస్తుందని ఇంటికన్నె గ్రామ పార్టీ కాంగ్రెస్ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య పేర్కోన్నారు. బుధ వారం ఇంటికన్నె గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజులపాటి మల్లయ్య ఆద్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లా డారు. ఈకార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి అయితే సారయ్య , మండల ప్రచార కార్యదర్శి గాదే శ్రీనివాస్ , గ్రామ సీనియర్ నాయకులు రాజులపాటి ఉప్పలయ్య, వర్దేల్లి వెంకటే శ్వర్లు, గ్రామ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోళ్ల హరీష్, గంధసిరి రమేష్, రాజులపాటి రమేష్, వర్దేల్లి రంజిత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ కుట్రలను ఇందూరు ఓటర్లు తిప్పి కొట్టారు

- బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ఓ రాజకీయ అవకాశ వాది
- నన్ను మరోసారి గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు
- పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్):** పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ పార్టీ చేస్తున్న చేసిన కుట్రలను తిప్పి కొట్టారని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ అన్నారు. బుధవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోడీ మీద, నా మీద నమ్మకంతో నన్ను మరో సారి గెలిపించిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. ప్రత్యేకంగా మరోసారి తనను ఆదరించిన నియోజకవర్గ రైతులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చిల్లర, మత రాజకీయాలు చేశారని, అయినా ప్రజలు తమవైపే నిలిచారన్నారు. నా గెలుపుతో పసుపు రైతుల కల నెరవేరిందన్నారు. తప్పకుండా వారికి అండగా ఉంటానన్నారు. పసుపు బోర్డు తేవడం ద్వారాగ్రామాలలో పసుపు రైతులు తనకు మద్దతిచ్చారన్నారు. ఎంత కష్టమైనాప్పటికీ తాను ఎన్నికల్లో ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చు తానని అన్నారు. షుగరు ఫ్యాక్టరీ తెరిపించే ప్రయత్నం కూడా చేస్తానని చెప్పారు. బోధన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి ఈఎన్నికల్లో చిల్లర రాజకీయాలు చేశారనీ, సుదర్శన్ రెడ్డి తన వయసుకు తగ్గట్లు ప్రవర్తించాలన్నారు. అయన ఒకరాజకీయ అవకాశవాదీ అని మండిపడ్డారు. లిక్కర్ ఫ్యాక్టరీలు పెట్టి వ్యాపారం చేసే సుదర్శన్ రెడ్డికి షుగర్ ఫ్యాక్టరీ తెరవాలని సోయి లేదా అని ప్రశ్నించారు. సుదర్శన్ రెడ్డితో జిల్లా ప్రజలకు, బోధన్ నియోజక వర్గ ప్రజలకు నయా పైసా ఉపయోగం లేదన్నారు. స్వార్థానికి మరో పేరు సుదర్శన్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ సీనియర్ నేతగా చెలామణి అవుతున్న ఆయన ఆటలు ఇక సాగవని అన్నారు. తన మాట వినని అధికారు లను, ప్రజలను బెదిరించటం ఇప్పటికైనా మా నుకోవాలన్నారు. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో డబ్బులు పంచినా ప్రజలు తిరస్కరించారన్నారు. క్రీడాకారులకు కనీసం మైదానం కూడా ఏర్పాటు చేయని సన్యాసి ఆయన అని అన్నారు. ప్రజా సమస్యలు ఇబ్బందులు మరిచి తన వ్యాపారాలు మాత్రం బాగా పెంచుకున్నారని ఆరోపించారు. ఇందూరు జిల్లాను ఇండస్ట్రియల్ జిల్లాగా మార్చేందుకు జిల్లా కాంగ్రెస్ నేతలు సహకరించాలన్నారు. జిల్లాలో టూరిజం పెంపొందించేందుకు కలిసి పని చేద్దాం అని సూచించారు. ఇకపై తాను పార్లమెంటు ప్రజలు గర్వ పడేలా పని చేస్తానని అన్నారు. రాష్ట్రంలో బిఆరెస్ అధికారం కోల్పోవటానికి కారణం బీజేపీయేనని పేర్కొన్నారు.
మైనార్టీలకు వంత పాడిన బిఆరెస్ నేతలు ఇప్పుడు ఆలోచించాల న్నారు. మైనార్టీ జపం చేసిన కేసీఆర్ ను కాదని ముస్లింలు కాంగ్రెస్‌కు ఓటేశారన్నారు. పార్లమెంటు నియోజకవర్గ అభివృద్ధికోసం ఎంత దూరమైనా వెళతానన్నారు. కవిత తప్పు చేసి జైలుకు వెళ్లిందనీ, తప్పుచేసినట్లు రుజువైతే రేవంత్ కూడా జైలుకు వెళ్లటం ఖాయమన్నారు. సమావేశంలో జిల్లా అధ్యక్షులు దినేష్ కులచారి పటేల్, అర్బన్ ఎమ్మెల్యే సూర్యనారాయణ గుప్త, పార్టీ సీనియర్ నాయకులు పల్లె గంగారెడ్డి, కార్పొరేటర్లు పంచ రెడ్డి ప్రవళిక, మల్లేష్ యాదవ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ కాలుష్యంతోనే వ్యాధుల విజృంభన



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్):** జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పర్యావరణ దినోత్సవం నగరంలోని దుబ్బా పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ర్యాలీ, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ తుకారం రాథోడ్ హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించి వీధుల మీదుగా తిరుగుతూ పర్యావరణ కాలుష్యం వల్ల కలిగే అనర్థాలపై నినాదాలు చేశారు. మనభూమి మన భవిష్యత్తు, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు లాంటి నినాదాలు చేస్తూ మళ్లీతిరిగి యుపిఎస్సి దుబ్బకు చేరుకొని అవగాహన సదస్సును నిర్వహించారు. పర్యావరణ కాలుష్యంతో అనేక అనర్థాలు, శ్వాసకోశ, ఆస్తమా,బ్రాంకైటీస్, ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్, క్యాన్సర్ లాంటి వ్యాధుల విజృంభన జరుగుచున్నదని వాటి నివారణకు ప్రతిఒక్కరు చెట్లను నాటుతూ ప్లాస్టిక్ వ్యర్థాలను నివారించినప్పుడే స్వచ్ఛమైన గాలి అంది ఆరోగ్యవంతులుగా మారతారు అన్నారు. ఉష్ణోగ్రత పెరగడం వల్ల దోమల విజృంబన జరిగి మలేరియా, డెంగ్యూ, మెదడువాపు, ఫైలేరియా లాంటి వ్యాధులు కూడా ప్రబలె అవకాశం ఎక్కువగా ఉందన్నారు. కావున ఎక్కడికక్కడ నీటి నిల్వలను తొలగిస్తూ దోమల వ్యాప్తిని అరికట్టాలని వ్యక్తిగత జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డిస్టిక్ ఎపిడమాల జస్ట్ డాక్టర్ వెంకటేష్, జిల్లా ఆరోగ్య విద్య బోధకులు ఘన్పూర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ మలేరియా అధికారి సలీం,ఆరోగ్య విస్తరణ అధికారులు వెంకట్ రవి,నాగరాజు, స్వామి శ్రీనివాస్ గంగాధర్, శ్రీధర్ మలేరియా సిబ్బంది ఏఎన్ఎమ్స్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# బండి సంజయ్‌కు అభినందనల వెల్లువ

**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ ):** కరీంనగర్ ఎంపీగా భారీ మెజారిటీతో గెలుపొందిన బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బండి సంజయ్ కుమార్ ను కలిసి అభినందించేందుకు ఈరోజు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు భారీ ఎత్తున తరలివచ్చారు. కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గంతోపాటు రాష్ట్రం నలుమూలల నుండి తరలివచ్చిన నాయకులు, కార్యకర్తలతో ఎంపీ కార్యాలయం సందడిగా మారింది. ఉదయం నుండే జన జాతర మొదలైంది. పొద్దున్నే సంజయ్ నివాసం వద్దకు భారీగా జనం తరలివచ్చారు. అక్కడి నుండి ఎంపీ కార్యాలయానికి వచ్చిన



బండి సంజయ్ ను మధ్యాహ్నం వరకు విరామం లేకుండా ప్రజలు, నాయకులు కలిసి శాలువా కప్పి, పూల బొకేలు అందించి అభినందనలు తెలిపారు. సుదూర ప్రాంతాల నుండి సైతం రాష్ట్ర నాయకులు తరలి వచ్చి సంజయ్ ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు డాక్టర్ శిల్పారెడ్డి, బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు అఫ్సర్ పాషా, జనగాం జిల్లా అధ్యక్షులు దశమంత్ రెడ్డితోపాటు రిటైర్డ్ ఉద్యోగుల సంఘం, ఎల్ఐసీ ఏజెంట్ల సంఘం, యాదవ, గౌడ, మున్నూరుకాపు, దళిత, బీసీ సంఘాల నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి సంజయ్ ను కలిసి అభినందనలు తెలిపారు. సంజయ్ తో కలిసి ఫోటోలు దిగారు. జనం తాకిడితో ఎంపీ కార్యాలయం జాతరను తలపించింది. ఉదయం నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు ఎంపీ కార్యాలయంలోనే ఉన్న బండి సంజయ్ సాయంత్రం హైదరాబాద్ బయలుదేరి వెళ్లారు.

# సైకియాట్రిక్ సొసైటీ మహాసభలో డా.విశాల్ ఆకుల



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్):** ఇండియన్ సైకియాట్రిక్ సొసైటీ దక్షిణ రాష్ట్రంలో మహాసభలు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని కర్నూల్‌లో నిర్వహించారు. నిజామాబాద్ నగరానికి చెందిన ప్రముఖ న్యూరో సైకియాట్రిస్ట్ ప్రొఫెసర్ డాక్టర్ విశాల్ ను సొమటోఫార్మ్ డిజార్డర్ తో బాధ పడుతున్న రోగులకు నూతన వైద్య చికిత్సల గురించి చర్చించడానికి ఆహ్వానించారు. మహాసభలో డా.విశాల్ ప్రసంగిస్తూ సొమటోఫార్మ్ వ్యాధులకు నూతన చికిత్స విదానాలను గురించి చర్చించారు. మానసికవొత్తిడి వల్ల వివిధ రకాల నొప్పుల సమస్యలు రావడాన్ని సొమటోఫార్మ్ డిజార్డర్ అంటారన్నారు. ఈ మహాసభలకు డాక్టర్ మహేశ్ గౌడ్ ప్రదాన వక్తగా, డాక్టర్ కర్రి రామారెడ్డి చైర్ పర్సన్‌గా వ్యవహరించారు.

## క్రికెట్ ఆడుతూ గుండెపోటుతో
# యువకుడు మృతి



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్):** స్నేహితు లతో క్రికెట్ ఆడుతున్న ఆ యువకుడు అకస్మాత్తుగా వచ్చిన గుండె నొప్పితో మృతి చెందిన ఘటన నిజామాబాద్ జిల్లా కేంద్రంలో చోటు చేసుకుంది. బుదవారం నిజామాబాద్ జిల్లా కేంద్రంలో ఇలాంటి దుర్ఘటన చోటు చేసుకుంది. నిజామాబాద్ నగరంలోని గౌతమ్‌నగర్‌కు చెందిన విజయ్(30) క్రికెట్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకులాడు. వివరాల్లోకి వెళ్లితే మృతుడు విజయ్ బుదవారం ఉదయం సరదాగా స్నేహితులతో కలిసి నిజామాబాద్ నగరంలోని వినాయకనగర్‌లో అమ్మ వెంచర్‌లా క్రికెట్ అడడానికి వెళ్ళాడు. అక్కడ క్రికెట్ ఆడుతూ ఒక్కసారిగా కుప్పకూలడంతో స్నేహితులు హుటాహుటిన నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. దీంతో కుటుంబ సభ్యుల్లో తీవ్ర విషాదం నెలకొంది.

# కాంగ్రెస్ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి



**ధర్మారం జూన్ 5 (నినాదం న్యూస్):** కటికెనపల్లిలో ఆదివారం హత్య గురైన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త రేండ్ల నరేష్ కుటుంబాన్ని బుధవారం ప్రభుత్వ విప్ లక్ష్మణ్‌కుమార్‌తో కలిసి ఎమ్మెల్సీ తాడిపర్తి జీవన్ రెడ్డి పరామర్శించారు. ఈసందర్భంగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ హత్యా రాజకీయాన్ని ఎప్పుడు కాంగ్రెస్ పార్టీ అవలంబించదని అన్నారు. వీరి వెంట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి శైలేందర్ రెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు జితేందర్ రెడ్డి, కాడే సూర్యనారాయణ కొత్త నరసింహులు రూపుల నాయక్, పత్తిపాక ఎంపీటీసీ బద్దం అజయ్‌పాల్‌రెడ్డి, బద్దం నరసింహారెడ్డి గంగారెడ్డి ఏదుల్లా అంజయ్య కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కేసుల పరిష్కారానికి కృషి చేయండి

## జిల్లా జడ్జి ఎం.ఆర్ సునీత



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 05 (నినాదం న్యూస్):** జాతీయ లోక్అదా లత్‌లో ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేందుకు పోలీసులు కృషి చేయాల ని జిల్లా ప్రధాన న్యాయ మూర్తి ఎం ఆర్ సునీత తెలిపారు వనపర్తి లోని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ జిల్లా కోర్టు కార్యాలయంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి, జడ్జితో సమావేశాన్ని నిర్వహించారు. జిల్లా జడ్జి మాట్లాడుతూ ఈనెల 8వ తేదీన జాతీయ లోక్అదాలత్‌ను జిల్లాలోని అన్ని కోర్టులలో నిర్వహించనున్నట్టు తెలిపా రు. లోక్అదాలత్‌లో కేసులు రాజీ చేసుకోవడం వల్ల కోర్టు ఫీజులు, సమయం వృథా కావన్నారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల శనివారం 8వ తారీకు రోజున వనపర్తి జిల్లా కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం ఉన్నందున జాతీయ లోకాదళత్ సామరస్య ధోరణితో రాజీ పడదగిన వివిధ కేసులపై న్యాయ స్థానాల చుట్టూ తిరగకుండా కేసుల పరిష్కారం చేసుకోవాలని సూచించారు. రాజీ పడదగిన కేసుల్లో ఇరు వర్గాల వారిని పిలిపించి చిన్న చిన్న కేసులతో జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒకే గ్రామంలో ఉండే వారు ఎప్పుడు కలిసిమెలిసి ఉండాలని కాబట్టి రాజీమార్గం రాజ మార్గం అని వారికి అర్థమయ్యే విధంగా తెలుపాలని జిల్లా పోలీస్‌సిబ్బందికి సూచించారు. అదేవిధంగా న్యాయశాఖ అధికారులతో సమన్వయం ఏర్పరచుకొని విధులు నిర్వహించాలని సూచించారు జాతీయ లోకాదాలత్ సాధ్యమైనం తవరకు ఎక్కువ మొత్తంలో కేసులు రాజీ పడే విధంగా చూడా లన్నారు. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించి రాజీమా ర్గంలో పరిష్కరించుకునేందుకు ముందుకు వెళ్లాలని సూచించారు.

# ఈసిఎస్ సదస్సులో పాల్గొన్న నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి వైద్యురాలు



**నిజామాబాద్ ప్రతినిధి, జూన్ 5 (నినాదం న్యూస్) :** అమెరికాలో నిర్వహించిన ప్రతిష్ఠాత్మకమైన ఈసిఎస్ సమావేశంలో భారత దేశం తరపున నిజామాబాద్ జిల్లా జిజిహెచ్ కు చెందిన వైద్యురాలు ఉమాదేవికి అరుదైన గౌరవం దక్కింది. అమెరికాలో జరిగిన ఈ అరుదైన సమావేశంలో ఏకైక వైద్యురాలు, సీనియర్ రెసిడెంట్ పథాలజీ విభాగం, నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని జిజిహెచ్ కి చెందిన డాక్టర్ ఉమాదేవి ఇటీవల యూఎస్ఏ లో షాన్ ఫ్రాన్సిస్కోలోని కాలిఫోర్నియాలో జరిగిన 245వ ఈసిఎస్ సమావేశంలో భారత దేశం తరపున పాల్గొని ఒక వినూత్న అంశంపై అంతర్జాతీయ నిపుణులతో చర్చించారు. తన పరిశోధనపై రెండు మౌఖిక పత్రాలను సమర్పించారు. ఆమె వీసా దరఖాస్తు, కాన్ఫరెన్స్ రిజిస్ట్రేషన్, ప్రయాణ ఖర్చులు 2 లక్షలను భారత ప్రభుత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ ఆధ్వర్యంలోని సైన్స్ అండ్ ఇంజనీరింగ్ రీసెర్చ్ బోర్డ్ సంస్థ ద్వారా నిధులు సమకూర్చబడ్డాయి. డాక్టర్ ఉమాదేవిని, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రతిమా రాజ్, డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ వీవీ రావు, ఆసుపత్రి అసిస్టెంట్ డైరెక్టర్ సంతోష్,డాక్టర్ ఇమ్రాన్, పథాలజీ విభాగాధిపతి అభినందించి సత్కరించారు. ఆమె భవిష్యత్ లో మరెన్నో విజయాలను సాధించాలని వారు ఆకాంక్షించారు.

# ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా నిర్వహించాలి

## జగిత్యాల జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ భాష



**జగిత్యాల, జూన్ 5 (నినాదం న్యూస్):** ఈ నెల 9 న జరుగనున్న గ్రూప్ 1 ప్రిలిమినరీ పరీక్ష పకడ్బందీగా,కమీషన్ నిబంధనల మేరకు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా అన్నారు. బుధవారం చీఫ్ సూపరింటెండెంట్, ఇన్విజిలేటర్, పరిశీలకులకు సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో 22 కేంద్రాల్లో 7692 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరు కానున్నారని తెలిపారు. పరీక్ష హాలులోకి ఉదయం 9.00 గంటలకు నిశిత పరిశీలన చేస్తూ కేంద్రంలోకి పంపించడం జరుగుతుందని తెలిపారు. ఉదయం 10 గంటలకు మెయిన్ ద్వారం మూసి వేయడం జరుగుతుందని తెలిపారు. అభ్యర్థులను బయోమెట్రిక్ అటెండెన్స్ తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష నిర్వహణకు ఏ ఒక్క పొరపాటుకు తావివ్వకుండా నిర్వహించాలని, ఇన్విజిలేటర్, చీఫ్ సూపరింటెండెంట్, పరిశీలకులు సంయుక్తంగా వారికి కేటాయించిన విధులు తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమీషన్ నియమ నిబంధనల మేరకు నిర్వహించాలని అన్నారు. అభ్యర్థులు చేయదగినవి, చేయకూడనివి అంశాల బ్యానర్లు ప్రతీ కేంద్రంలో ఏర్పాటుచేయాలని అన్నారు. విధులు నిర్వహించే సిబ్బందికి గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. కమీషన్ నిబంధనలో పేర్కొన్న గాడ్జెట్లను కేంద్రంలోకి అనుమతించబోమని తెలిపారు. అభ్యర్థులు ఒక గంట ముందే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలని, వివిధ ప్రాంతాల నుండి వచ్చే అభ్యర్థుల సౌకర్యం కోసం ముందస్తు సమయానికి బస్సులు నడిచేవిదంగా ఏర్పాట్లు ఆర్టీసీ చేస్తుందని, పరీక్ష సమయంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగ కుండా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పరీక్ష కేంద్రాలలో మెడికల్ టీమ్ లు ఏర్పాటు చేయాలని, త్రాగునీరు తదితర సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. నిర్ణీత సమయాల్లో క్వశ్చన్ పేపర్, ఓఎంఆర్. షీట్లు పంపిణీ చేయాలని తెలిపారు. పరీక్ష కేంద్రాలలోనికి ఏ వాహనాలను అనుమతించకూడదని, బయట పార్కింగ్ చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 విధించడం, బందోబస్తు ఏర్పాటుచేయడం జరుగుతుందని తెలిపారు. సెల్ ఫోన్స్, గాడ్జెస్ అనుమతించబోమని తెలిపారు.సమావేశంలో అదనపు ఎస్పీ వినోద్ కుమార్, రీజనల్ కోఆర్డినేటర్ వేణు గోపాల్, కలెక్టరేట్ పర్యవేక్షకులు విశ్వంభర్, తదితరులు పాల్గొన్నారు.

# పెద్దల బీసీజీ టీకాతో టీబీ నిర్మూలన

## జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్



జగిత్యాల, జూన్ 5 (నినాదం న్యూస్): పెద్దల బీసీజీ టీకా తో టీబీ వ్యాధి పూర్తి నిర్మూలన సాధ్యమవుతుందని, బిసిజి టీకాపై అధ్యయనానికి రాష్ట్ర వ్యాప్తంగా 17 జిల్లాలను ఎంపీక చేయగా జగిత్యాల జిల్లా ఎంపికైందని జిల్లా ఉప వైద్యాధికారి శ్రీనివాస్ అన్నారు.జగిత్యాల పద్మనాయక కల్యాణ మండపంలో బుధవారం జిల్లాలోని వైద్యాధికారులు, ఆరోగ్య పర్యవేక్షకులు, ఇతర సిబ్బందికి బీసీజి టీకా పై అవగాహన, శిక్షణ, అధ్యయనం కార్యక్రమాన్ని నిర్వహించారు, జిల్లాలోని అన్ని మండల కేంద్రాల్లో నిబంధన మేరకు గుర్తించిన వారికే బీసీజి టీకా వేయడం జరుగుతుందని ప్రతి మండలంలో ఇంటింటి సర్వే నిర్వహించి బీసీజీ టికా లబ్దిదారులను గుర్తిస్తామన్నారు. జిల్లాస్థాయిలో శిక్షణ అనంతరం మండల స్థాయిలో వైద్య సిబ్బందికి శిక్షణ కార్యక్రమం ఉంటాయని ఆయన పేర్కొన్నారు. బీసీజీ టీకా ఉపయోగాలు, నిర్వహణ తదితర అంశాలపై ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు డాక్టర్లు విష్ణు, ఆదిత్య, అతుల్ నగిమే ప్రోగ్రాం అధికారులు డాక్టర్లు సమీయొద్దీన్, ఆకుల శ్రీనివాస్,ఎమ్. జైపాల్ రెడ్డి, జిల్లాలోని వైద్యాధికారులు, ఎం ఎల్ హెచ్ పి లు, సూపర్ వైజర్స్, సిబ్బంది తదితరులున్నారు.

# డాక్టర్ మల్లు రవికి ప్రత్యేక శుభాకాంక్షలు



**వనపర్తి జిల్లా ప్రతినిధి జూన్ 05 (నినాదం న్యూస్)** పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ మల్లురవి భారీ మెజార్టీతో గెలుపొందడం పట్ల టిపిసిసి వనపర్తి సోషల్ మీడియా కన్వీనర్ వెంకటేష్ ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు వనపర్తి నియోజకవర్గంలో నాగర్ కర్నూల్ పార్లమెంట్ డాక్టర్ మల్లు రవి ఎంపీ ఎన్నికల్లో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకున్ని గెలిపించడం జరిగిందని వనపర్తి నియోజకవర్గం ప్రజలకు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్తకు అందరికీ హృదయపూర్వక అభినందనలు తెలిపారు. డాక్టర్ మల్లురవి గెలుపు కోసం మన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి వనపర్తి నియోజకవర్గంలో ఎంపీ ఎన్నికలను ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందన్నారు గుడ్ మార్నింగ్ వనపర్తి అనే పేరుతో ఉదయం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు వనపర్తి పట్టణంలో ఉండే మున్సిపల్ పరిధిలో వార్డులు గాని మండలాలు గాని గ్రామాలు గాని పాదయాత్ర చేసుకుంటూ ప్రజల సమస్యలను తెలుసుకోవడం జరిగింది కాంగ్రెస్ ప్రభుత్వం పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లడంలో ఎమ్మెల్యే సక్సెస్ కావడం జరిగింది ప్రజలకు ఏ సమస్య వచ్చినా మీ ఇంటి పెద్ద కొడుకు లాగా పనిచేస్తానని ప్రజలకు భరోసా ఇవ్వడం ప్రభుత్వ పథకాలను ప్రజలకు అందేవిధంగా నేను దగ్గరండి చేస్తానని ప్రజలకు చెప్పడం అట్లాప్రజల్లో చైతన్యం తీసుకురావడం జరిగిందన్నారు వనపర్తి నియోజకవర్గంలో ప్రజలకు అన్ని వర్గాలకు మేలు జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యపడు తుందని డాక్టర్ మల్లు రవి భారీమెజార్టీతో గెలిపించాలని ఎమ్మెల్యే పాదయాత్ర చేసి భారీ మెజార్టీ తో గెలిపించుకో వడం మనందరి సహకారం పట్ల అభివృద్ధి సాధించుకోవచ్చు అన్నారు. గత ప్రభుత్వం వనపర్తి నియోజకవర్గం ప్రజలకు సిసి రోడ్లు గాని అండర్ డ్రైనేజ్ కానీ ఎలక్ట్రిక్ స్తంభాలు పెన్షన్లు కొత్త రేషన్ కార్డులు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గత ప్రభుత్వం చేయ లేక పోయిందన్నారు వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి గత ప్రభుత్వం చేయని పథకాలన్నీ ప్రజల్లోకి తీసుకువెళ్లి రేపు మేము గెలిస్తే మీకు ఈ పథకాలు అమలు చేస్తామని గట్టిగా భరోసా ఇవ్వడం జరి గింది. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి డాక్టర్ మల్లు రవినీ గెలిపించుకోవడానికి వనపర్తి ఎమ్మెల్యే మెగారెడ్డి ఛాలెంజ్గా తీసుకొని అన్ని వర్గాల నాయకులను కార్యకర్తలను కాంగ్రెస్ పార్టీ అభిమానులు అందరిని కలుపుకొని పోయి విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించాలని ఎమ్మెల్యే మెగారెడ్డి నాయకత్వంలో రేపు వచ్చే ఎన్నికల్లో జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచులు మున్సిపల్ కౌన్సి లర్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులనే గెలిపించు కుంటే వనపర్తి అన్నివిధాలుగా అభివృద్ధి పదంలో తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఎన్ని ఇబ్బందులు పెట్టినా ఎమ్మెల్యే ఎక్కడ తగ్గకుండా మల్లు రవినీ భారీ మెజారిటీతో గెలిపించుకోవాలని వనపర్తి నియో జకవర్గంలో 40డిగ్రీల ఎండలో కూడా లెక్కచేయ కుండా పాదయా త్ర చేసి మల్లు రవినీ భారీ మెజార్టీతో గెలిపించు కోవడం మనకు వనపర్తికి ఎమ్మెల్యేగా మెగారెడ్డి ఉన్నందుకు ఎం తో గర్వపడుతు న్నట్లు తెలిపారు. నిజాయితీగా పనిచేసే నాయకు డు ఎప్పుడు ప్రజల గుండెల్లో ఉంటాడు అలాంటి నాయకుడు వనపర్తి ఎమ్మెల్యే డైనమిక్ లీడర్ తూడి మెగారెడ్డి. ప్రజలకు కార్య కర్తలకు ఏ సమస్య వచ్చినా మీకు నేనున్నానంటూ ధైర్యం ఇచ్చే ఒకే ఒక్క నాయకుడు మేఘారెడ్డి అలాంటి నాయకుడు కాంగ్రెస్ పార్టీ మేఘారెడ్డి నాయకత్వంలో పనిచేయడం ఎంతో గర్వంగా ఉందని అన్నారు.

# బండికి వ్యాన్ ఓనర్ అసోసియేషన్ శుభాకాంక్షలు



**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ ):** ఈరోజు కరీంనగర్ ఎంపీగా రెండోసారి భారీ మెజార్టీతో గెలిచిన బండి సంజయ్ కుమార్ కీ బండి మల్లన్న యాదవ్ ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపిన కరీంనగర్ జిల్లా వ్యాన్ ఓనర్ అసోసియేషన్ సభ్యులు ఇట్టి కార్యక్రమం లో బండారుపల్లి సంపత్ శివ, సది రాజు,భద్రాద్రి తిరుపతి,తాండ్ర శివ సాయి, డ్రైవర్ సది పాల్గొన్నారు.

# ప్రతిఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించాలి..

- పెద్దఎత్తున మొక్కలు నాటాలి
- చెట్లను కాపాడుకుంటేనే మానవాళికి ప్రయోజనం
- ప్రతి ఇంటా ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు నిర్మించుకోవాలి..
- కిచెన్‌గార్డెన్లు ఏర్పాటు చేసుకోవాలి
- చామనపల్లిలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం
- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి





**కరీంనగర్, జూన్5(నినాదం న్యూస్):** ప్రతి ఒక్కరూ పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలని, తద్వారా మానవాళికి ఎంతో ప్రయోజనం కలుగుతుందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి పేర్కొన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కరీంనగర్ రూరల్ మండలం చామనపల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి హాజరై మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరూ పెద్ద ఎత్తున మొక్కల పెంపకం చేపట్టాలని సూచించారు. మహిళా సంఘాలు తలు చుకుంటే ఏ పనైనా సాధ్యమవుతుందని పేర్కొ న్నారు. పర్యావరణం దెబ్బతినకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎన్నో సంవత్సరాలుగా పెంచిన చెట్లను ఇష్టం వచ్చినట్లు నరికి వేయవద్దని, చిన్నపిల్లలను పెంచినట్లు వాటిని చూసుకోవాలని పేర్కొన్నారు. పొలాల్లో వరి కొయ్యలను కాల్చి వేయవద్దని, ఇలా చేస్తే చెట్లు దెబ్బతింటాయని తెలిపారు. చెట్లతోనే మానవాళికి ఎంతో ప్రయో జనం చేకూరుతున్నదని చెప్పారు. ప్రతి ఇంట్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలని, కూరగా యల సాగుపై దృష్టి సారించాలని సూచించారు. అలాగే ఇంకుడు గుంతలు, మరుగు దొడ్లు నిర్మించుకోవాలని, పచ్చదనం పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. ఎక్కడపడితే అక్కడ గ్రామాల్లో చెత్తను పడేయవద్దని సూచించారు. పర్యావరణ పరిరక్షణ కోసం ఉపాధి హామీ పథకం ద్వారా అనేక పనులు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. కుక్కలు, కోతుల పట్ల దయ చూపాలని, వాటికి తగిన ఆహారం అందించాలని సూచించారు. ప్రజలందరం కలిసి పర్యావరణాన్ని కాపాడుకుందామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మాట్లాడుతూ పర్యావ రణ పరిరక్షణతోనే మానవాళికి ఎంతో లాభం చేకూరుతుందని పేర్కొన్నారు. ప్రతి ఇంటి నుంచే పర్యావరణ పరిరక్షణకు శ్రీకారం చుట్టాలని, అలాగే పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గ్రామాల్లో విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని పేర్కొన్నారు. ఉపాధి పనులను కూలీలు ఉపయోగించు కోవాలని సూచించారు. సమావేశంలో డీఆర్డిఓ శ్రీధర్, డీపీఓ రవీందర్, ఎంపీపీ తిప్పర్తి లక్ష్మయ్య, యూనిసెఫ్ జిల్లా కోఆర్డినేటర్ కిషన్ స్వామి, ఎంపీడీవో సంజీవరావు, ఎంపీఓ జగన్మోహన్ రెడ్డి, ఈజీఎస్ ఏపీవో శోభారాణి, ఉపాధి హామీ కూలీలు, తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ పార్లమెంటు
# రికార్డ్ బ్రేక్ చేసిన బండి సంజయ్
### సంజయ్ గెలుపుతో సంబరాలు జరిపిన బీజేపీ నేత మట్ట పవన్ రెడ్డి



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్):** ఇల్లందకుంట మండల కేంద్రంలోని కనగర్తి గ్రామంలో బండి సంజయ్ కుమార్ భారీ మెజార్టీ సాధించి రెండోసారి గెలుపొందడంతో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఈ సందర్భంగా యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి మాట్లాడుతూ కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో ఇప్పటి వరకు గెలిచిన వారిలో అత్యధిక ఓట్లతో గెలిచిన ఎంపీగా బండి సంజయ్ రికార్డు నమోదు చేసుకున్నారు. ఇంతకు ముందు ఇక్కడ భారాస (అప్పటి తెరాస) నుంచి 2014లో బోయినపల్లి వినోద్ కుమార్ 2,05,077 ఓట్ల మెజారిటీతో గెలు పొందారు. అంతకు ముందు 2006లో జరిగిన ఉప ఎన్నికలో కేసీఆర్ 2,01,077 ఓట్ల ఆధిక్యతను అందుకున్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థలో కార్పొరేటర్ తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించి సంజయ్ అన్న రెండోసారి పార్లమెంటులో అడుగుపెట్టడాన్ని ఒక భారతీయ జనతా పార్టీ నికార్సైన కార్యకర్తగా గర్విస్తున్నాం అని తెలిపారు. సంజయ్ అన్నకి మా కనగర్తి గ్రామం నుండి మంచి మెజార్టీ ఇచ్చిన ప్రజలందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.అనంతరం బాణసంచా కాల్చి,డప్పు చప్పుళ్ళతో గ్రామం మొత్తం తిరిగి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ యువ నాయకులు మట్ట పవన్ రెడ్డి,బాల్ రెడ్డి,బండి రాజు,రామంచా సంపత్,దురిషెట్ట్ ఓంకార్,ఈరబోయిన సతీశ్,మట్ట సుధాకర్ రెడ్డి,దేవునూరి కిరణ్, వట్టెపల్లి శరత్ చంద్ర, కంచం రాజయ్య,బండి ఐలయ్య,భాస్కర్, పోలూ సంపత్,సప్పిడి సతీశ్, జీడి మహేందర్, వేముల అశోక్,రాజు తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధతో ప్రైవేట్ ఉద్యోగి ఆత్మహత్య



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) :** జమ్మికుంట మండలం వెంకటేశ్వర్ల పల్లి గ్రామానికి చెందిన పోల్సాని కార్తీక్ (26) అనే ప్రైవేట్ అప్పుల బాధ భరించలేక ఆత్మహత్య చేసుకున్నట్లు మృతుడి తండ్రి బాపు రావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ వరగంటి రవి ఒక ప్రకటనలో తెలిపారు. జమ్మికుంట పట్టణ సిఐ మృతుడి తండ్రి తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాదులోని టెక్ మహీంద్రా కంపెనీలో ఉద్యోగం చేస్తున్న కార్తీక్ మంగళవారం అప్పుల బాధతో ఆత్మహత్య చేసుకున్నాడని తెలిపారు. ఆదివారం రోజున కుటుంబ సభ్యులతో కలిసి తిరుపతికి వెళుతున్నాము నువ్వు కూడా రమ్మని కార్తీక్ ను కోరగా తనకు సెలవు దొరకడం లేదని మీరు వెళ్లి రండి అని తెలుపగా మా కూతురు అల్లుడుతో కలిసి మేము తిరుపతికి వెళ్ళామని మేము వెళ్లిన తర్వాత కార్తీక్ ఫోన్ చేసి నాకు అర్జెంటుగా 50వేల రూపాయలు కావాలని అడిగినట్లు తెలిపారు. నేను తిరుపతిలో ఉన్నాను వచ్చిన తర్వాత ఇస్తానని తెలిపినట్లుగా మృతుడి తండ్రి తెలిపారు. కానీ బుధవారం ఉదయం 5:30 గంటలకు పోల్సాని సాగర్ రావు అనునతడు ఫోన్ చేసి రాత్రి ఏదో పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకుని ఉన్నాడని తెలిపినట్లు బాబురావు తెలిపారు. మేము ఇంటికి వచ్చిన తర్వాత మా అల్లుడు నా కొడుకు కార్తీక్ ఫోన్ చెక్ చేయగా అప్పుడు బాగా ఉన్నందున అప్పులు పరిస్థితిలో జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నాడని వారు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ తెలిపారు.

# కోర్టు ఆవరణలో మొక్కలు నాటిన జడ్జి పద్మ సాయిశ్రీ



**జమ్మికుంట, జూన్5 (నినాదం న్యూస్) :** ప్రపంచ పర్యావరణ దినోత్సవ సందర్భంగా హుజురాబాద్ కోర్టు ఆధ్వర్యంలో అడిషనల్ జూనియర్ జడ్జి పద్మసాయిశ్రీ బార్ అసోసియేషన్ అధ్యక్షుడు గోస్కుల శ్రీనివాస్‌తో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ విరివిరిగా మొక్కలు నాటాలని సూచించారు. వారు నాటిన మొక్కలకు ట్రీగార్డ్స్ ఏర్పాటు చేసి వాటిని సంరక్షించడానికి ప్రతిరోజు నీరుపోసే విధంగా ఏర్పాటు చేశారు. మొక్కలు నాటడం వల్ల రాష్ట్ర వాతావరణ సమతుల్యత కాపాడిన వారవతారని ఈ సందర్భంగా తెలిపారు. ఈ వర్షాకాలంలో ప్రతిఒక్కరూ స్వచ్ఛందంగా ఒక్కొక్కరు 5 మొక్కలు నాటితే అవి పెరిగి స్వచ్ఛమైన గాలిని అందిస్తాయని ప్రతిఒక్కరు తప్పకుండా మొక్కలు నాటే బాధ్యత తీసుకోవాలని. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి మట్టెల తిరుపతి డిజిపి కేతిరి శ్రీనివాస్ రెడ్డి బార్ అసోసియేషన్ సభ్యులు పి లింగారెడ్డి ఎం మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తులకు ఆహ్వానం
### జమ్మికుంట ఎంపీడీవో భీమేష్...



**జమ్మికుంట జూన్ 5బీ(నినాదం న్యూస్):** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం కింద 2024-2025 సంవత్స రంలో పండ్లతోటల పెంపకానికి అర్హులైన రైతులు దరఖాస్తులు చేసుకోవాలని జమ్మికుంట మండల ఎంపీడీవో కే భీమేష్ ఓ ప్రకటనలో తెలిపారు.దరఖాస్తు చేసుకోవడానికి అర్హులు ఎస్సీ, ఎస్టీ, చిన్న సన్నకారు రైతులు,5 ఎకరాలలోపు ఉన్న పట్టాదారులు , (మొత్తం కుటుంబ సభ్యులది కలిపి)ఉపాధి జాబ్‌కార్డు కలిగిన వారు, బోరుబావి కలిగి ఎలక్ట్రిసిటీ ఉన్నవారు అర్హులన్నారు.

**దరఖాస్తు చేసుకోవడానికి..**

రైతు దరఖాస్తు పత్రం, పట్టా పాస్బుక్ జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్,ఉపాధి జాబ్ కార్డ్ జిరాక్స్, పాన్ కార్డు జిరాక్స్,పాస్పోర్ట్ సైజు ఫోటోలు3, గ్రామపంచాయతీ తీర్మానం,మీ గ్రామ పంచాయతీ సెక్రెటరీ లేదా ఏఈఓ,లేదా ఏపీఓ ఈజీఎస్‌కి సమర్పించాలనీ తెలిపారు.ఈ పండ్ల తోటలు పెంచాలి. మామిడి,జామ,నిమ్మ, దానిమ్మ,సీతాఫలం, మునగ,కొబ్బరి (గట్ల వెంబడి మాత్రమే),డ్రాగన్ ఫ్రూట్, (కేవలం అర్ధ ఎకరా మాత్రమే)సపోటా, ఆయిల్ ఫామ్,బత్తాయి, అల్లనేరేడు వంటి పండ్ల తోతలను పెంచుకోవాలని తెలిపారు. పండ్లతోటలు పెంచుకోవడానికి గుంతలు తీయుటకి మొక్కలు నాటడానికి మొక్కకు ఊత కర్ర కట్టడానికి మొక్క కొనుగోలుకు ఎరువులు వేయడానికి నెలనెలా పర్యవేక్షణ చేయుటకు ఇలా 1-3 సంవత్సరాల వరకు యజమాన్యం డబ్బులు 100% ఉపాధి హామీ పథకం నుండి ఇస్తారనీ, ఉద్యానవన శాఖ ద్వారా మైక్రో ఇరిగేషన్ ఉంటుందనీ ఆయన పేర్కొన్నారు.

# అనారోగ్యంతో డిగ్రీ కళాశాల అధ్యాపకుడి మృతి



**జమ్మికుంట,జూన్ 5 ( నినాదం న్యూస్):** విద్యార్థులకు విద్యా బోధనే వృత్తిగా భావించి గత 10 సంవత్సరాలుగా హుజురా బాద్ పట్టణంలోని వివిధ ప్రవేటు పాఠశాలలో, జూనియర్ కళాశాలలో, డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకునిగా పనిచేస్తున్న గాజుల రఘు గత రెండు నెలల క్రితం అనారోగ్యం బారిన పడి హైదరాబాదులోని బసవతారకం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మరణించాడు... రఘుకు భార్య, రెండు సంవత్సరముల కొడుకు, ఒక సంవత్సరం కూతురు ఉన్నారు. ప్రస్తుతం సింగపూర్ లోని వీ .ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాలలో ఆంగ్ల అధ్యాపకుడిగా పనిచేస్తున్న రఘు మృతి పట్ల మాజీ ఎమ్మెల్యే సతీష్ బాబు,వి. ఎస్ .ఆర్. డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: వి. వి.ఎన్. హనుమకుమార్ అధ్యాపకులు రఘు కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# పిచ్చికుక్క దాడిలో పలువురికి గాయాలు



**వెల్గటూర్, జూన్05(నినాదం న్యూస్):** వెల్గటూర్ పట్టణ కేంద్రంలో పిచ్చి కుక్క స్వైర విహారం చేస్తోంది.వెల్గటూర్ గ్రామంలో రాష్ట్ర రహదారి గుండా మంగళవారం సాయంత్రం నుండి బుధవారం మధ్యాహ్నం వరకు సుమారు పది మందికి పైగా కుక్క కాటుకు గురయ్యారు.ముఖ్యంగా దుబ్బల వాడ,కోటిలింగాల కమాన్ పరిసర ప్రాంతాల్లో బాటసారులపై పిచ్చి కుక్క ఇష్టారీతిగా దాడి చేసి గాయపరుస్తోంది.పిచ్చి కుక్క దాడితో ఆ పరిసరప్రాంత ప్రజలు హడలెత్తిపోతున్నారు.చిన్నారులు,పిల్లలను బయటకు పంపించాలంటేనే తల్లిదండ్రులు జంకుతున్నారు.గత రెండు రోజులుగా కుక్క కాటుకు గురై ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చికిత్స పొందుతున్న బాధితుల సంఖ్య అంతకంతకూ పెరిగిపోతోంది.అధికారులు స్పందించి కుక్కల బెడద నుండి రక్షించాలని ప్రజలు కోరుతున్నారు.

# నీట్‌లో మెరిసిన పేదింటి విద్యా కుసుమం
### చదువుకు పేదరికం అడ్డు కాదు, షేక్ ఉమ్రా.



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్):** జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని ఆబాది జమ్మికుంట గ్రామానికి చెందిన హెూంగార్డు షేక్ గౌస్ కూతురు షేక్ ఉమ్రా నిన్న ప్రకటించిన నీట్ ఫలితాలలో 561 మార్కులు సాధించింది. ఆబాది జమ్మికుంట లోని నిరుపేద కుటుంబానికి చెందిన షేక్ గౌస్ సాజిదా సుల్తానా లకు ముగ్గురు పిల్లలు. చిన్నప్పటినుండి చదువులో విశేష ప్రతిభ ఉండడంతో తల్లిదండ్రులు పేదరికం సైతం లెక్కచేయకుండా ఉన్నత చదువులు చదివించారు. పెద్ద కూతురు షేక్ హజ్రా నీట్ లో అత్యుత్తమ ర్యాంకు సాధించి ప్రస్తుతం ఎంబిబిఎస్ ఫైనల్ ఇయర్ కాకతీయ మెడికల్ కాలేజీలో చదువుతుంది. అక్కను ఆదర్శంగా తీసుకొని తాను కూడా డాక్టర్ కావాలన్నా ఉద్దేశంతో కష్టపడి చదివి షేక్ ఉమ్రా నీట్ పరీక్షా ఫలితాలలో 561 మార్కులు సాధించింది. పోలీస్ హెూమ్ గార్డ్ గా విధులు నిర్వహిస్తూ చాలీచాలని జీతంతో ఇబ్బంది పడుతున్న పిల్లలను ఉన్నతంగా చదివించాలన్న ఉద్దేశంతో పేదరికాన్ని సైతం లెక్కచేయకుండా చదివించడంతో ఆ కూతుళ్లు తల్లిదండ్రుల కలలను సహకారం చేశారు. పోలీస్ ఉన్నత అధికారులు గౌస్ కుటుంబ సభ్యులను, అత్యుత్తమ ర్యాంకు సాధించిన షేక్ ఉమ్రా ను ఘనంగా సన్మానించారు.

## బండి గెలుపుతో బీసీ సంఘాల్లో
# నూతన ఉత్తేజం: ఎన్నం ప్రకాష్



**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ ):** నిన్న విడుదలైన ఫలితాలలో కరీంనగర్ పార్లమెంట్ బీసీ సామాజిక వర్గానికి చెందిన, బీజేపీ అభ్యర్థి బండి సంజయ్ కుమార్ గెలుపుతో బీసీ సంక్షేమ సంఘంలో ఆనందాలు వెల్లువెత్తాయి. బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ఆధ్వర్యంలో పలువురు బీసీ నేతలు నేడు బండి సంజయ్‌ని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మొన్న జరిగిన ఎన్నికల్లో కరీంనగర్ పార్లమెంటు స్థానాన్ని అన్నిరాజకీయ పార్టీలు బీసీలకు టికెట్లు కేటాయించాలని పలుమార్లువినతి పత్రాలు అందజేసి డిమాండ్ చేసిన విషయం తెలిసిందే. కేవలం బీజేపీ పార్టీ మాత్రమే బీసీ అభ్యర్థికి సీటు కేటాయించింది.దాంతో బీసీ సంక్షేమ సంఘంఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ నేతృత్వంలో కరీంనగర్ పార్లమెంటు పరిధిలోని కులసంఘాలు, బీసీ సంఘాలను పార్టీలకతీతంగా ఏకమై బీసీ అభ్యర్థి సంజయన్నను భారీమెజరిటీతో గెలిపించు కోవాలని పార్ల మెంట్ పరిధి వ్యాప్తంగా శ్రమించి, బీసీ అభ్యర్థి బండి విజయంతో బీసీ సంఘా లలో, బీసీ నాయ కులకు కొత్త ఉత్సాహాన్ని ఇచ్చింది. అంతేకాకుండా బీజేపీ పార్టీ తెలంగాణ రాష్ట్రంలో కరీంనగర్ తో పాటు ముగ్గురు బీసీ అభ్యర్థులు గెలవడం చాలా సంతోషకరమని ఎన్నం ప్రకాష్ తెలిపారు. కరీంనగర్ పార్లమెంటులో బీసీ అభ్యర్థిగా రెండోసారి భారీ మెజరిటీతో గెలిచిన సంజయ్‌కి కేంద్ర మంత్రివర్గంలో సముచిత స్థానం కల్పించాలని పలు బీసీ సంఘాలు కోరుచు న్నాయి. రాష్ట్రం నుండి గెలిచిన బీసీ పార్లమెంట్ అభ్యర్థులు బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించే విధంగా, కేంద్రంలో బీసీలకు ప్రత్యేక మంత్రత్వశాఖ ఏర్పాటుకు కృషి చేయాలని, జనాభా లెక్కల ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరుపాలని సంజయ్‌ని కలిసిన బీసీ సంఘాలు కోరాయి.

## బండి సంజయ్‌కి బీసీ సంఘం
# నాయకుల శుభాకాంక్షలు



**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ ):** కరీంనగర్ పార్లమెంటు సభ్యుడిగా ఎన్నికైన బండి సంజయ్ గారికి బీసీ సంక్షేమ సంఘం నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం కరీంనగర్ లోని బీజేపీ పార్టీ కార్యాలయంలో బీసీ సంక్షేమ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో 2024 పార్లమెంట్ ఎన్నికల్లో అఖండ విజయం సాధించిన సంజయ్ గారిని శాలువా కప్పి తిరుమల వేంకటేశ్వర స్వామి ప్రసాదం ఇచ్చి అభినందనలు తెలియచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో బీసీ కులగణన చేపట్టేందుకు కృషి చేయాలని కోరారు. అలాగే చట్ట సభల్లో జనాభా దామాషా ప్రకారం బీసీలకు రిజర్వేషన్ల ఏర్పాటుకు మద్దతు ఇవ్వాలని కోరారు. ఎంపీ సంజయ్ గారు సానుకూలంగా స్పందిస్తూ పై విషయాలను బీజేపీ అధిష్టానం దృష్టికి తీసుకు వెళతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ ,జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్ , జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు రాచమల్ల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి ,యువజన సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మాదాసు సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

# వొడితల ప్రణవ్‌ను విమర్శించే స్థాయి టిఆర్ఎస్ నాయకులకు లేదు

- స్వచ్ఛమైన రాజకీయాలకు నిలయం వొడితల కుటుంబం
- కోవర్ట్ రాజకీయాలతోనే పార్టీకి నష్టం
- తెలంగాణ ఉద్యమ నాయకులు అన్నం ప్రవీణ్



**జమ్మికుంట, జూన్ 5 (నినాదం న్యూస్) :** హుజురాబాద్ నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ నియోజకవర్గంలోని కార్యకర్తలను నాయకులను సమన్వయ పరుస్తూ పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి గెలుపు కొరకు సాయి శక్తుల కష్టపడి పని చేశారని తెలంగాణ ఉద్యమ నాయకులు కాంగ్రెస్ పార్టీ నేత అన్నం ప్రవీణ్ ఒక ప్రకటన లో తెలిపారు. బుధవారం ఆయన మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుండి ఇప్పటివరకు నియోజకవర్గంలో జరుగుతున్న పరిమాణాలను చక్కదిద్దుతూ పార్టీని పటిష్టం చేస్తూ కార్యకర్తలను నాయకులను ఏకతాటిపై నిలిపేందుకు అహర్నిశలు కృషి చేస్తూ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు కష్టపడి పనిచేసిన గొప్ప యువ నాయకుడు ప్రణవ్ బాబు అని ఆయన అన్నారు. శత్రువును సైతం క్షమించే మంచి గుణం ఉన్న ప్రణవ్ అందరూ తనవాళ్లే అని నమ్మితాను మోసపోయాడు తప్ప ఎవరిని మోసం చేసే వ్యక్తి ప్రణవ్ కాదని ప్రవీణ్ అన్నారు. అసెంబ్లీ ఎన్నికల తర్వాత పార్టీలో జరుగుతున్న అంతర్గత పరిమాణాలను చక్కదిద్దుతూ ఎంపీ అభ్యర్థి గెలుపు కొరకు అలుపెరుగని పోరాటంచేస్తూ నియోజకవర్గంలో ద్వితీయస్థానంలో కాంగ్రెస్ పార్టీని నిలబెట్టిన ఘనత ప్రణవ్ కే దక్కుతుందని ఆయన అన్నారు. మొన్నటివరకు రాష్ట్రంలో అధికారంలో ఉండి ప్రస్తుతం హుజురాబాద్ నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి ఎమ్మెల్యేగా గెలిచినప్పటి నుండి అంతా తానై నడిపిస్తున్న ఎమ్మెల్యేకు ప్రణవును విమర్శించే స్థాయి లేదని ఆయన అన్నారు. కలుపుకొని రాజకీయం చేయడం ప్రణవ్ కు అలవాటు భయపెట్టి రాజకీయాలు చేయడం కౌశిక్ రెడ్డికి అలవాటని రాబోయేరోజుల్లో కూడా ప్రజలు టిఆర్ఎస్ పార్టీకి మరింత గట్టి బుద్ధి చెబుతారని ఇప్పటికైనా మేల్కొని హుందాగా నడుచుకోవడం నేర్చుకోవాలని ఆయన ఎద్దేవా చేశారు. పార్టీలోని కోవర్టుల వల్ల కొంత మెజార్టీ తగ్గినప్పటికీ రాబోయే రోజుల్లో అన్ని చక్కదిద్దుకొని హుజురాబాద్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమని ఆయన తెలిపారు. ప్రణవ్ బాబు పై సోషల్ మీడియా వేదికగా అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని ఇకపై మేము కూడా గట్టిగానే సమాధానం చెబుతామని ఆయన అన్నారు.

## తాటి చెట్టు నుండి పడి
# గీతా కార్మికుడికి గాయాలు



**జమ్మికుంట,జూన్ 5(నినాదం న్యూస్):** జమ్మికుంట మండలం లోని మడిపల్లి గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఉల్లాల చిన్న ఐలయ్య తాటి చెట్టు నుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు. తోటి గీతా కార్మికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కుల వృత్తిలో భాగంగా బుధవారం కల్లు గీయడానికి తాటి చెట్టు ఎక్కుతుండగా ప్రమాదవశాత్తుకాలు జారి కింద పడ్డాడు. ప్రమాదాన్ని గమనించిన తోటి గీతా కార్మికులు స్పందించి వెంటనే హుట హుటిన జమ్మికుంట లోని ఒక ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. కుడికాలు తొంటి ఎముక విరిగి,తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. రేక్కాడితే గాని డొక్కనిండని నిరుపేద బాధిత గీత కార్మిక కుటుంబాన్ని ప్రభుత్వపరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకులు, గీతా కార్మికులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# అవని

## ఈ నీరు అమృతం కన్నా ఎక్కువ.. ఖాళీ కడుపుతే తాగితే ఆ సమస్యలన్నీ ఖతం



మెంతుల్లో ఎన్నో ఔషధ గుణాలు దాగున్నాయి. వాస్తవానికి మెంతులను వంటకే కాదు ఔషధంగా కూడా ప్రాచీన కాలం నుంచి ఉపయోగిస్తున్నారు. మెంతులు చేదుగా ఉన్నా ఆరోగ్యానికి చాలా మంచిది.మెంతుల్లో వివిధ రకాల పోషకాలు, ఖనిజాలను కలిగి ఉంటాయి. మెంతి గింజలను నీటిలో నానబెట్టి తాగడం వల్ల అనేక రకాల ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. కావున ప్రజలు ఏ సమస్యలు ఉన్నప్పుడు తాగాలి..? ఎప్పుడు తాగాలి అనే వివరాలను తెలుసుకోవాలని సూచిస్తున్నారు.మెంతులను నానబెట్టి ఆ నీటిని ఉదయాన్నే తాగితే అనేక రకాల అనారోగ్యాలు నయమవుతాయంటున్నారు ఆరోగ్య నిపుణులు.. ఇది అజీర్ణం, ఉబ్బరం, మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను తగ్గిస్తుంది. ఇంకా మెంతి నీరు ఆకలిని తగ్గిస్తుంది. జీవక్రియను పెంచుతుంది.. కొవ్వు నిల్వను తగ్గిస్తుంది. చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తుంది.. మొత్తం గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. అయితే.. ఉదయాన్నే తాగితే చాలా మంచిదని వైద్య నిపుణులు పేర్కొంటున్నారు.ఖాళీ కడుపుతో మెంతి నీరు త్రాగడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించవచ్చు.. ఇంకా బరువు తగ్గడంలో కూడా సహాయపడుతుంది. తాగిన తర్వాత కడుపు నిండినట్లు అనిపించడం వల్ల ఎక్కువ ఆహారం తినలేరు. అలాగే అధిక కేలరీల తీసుకోవడం తగ్గించడం ద్వారా బరువు నిర్వహణలో సహాయపడుతుంది.మెంతి నీరు వీటన్నింటితో పాటు రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. వాపును తగ్గిస్తుంది. ఇన్‌ఫెక్షన్‌ల బారిన పడకుండా శరీరాన్ని రక్షిస్తుంది. ఇది పీరియడ్స్ నొప్పిని కూడా తగ్గిస్తుంది. ఇంకా రుతు తిమ్మిరి, ఉబ్బరం వంటి లక్షణాలను తగ్గించడంలో ప్రయోజనకరమైన లక్షణాలను కలిగి ఉంది.అలాగే మెంతులను నానబెట్టి తలకు పట్టించడం వల్ల కూడా జుట్టు ఆరోగ్యానికి మంచిదని నిపుణులు చెబుతున్నారు. ఇలా చేయడం ద్వారా చుండ్రు సమస్యకు కూడా చెక్ పెట్టవచ్చు..

# మీరు కూడా సన్‌స్క్రీన్ వాడుతున్నారా?



మీరు కూడా సన్‌స్క్రీన్ వాడుతున్నారా?దేశంలోని అనేక ప్రాంతాల్లో తీవ్రమైన వేడి కొనసాగింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు తమ ఇళ్ల నుండి బయటకు రావడానికి కూడా భయపడుతున్నారు. మండుతున్న ఎండలు, వేడిమితో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు.ఇప్పుడు అలాంటి పరిస్థితిలో పనికి వెళ్లాల్సిన వ్యక్తులు బయటకు వెళ్లినప్పుడు సన్‌స్క్రీన్ రాసుకుంటే చర్మ సంరక్షణగా పనిచేస్తుంది. ఇది కాకుండా, సన్‌స్క్రీన్ మీ చర్మాన్ని చర్మ క్యాన్సర్, సన్‌బర్న్, అకాల వృద్ధాప్యం నుండి రక్షించడంలో సహాయపడుతుంది. అయితే, ఇది మరింత

### అయితే ఈ జాగ్రత్తలు తప్పనిసరి!

ప్రభావవంతంగా ఉండాలంటే మీరు మంచి రక్షణను పొందేందుకు సన్‌స్క్రీన్ ని సరైన విధంగా అప్లై చేసుకోవాల్సి ఉంటుంది. అమెరికన్ సొసైటీ ఆఫ్ డెర్మటాలజీ సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడానికి సరైన మార్గాన్ని చెప్పింది. ఇది మీరు కూడా తెలుసుకోవాలి.అమెరికన్ సొసైటీ ఆఫ్ డెర్మటాలజీ ఎల్లప్పుడూ %యాఖీ% 30 లేదా అంతకంటే ఎక్కువ ఉన్న సన్‌స్క్రీన్‌ని ఎంచుకోవాలని చెప్పింది. ఇది నీటి నిరోధకత,%ఖవా, ఖఎదీ% కిరణాల బారి నుండి రక్షిస్తుంది. సన్‌స్క్రీన్‌లో ఐరన్ ఆక్సైడ్ ఉన్నప్పుడు, ఐరన్ ఆక్సైడ్ మీ చర్మాన్ని సూర్యకాంతి నుండి రక్షిస్తుంది. ముఖంపై ఏర్పడే మచ్చలను నివారిస్తుంది.మీ చర్మం సన్‌స్క్రీన్‌ను గ్రహించి, మీకు రక్షణ కల్పించడానికి సుమారు 15 నిమిషాలు పట్టవచ్చు. కాబట్టి మీరు సన్‌స్క్రీన్‌ను అప్లై చేయడానికి తగినంత సమయాన్ని కేటాయించాలి. అప్లై చేసిన 15 నిమిషాల తర్వాత మాత్రమే ఎండలోకి వెళ్లాలి. లేదంటే మీ చర్మం టాన్‌గా మారవచ్చు.చాలా మందికి తమ శరీరాన్ని పూర్తిగా కవర్ చేయడానికి 28 గ్రాముల సన్‌స్క్రీన్ అవసరం. ఎండలో ఎక్స్‌పోజ్ అయ్యే చర్మంపై సన్‌స్క్రీన్‌ను పూర్తిగా అప్లై చేయండి. అప్పుడు మాత్రమే మీకు రక్షణ లభిస్తుంది. లేకుంటే మీకు తగిన రక్షణ లభించదు.తరచుగా మహిళలు ముఖం, మెడపై మాత్రమే సన్‌స్క్రీన్‌ను అప్లై చేస్తారు. కానీ అలా చేయడం తప్పు. ఎందుకంటే మీరు మీ చర్మంపై అంటే మెడ, ముఖం, చెవులు, కాళ్లు, పాదాలపై కూడా సన్‌స్క్రీన్‌ని అప్లై చేయాలి. మహిళలు డీప్ నెక్ లేదా వీపు ఉన్న దుస్తులు ధరిస్తే, ఆ ప్రాంతంలో కూడా సన్‌స్క్రీన్ అప్లై చేయడం మర్చిపోవద్దు. మీ పెదాలను రక్షించుకోవడానికి, కనీసం 30తో లిప్ బామ్‌ను అప్లై చేయండి. మీరు ఎండలో ఉన్నట్లయితే, ప్రతి రెండు గంటలకు ఒకసారి, ముఖం కడిగినా లేదంటే, చెమట పట్టినా వెంటనే సన్‌స్క్రీన్‌ని మళ్లీ అప్లై చేయండి. వర్షా కాలం, మేఘా వృతమైన రోజులు, చలి కాలంలో కూడా మీరు బయటికి వెళ్లినప్పుడల్లా మీ చర్మం సూర్యుడి హా నికరమైన కిరణాలకు గురవుతుంది. కాబట్టి మీరు ఏ కాలం లోనైనా సరే, లేదా సమీపంలో ఎక్కడైనా ప్రయాణిస్తున్నా, సన్‌స్క్రీన్‌ని ఉపయోగించుకోవాలని గుర్తుంచు కోండి.



## దొండకాయను తింటే ఏమౌతుందో తెలుసా..?





ఈ రోజుల్లో ఊబకాయం, బరువు పెరగడం అనేది ఒక సాధారణ సమస్యగా మారింది. దీనిని ఎదుర్కోవటానికి ప్రజలు అనేక ప్రయత్నాలు చేస్తుంటారు. కానీ, దొండకాయ బరువు తగ్గించడంలో ఉపయోగకరంగా పనిచేస్తుంది.ఎందుకంటే ఇందులో మంచి మొత్తంలో ఫైబర్ ఉంటుంది. మీరు క్రమం తప్పకుండా మీ ఆహారంలో కొద్దిగా దొండకాయను చేర్చుకుంటే, అది మీ బరువును సమతుల్యం చేయడంలో సహాయపడుతుంది.ఎండాకాలంలో మనకు మార్కెట్ లో ఎన్నో రకాల కూరగాయలు దొరుకుతాయి. వీటిలో దొండకాయ ఒక్కటి. అయితే చాలా మందికి ఈ కూరగాయ నచ్చదు. దొండకాయతో మతిమరుపు వస్తుందని, పిల్లలు చదువులో వెనుకబడి ఉంటారని నమ్ముతారు. కానీ దొండకాయలు పోషకాల భాండాగారం. ఇది మనల్ని ఎన్నో వ్యాధుల నుంచి రక్షిస్తుంది. అసలు దొండకాయను తినడం వల్ల కలిగే కొన్ని ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. ఇది అలసటను తొలగించడంలో సహాయపడుతుంది. శరీరంలో ఐరన్ లోపమే అలసటకు కారణమని నిపుణులు చెబుతున్నారు. దొండకాయలో మంచి మొత్తంలో ఐరన్ ఉంటుంది. ఇది హిమోగ్లోబిన్ ను పెంచడానికి సహాయపడుతుంది. అలాగే దీనిలో ఉండే విటమిన్ సి ఐరన్ శోషణను పెంచడానికి సహాయపడుతుంది. అలాగే ఇది మన రోగనిరోధక శక్తిని పెంచి మిమ్మల్ని ఎన్నో రోగాలకు, సంక్రమణలకు దూరంగా ఉంచుతుంది.దొండకాయ డయాబెటీస్ పేషెంట్లకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుంది. ఈ కూరగాయ యాంటీ-హైపర్గ్లైసీమిక్ ప్రభావాలను కలిగి ఉంటుంది. ఇవి డయాబెటిస్ ను నిర్వహించడానికి సహాయపడతాయి. దొండకాయను తినడం వల్ల బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతాయి. దొండకాయలో ఫైబర్ పుష్కలంగా ఉన్నందున, ఇది జీర్ణవ్యవస్థకు కూడా మంచిదని భావిస్తారు. ఇలాంటి కూరగాయను తినడం వల్ల కడుపు తొందరగా నిండుతుంది. ఇది అతిగా తినడాన్ని చాలా వరకు తగ్గిస్తుంది. దొండకాయ తీసుకోవడం వల్ల జీర్ణవ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. ఇది మలబద్ధకం, గ్యాస్, కడుపు నొప్పి, తిమ్మిరి, అతిసారం వంటి సమస్యల నుండి ఉపశమనం కలిగిస్తుంది.



# ప్రతి ఉదయం తప్పనిసరిగా ఈ పని చేయాలి..!

### మీ పొట్టకొవ్వు రాదు.. ఊబకాయం పరార్..

నేటి కాలంలో ఊబకాయంతో అందరూ ఇబ్బంది పడుతున్నారు. నేటి బిజీ లైఫ్ స్టైల్, చెడు ఆహారపు అలవాట్లు, బద్ధకం కారణంగా ఈ సమస్య ప్రజలను చుట్టుముట్టింది. ఊబకాయాన్ని తగ్గించడానికి, ప్రజలు డైటింగ్ నుండి జిమ్ వరకు అన్ని రకాల ప్రయత్నాలు చేస్తుంటారు.కానీ, దీని ప్రభావం పెద్దగా కనిపించకపోవడంతో ప్రజలు మరింత ఆందోళనకు గురవుతుంటారు. కానీ, మీరు మీ జీవనశైలిని మెరుగుపరుచుకుంటే, మీరు ఊబకాయాన్ని చాలా వరకు నియంత్రించవచ్చు. అదేలాగో ఇక్కడ తెలుసుకుందాం.. మీరు మీ బరువును నియంత్రించుకోగలిగే వాటిని నివారించడం ద్వారా మీరు మీ ఉబకాయాన్ని దూరం చేసుకోవచ్చు. అందుకోసం ఉదయం అల్పాహారం మానేయడం ఊబకాయానికి ఆహ్వానం పలికినట్టే అవుతుంది. ఎందుకంటే ఉదయాన్నే శరీరానికి కావాల్సిన సరైన



పోషకామైన ఆహారం అందించకపోతే.. మీ జీవక్రియ మందగిస్తుంది. దీంతో బరువును నియంత్రించడం కష్టమవుతుంది., కాబట్టి మీరు ఎల్లప్పుడూ ఉదయం పోషకాలతో కూడిన అల్పాహారం తీసుకోవాలి.అల్పాహారం ఎల్లప్పుడూ ఫైబర్, విటమిన్లు సమృద్ధిగా ఉండాలి. పండ్లు, తృణధాన్యాలు వంటి వాటిని కలిగి ఉండాలి. మీరు బరువు తగ్గాలనుకుంటే, మీరు ఉదయం తేలికపాటి వ్యాయామం చేయాలి. ఇది పొట్ట కొవ్వును తగ్గిస్తుంది. మీ ఉదయం అల్పాహారంలో ఎల్లప్పుడూ ప్రోటీన్‌ని చేర్చుకోవాలి. ఎందుకంటే ప్రోటీన్ బరువు నియంత్రణలో సహాయపడు తుంది. శరీరాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడానికి, అల్పా హారం తర్వాత లేదా దానితో పాటు పండ్లను తినండి. ఎందుకంటే పండ్లలో ఉండే పోషకాలు మీ బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.

## భారీ మొత్తంలో బ్యాంకు ఖాతాలో డిపాజిట్ చేస్తున్నారా?



ఈ రూల్ గురించి తెలుసుకోండి..

మన దేశంలో దాదాపు ప్రతి పౌరుడికి బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ఉంది. జీరో బ్యాలెన్స్ ఖాతాల కారణంగా అందరూ బ్యాంకు ఖాతాలను కలిగి ఉన్నారు. ఉద్యోగులకు శాలరీ అకౌంట్లు ఉంటాయి.వ్యాపారులు పెద్ద మొత్తంలో సేవింగ్స్ ఖాతాలో డబ్బులు జమ చేస్తుంటారు. దానిని యూపీఐకి లింక్ చేసుకొని మనం లావాదేవీలు సులభంగా నిర్వహిస్తుంటాం. ఆ ఖాతాలో డబ్బులు వేస్తూ.. తీస్తూ ఉంటాం. అయితే ఈ డిపాజిట్లు, విత్ డ్రాల విషయంలో కొన్ని నిబంధనలున్నాయని చాలా మందికి తెలీదు. ఆదాయ పన్ను శాఖ పెద్ద మొత్తంలో డిపాజిట్లు, విత్ డ్రాలు చేసే వారిపై నిఘా ఉంచుతుంది. మీకు ఎటువంటి ఇబ్బందులు ఉండకూడదు అంటే ఆ నిబంధనల గురించి తప్పనిసరిగా తెలుసుకోవాలి. ఆదాయ పన్ను శాఖ నిబంధన ప్రకారం నగదు డిపాజిట్లపై పరిమితి ఉంది. అంటే ఒక నిర్దిష్ట మొత్తంలో మాత్రమే మనం నగదు జమ చేసుకోవాల్సి ఉంటుంది. మనీలాండరింగ్, పన్ను ఎగవేత వంటి అక్రమ ఆర్థిక కార్యకలాపాలను నిరోధించేందుకు ఆదాయ పన్ను శాఖ ఇటువంటి నిబంధనను విధించింది. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

ఎంత మొత్తం డిపాజిట్ చేయొచ్చు..

నిబంధన ప్రకారం మీరు ఒక ఆర్థిక సంవత్సరంలో రూ. 10 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ డిపాజిట్ చేస్తే, మీరు ఐటీ విభాగానికి తెలియజేయాలి. ఒకవేళ మీకు కరెంట్ ఖాతా ఉంటే, పరిమితి రూ. 50 లక్షలు వరకూ ఉంటుంది. ఈ నగదుకు వెంటనే పన్ను విధించబడదు, అయితే ఆర్థిక సంస్థలు ఈ పరిమితులను మించిన లావాదేవీలను ఆదాయపు పన్ను శాఖకు నివేదించాలి. గత మూడేళ్లుగా పన్ను రిటర్న్‌లు దాఖలు చేయని వారు 2% టీడీఎస్ చెల్లించాలి. అది కూడా రూ. 20 లక్షల కంటే ఎక్కువ విత్‌డ్రా చేస్తే మాత్రమే ఇది చెల్లించాల్సి ఉంటుంది. ఈ వ్యక్తులు నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ. 1 కోటి విత్‌డ్రా చేస్తే, 5% టీడీఎస్ విధిస్తారు.ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 194ఎన్ కింద మినహాయింపు పొందిన టీడీఎస్ ఆదాయంగా వర్గీకరించరు. అయితే ఆదాయపు పన్ను రిటర్న్ (ఐటీఆర్) దాఖలు చేసేటప్పుడు క్రెడిట్‌గా ఉపయోగించవచ్చు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 269ఎస్టీ ప్రకారం, ఒక వ్యక్తి నిర్దిష్ట ఆర్థిక సంవత్సరంలో రూ. 2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ నగదు డిపాజిట్ చేస్తే, జరిమానా విధిస్తారు. బ్యాంకు నుంచి డబ్బు విత్‌డ్రా చేసుకునేందుకు ఈ పెనాల్టీ వర్తించదు. నిర్దిష్ట పరిమితికి మించిన ఉపసంహరణలకు టీడీఎస్ తగ్గింపు వర్తిస్తుంది.

# పన్ను చెల్లింపుదారులకు అలెర్ట్..

**జూన్‌లో ఈ తేదీలు మార్క్ చేసుకోవాల్సిందే..**

దేశంలో ఆదాయపు పన్ను చెల్లించే వారందరి సౌలభ్యం ఆ శాఖ చర్యలు తీసుకుంది. దీనిలో భాగంగా ట్యాక్స్ డేట్స్ క్యాలెండర్ ను విడుదల చేసింది. దానిలో తెలిపిన తేదీల ప్రకారం వివిధ డ్యాక్యుమెంట్లను సమర్పించాలి. సాధారణంగా ప్రతి ఆర్థిక సంవత్సరానికి (ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు) వివిధ రకాల గడువు తేదీలు ఉంటాయి. గడువు దాటితే కొన్నిసార్లు చట్టపరంగా తీసుకునే చర్యలకు బాధ్యులు కావాల్సి ఉంటుంది.

**అవగాహన అవసరం..**

ఈ కీలక తేదీలు, డెడ్ లైన్లపై పన్ను చెల్లింపుదారులకు అవగాహన అవసరం. పన్ను తగ్గింపులు, మినహాయింపులు, ఇతర ప్రయోజనాలను చక్కగా ప్లాన్ చేయడానికి అవకాశం ఉంటుంది. ఆర్థిక నిర్వహణకు, పన్ను బాధ్యతలను నెరవేర్చడానికి వీలు కలుగుతుంది. పన్ను క్యాలెండర్‌ను అనుసరించడం వల్ల జరిమానాలను తప్పించుకోవచ్చు. సమర్థవంతమైన ఆర్థిక ప్రణాళిక, బడ్జెట్ రూపకల్పనకు వీలుంటుంది. ఈ నేపథ్యంలో జూన్ లో ముఖ్యమైన గడువు తేదీలు, డెడ్ లైన్ల గురించి తెలుసుకుందాం.




జూన్ 7 .. ఈ ఏడాది మేలో మినహాయించిన, సేకరించిన పన్నును డిపాజిట్ చేయడానికి జూన్ 7 వరకూ గడువు ఉంది. ప్రభుత్వ కార్యాలయాలు డిడెక్ట్ చేసిన, కలెక్ట్ చేసిన పన్నులను ఇన్‌కంట్యాక్స్ చలానా లేకుండా కేంద్రానికి జమ చేయాలి.

జూన్ 14.. 194-%ఞూ, 194-×దీ, 194వీ, 194ూ% కింద ఏప్రిల్ లో మినహాయించిన పన్ను కోసం టీడీఎస్ సర్టిఫికెట్ జారీ చేయడానికి గడువు తేదీ

జూన్ 15..

చలాన్ లేకుండా మే నెలలో టీడీఎస్ లేదా టీసీఎస్ చెల్లింపులకు ప్రభుత్వ కార్యాలయం ద్వారా ఫాం 24జీ అందించడానికి జూన్ 15 వరకూ మాత్రమే గడువు ఉంది. మార్చి 2024 తో ముగిసిన త్రైమాసికానికి టీడీఎస్ ఫైలింగ్ చేయాలి.

2023 24 ఆర్థిక సంవత్సరానికి ఉద్యోగుల జీతాల నుంచి మినహాయించిన ట్యాక్స్ సర్టిఫికెట్లు అందజేయాలి.

ఫారమ్ నెం 3బీబీలో స్టేట్‌మెంట్‌ను అందించడానికి గడువు తేదీ.

2023-24లో యూనిట్ హెూల్డర్‌కు ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ చెల్లించిన, క్రెడిట్ చేయబడిన ఆదాయానికి సంబంధించి ఫాం 64డీ అందించడానికి గడువు.

జూన్ 29.. సెక్షన్ 9ఏ ప్రకారం 2023-24 ఆర్థిక సంవత్సరంలో జరిపిన కార్యకలాపాలపై ఫాం3 సీఈకేని ఈ-ఫైల్‌ను ఈ నెల 29లో సమర్పించాలి.

జూన్ 30..

194-, 194-దీ, 194వీ ,194 సెక్షన్ల ద్వారా మేలో మినహాయించిన పన్నులపై చలాన్ కమ్ స్టేట్‌మెంట్‌ను అందించడానికి, 2023 24 ఆర్థిక సంవత్సరంలో సెక్యూరిటీల లావాదేవీల పన్నుకు సంబంధించి రిటర్న్ ఫైల్ చేయడానికి జూన్ 30 వరకూ గడువు ఉంది.

మార్చి 31తో ముగిసే త్రైమాసికంలో టైమ్ డిపాజిట్‌పై వడ్డీ నుంచి టీడీపీ మినహాయించలేదని బ్యాంకింగ్ కంపెనీలకు రిటర్న్ ఫైల్ చేయడానికి గడువు తేదీ.

2023 %-% 24లో యూనిట్ హెూల్డర్లకు పంపిణీ చేసిన ఆదాయానికి సంబంధించి స్టేట్ మెంట్ అందించేందుకు బిజినెస్ ట్రస్టులకు గడువు. ఫాం 64బీలో ఈ స్టేట్ మెంట్ అందించాలి.

2023-24 ఆర్థిక సంవత్సరానికి ఈక్వలైజేషన్ లెవీ స్టేట్‌మెంట్‌ను అందించడానికి కూడా ఇదే చివరి అవకాశం.

# పొదుపుతో భవిష్యత్ మలుపు.. ఆ ఏడు పథకాల్లో అదిరే వడ్డీ

భారతదేశంలోని ప్రజల్లో పొదుపుపై అవగాహన కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం వివిధ పొదుపు పథకాలను ప్రవేశపెట్టింది. ముఖ్యంగా గ్రామీణుల్లో పొదుపు శక్తిని పెంచడంతో పాటు అప్పులపాలు కాకుండా ఉండడానికి ఈ పథకాలు చాలా దోహదం చేస్తున్నాయి.అలాగే ప్రతి త్రైమాసికానికి వడ్డీ రేటు సవరణ చేయడం వల్ల గ్రామీణులు పొదుపుపై ఎక్కువ ఆసక్తి చూపుతున్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో వివిధ చిన్న పొదుపు పథకాలపై వడ్డీ రేట్లు ఏప్రిల్ 1, 2024 నుంచి ప్రారంభమై జూన్ 30, 2024తో ముగుస్తున్నాయి. ఈ నేపథ్యంలో వివిధ ప్రభుత్వ పథకాల్లో ఏడు శాతం కంటే అధికంగా ఇచ్చే ఏడు పొదుపు పథకాల గురించి తెలుసుకుందాం.

**పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్**

ప్రభుత్వం పీపీఎఫ్‌పై సంవత్సరానికి 7.1 శాతం (సంవత్సరానికి కలిపి) అందిస్తుంది. కనీస డిపాజిట్ రూ.500 ప్రతి ఆర్థిక సంవత్సరం, గరిష్ట డిపాజిట్ రూ.1.50 లక్షలుగా ఉంటుంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ కింద డిపాజిట్లు మినహాయింపునకు అర్హత ఉంటుంది. ఈ మొత్తాన్ని ఆర్థిక సంవత్సరంలో ఎన్ని చెల్లింపులైనా రూ.1.50 లక్షల వరకూ చేయవచ్చు. క్యాలెండర్ నెల వడ్డీ ఐదో రోజు నుంచి నెలాఖరు మధ్య ఖాతాకు సంబంధించిన అత్యల్ప బ్యాలెన్స్‌పై నిర్ణయిస్తారు.

**సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్**

సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌పై ప్రభుత్వం 8.2 శాతం వడ్డీని అందిస్తుంది. కనీస డిపాజిట్ రూ.1000గా ఉంటే గరిష్ట పరిమితి రూ.30 లక్షలుగా ఉంటుంది. ఒక ఆర్థిక సంవత్సరంలో అన్ని ఎస్‌సీఎస్‌ఎస్ ఖాతాల్లో మొత్తం వడ్డీ రూ.50,000 దాటితే వడ్డీకి పన్ను విధిస్తారు. చెల్లించిన మొత్తం వడ్డీ నుండి నిర్ణీత రేటులో టీడీఎస్ నుంచి తీసివేస్తారు. ఫారమ్ 15 జీ/15హెచ్ సమర్పించబడితే, సూచించిన పరిమితి కంటే ఎక్కువ వడ్డీని పొందకపోతే టీడీఎస్ తీసేయరు.

**మూడు సంవత్సరాల పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్**

పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ 3 సంవత్సరాల టర్మ్ డిపాజిట్‌పై 7.1 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. కనీసం రూ.100తో ఖాతా తెరవవచ్చు. అలాగే ఈ పథకంలో పెట్టుబడికి గరిష్ట పరిమితి లేదు.

**ఐదు సంవత్సరాల పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్**

పోస్ట్ ఆఫీస్ టైమ్ డిపాజిట్ ఐదు సంవత్సరాల టర్మ్ డిపాజిట్‌పై 7.5 శాతం వడ్డీ రేటును అందిస్తుంది. 5 సంవత్సరాల టీడీ కింద పెట్టుబడి ఆదాయపు పన్ను చట్టం, 1961 సెక్షన్ 80సీ ప్రయోజనం కోసం అర్హత పొందుతారు.

**పోస్ట్ మంత్లీ ఇన్కమ్ స్కీమ్**

పోస్టాఫీసు నెలవారీ ఆదాయం పథకంలో ప్రభుత్వం 7.4 శాతం అందిస్తుంది. కనీసం రూ.1000తో ఖాతా తెరిచి, గరిష్టంగా రూ. 9 లక్షలు, జాయింట్ ఖాతాలో 15 లక్షలు జమ చేయవచ్చు. ఒక వ్యక్తి తెరిచిన అన్ని ఎంఐఎస్ ఖాతాలలోని డిపాజిట్లు రూ. 9 లక్షలకు మించకూడదు.

**నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్**

ప్రభుత్వం ఏటా 7.7 శాతం సమ్మేళనాన్ని అందిస్తుంది. అయితే నేషనల్ సేవింగ్స్ సర్టిఫికేట్‌పై మెచ్యూరిటీ సమయంలో చెల్లిస్తారు. డిపాజిట్ చేయాల్సిన కనీస మొత్తం రూ.1000గా ఉంటే గరిష్ట పరిమితి లేదు. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 80 సీ కింద డిపాజిట్లు మినహాయింపునకు అర్హత పొందుతాయి. డిపాజిట్ చేసిన తేదీ నుంచి ఐదు సంవత్సరాలు పూర్తయిన తర్వాత డిపాజిట్ మెచ్యూర్ అవుతుంది.

**కిసాన్ వికాస్ పత్ర**

ప్రభుత్వం 7.5 శాతం కిసాన్ వికాస్ పత్రాన్ని అందిస్తుంది. ఇది ఏటా సమ్మేళనం చేస్తారు. పెట్టుబడి మొత్తం 115 నెలల్లో (9 సంవత్సరాలు 7 నెలలు) రెట్టింపు అవుతుంది. ఆర్థిక మంత్రిత్వ శాఖ సూచించిన మెచ్యూరిటీ వ్యవధిలో డిపాజిట్ మెచ్యూర్ అవుతుందని గమనించాలి.

# మార్కెట్

## దేశంలో మొట్టమొదటి 'ఆర్‌యూవీ' స్కూటర్ లాంచింగ్‌కు సిద్ధం..



మన దేశంలో ఎలక్ట్రిక్ వాహనాలకు పెరుగుతున్న డిమాండ్ ను అందిపుచ్చుకోడానికి అన్ని కంపెనీలు ప్రయత్నిస్తున్నాయి. రకరకాల వేరియంట్లు, ఫీచర్లతో వాహనాలను లాంచ్ చేస్తున్నాయి.అనువైన బడ్జెట్లో వీటిని అందుబాటులోకి తీసుకొస్తున్నాయి. ముఖ్యంగా ద్విచక్ర వాహనాల శ్రేణిలో ఈ ట్రెండ్ కనిపిస్తోంది. ఈ క్రమంలో ప్రముఖ ఎలక్ట్రిక్ స్కూటర్ల కంపెనీ బీగాస్ ఓ సరికొత్త ఎలక్ట్రిక్ స్కూటర్ ను భారతీయ ఆటో మార్కెట్ కు పరిచయం చేయనున్నట్లు ప్రకటించింది. దాని పేరు బీగాస్ ఆర్‌యూవీ350. అంతేకాక భారతదేశంలో ఆర్‌యూవీ తరహాలో వస్తున్న మొట్టమొదటి ఎలక్ట్రిక్ వాహనం ఇదేనని కూడా బీగాస్ ప్రకటించుకుంది. ప్రస్తుతం బీగాస్ నుంచి సీ12 మోడల్ మార్కెట్లో అందుబాటులో ఉండగా.. ఈ ఆర్‌యూవీ350 రెండో మోడల్. సీ12 స్కూటర్ మూడు వేరియంట్లలో అందుబాటులో ఉంది. ఈ సీ 12 స్కూటర్ రూ. 1.12లక్షల(ఎక్స్ షోరూం) నుంచి ప్రారంభమవుతోంది. కాగా బీగాస్ ఆర్‌యూవీ350 స్కూటర్ లో ప్రత్యేకతలేంటి? దాని లాంచింగ్ తేదీ ఏది? ధర ఎంత వంటి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం..

**జూన్ 25న లాంచ్..**

బీగాస్ ఆర్‌యూవీ350 స్కూటర్ ను ఈ నెల 25న లాంచ్ చేసేందుకు ముహూర్తం ఖరారు చేశారు. కాగా భారతదేశంలో మొట్టమొదటి ఆర్‌యూవీ అని బీగాస్ క్లయిమ్ చేసుకున్న నేపథ్యంలో అసలు ఆర్‌యూవీ అంటే ఏమిటి? అని పరిశీలిస్తే.. ఆర్‌యూవీ అంటే రిక్రియేషనల్ యుటిలిటీ వెహికల్. ఇది చాలా స్టైలిష్ డిజైన్లో ఉంటుంది. అత్యాధునిక సాంకేతికత దీనిలో ఉంచుతారు. దీనిలో రైడర్లకు మంచి సౌకర్యవంతంగా ఉండటంతో పాటు భద్రతకు అధిక ప్రాధాన్యం ఇస్తుంది. అయితే ఈ ఆర్‌యూవీ350 స్కూటర్ కు సంబంధించిన స్పెసిఫికేషన్లు, ఫీచర్లకు సంబంధించిన పూర్తి వివరాలు కంపెనీ ఇంకా వెల్లడి చేయలేదు.

**ప్రీమియం మోడల్..**

బీగాస్ ఆర్‌యూవీ350 స్కూటర్ కు సంబంధించిన ఇతర ఏ విషయాలు వెల్లడిచేయకపోయినా ప్రస్తుతం ఉన్న సీ12 స్కూటర్ కన్నా అధిక రేంజ్ లోనే బ్యాటరీ ప్యాక్ ఉంటుందని తెలుస్తోంది. అలాగే బ్యాటరీ చార్జింగ్ టైంలో కూడా అప్ గ్రేడ్ అయ్యే అవకాశం ఉందని చెబుతున్నారు. ప్రస్తుతం ఈ బీగాస్ కంపెనీకి 40,000 రిజిస్టర్డ్ కస్టమర్లు ఉన్నారు. దేశ వ్యాప్తంగా 125 షోరూమ్స్ ఉన్నాయి. ప్రస్తుతం ఎలక్ట్రిక్ ద్విచక్ర వాహన శ్రేణిలో ప్రధానంగా ఓలా ఎలక్ట్రిక్, ఏథర్, టీవీఎస్, హీరో వంటి బ్రాండ్లకు పోటీగా ఈ కంపెనీ తమ ఉత్పత్తులను లాంచ్ చేస్తోంది.

# భీరన్న స్వామి ఆశీస్సులతో ప్రజలంతా సుభిక్షంగా ఉండాలి





- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు
- బీరన్న స్వామి పట్నాలలో పాల్గొన్న పెద్దపల్లి ఎమ్మెల్యే

**సుల్తానాబాద్, జూన్ 5(నినాదం న్యూస్):** భీరన్న స్వామి ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజ లంతా సుభిక్షంగా ఉండాలి అని పెద్దపల్లి ఎమ్మె ల్యే చింతకుంట విజయ రమణారావు కోరారు. సుల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలో బుధవారం శ్రీ శ్రీ శ్రీ బీరన్న పట్నాల మహోత్సవాల లో పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. అనంతరం వారు మాట్లాడుతూ బీర న్న స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసం తోషాలతో సుభిక్షంగా ఉండాలని ప్రత్యేక పూజ లు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనుష, పులి వెంకటేశం తోపాటు పార్టీ నాయకులు ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు



**కాగజ్ నగర్ జూన్ 5 (నినాదం న్యూస్):** కొమరం భీం జిల్లా కాగజ్ నగర్ పట్టణంలో నకిలీ విత్తనాలను విక్రయించే వ్యాపారులపై కఠిన చర్యలు తీసుకుంటామని కాగజ్ నగర్ టౌన్ ఎస్ హెచ్ ఓ శంకరయ్య హెచ్చరించారు .బుధవారం కాగజ్నగర్ పట్టణంలోని ప్రైవేట్ ట్రాన్స్పోర్టులు లైసెన్స్ విత్తన దుకాణాలను తనిఖీ చేశారు .నకిలీ విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .అనంతరం పలు విత్తనాల సంచులను తనిఖీ చేశారు .కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**కాగజ్‌నగర్,జూన్ 5 (నినాదం న్యూస్):** కాగజ్ నగర్ అటవీ డివిజన్ పరిధిలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు .డివిజన్ కార్యాలయంలో ఎఫ్‌డిఓ అప్పలకొండ సిబ్బంది ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. అనంతరం కాగజ్‌నగర్ పట్టణంలో అటవీ సిబ్బంది ఆధ్వర్యంలో ద్విచక్ర వాహనాల ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పట్టణంలోని ప్రధాన వీధుల గుండా సాగింది .కార్యక్రమంలో అటవీశాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

### ప్రేమించి మోసం చేసిన కేసులో

## నిందితులు అరెస్ట్

**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్):** ఒక అమ్మాయిని బెదిరించిన ఆమెను శారీరకంగా వాడుకుని చివరకు పెళ్లికి నిరాకరించిన నిందితుని అరెస్టు చేయసిన జైనూర్ పోలీసులు. వివరాలుకి వెళితే కాగజ్నగర్ పట్టణానికి చెందిన ఒక అమ్మాయిని, జైనూర్ గ్రామంకు చెందిన అజార్ కురేషీ అనే అతను గత మూడు సంవత్సరాల నుంచి ప్రేమిస్తున అని ఆమేకు మాయమాటలు చెప్పి ఆమెతో ఉన్నపుడు ఫోటోలు తీసుకుని, ఆమె అతని వద్దకు రాకుంటే ఆఫోటోలను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తాను అని బెదిరించి చాలా సార్లు జైనూర్ కు రమ్మని ఆమెను శారీరకంగా వాడుకున్నాడు. అందుకు ఆమెను పెళ్లి చేసుకోవాలని అడుగగా అతను దానికి నిరాకరించాడు. అందుకు ఆమె ఈనెల 1న జైనూర్ పోలీస్ స్టేషన్ లో దరకస్తూ ఇవ్వగాదాని పైపలు సెక్షన్ క్రింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. దర్యాప్తులో భాగంగా ఈరోజు ఆసిఫాబాద్ డీఎస్పీ, ఈ కేసులో నిందితులైన అజర్ ఖురేషిని, అతనికి సహకరించిన సోహెల్ ఖురేషి , ఇమ్రాన్, రఫీక్ సత్తార్ అను అరెస్ట్ చేసు రిమాండ్‌కు తరలించారు.

## ట్రాక్టర్ల పట్టివేత..




**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాప్రతినిధి (నినాదం న్యూస్ )** కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో పోలీస్లు వాహనాలు తనిఖీ చేస్తుండగా సోమవారం మధ్యాహ్నం సమయంలో ఆసిఫాబాద్ ఇన్స్పెక్టర్ సతీష్ ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ఐదు ఇసుక ట్రాక్టర్లనుపట్టు కున్నారు. సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కి తరలించారు. 5 ఇసుక ట్రాక్టర్ల డ్రైవర్లు, ఓనర్ల మీద సెక్షన్ 379 ఐపిసి, మైన్స్ అండ్ మినరల్ యాక్ట్ క్రింద కేసు నమోదు చేయడం జరిగినది.ఎవరు కూడా ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక అక్రమ రవాణా చేయరాదు, చేసినచో వారిపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడమే కాకుండా వారి యొక్క వాహనాలు కూడా స్వాధీనం చేసుకో వడం జరుగుతుందని సీఐ సతీష్ తెలిపారు.

# గ్రామీణ విద్యార్థులను ప్రతిభావంతులుగా తీర్చిదిద్దుతున్న సిఓఈ

### నీట్ ఫలితాల్లో సత్తాచాటిన బెల్లంపల్లి సిఓఈ విద్యార్థులు







**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (నినాదం న్యూస్) :** నీట్-2024 ఫలితాల్లో కళాశాల నుండి పరీక్షకు హాజరైన 26మంది విద్యార్థుల్లో 11మంది క్వాలిఫై అయినట్లు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల సెంటర్ ఆఫ్ ఎక్సలెన్సి ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు.వీరిలో జుమ్మిడి ప్రణయ్ 404 మార్కులు సాధించి 34146 ఆలిండియా కేటగిరి ర్యాంకుతో కళాశాల టాపర్‌గా నిలిచాడు.కౌటాల మండలం బోదంపల్లి గ్రామానికి చెందిన వనిత-పెంటయ్యల కుమారుడైన ఆయన ఇంట ర్మీడియట్ పూర్తి చేయగానే యంబిబియస్ సీటు సాధించడంపట్ల వారికుటుంబ సభ్యుల అనందానికి అవదుల్లేవు. అదేవిధంగా గోమాస ఆఖిల్ 375 మార్కులు (42529 ర్యాంకు),మౌల్కర్ శివకృష్ణ 333మార్కులు (56456 ర్యాంకు), యెరెకర్ నికిత్ 293 మార్కులు (1345 పిడబ్ల్యుడి ర్యాంకు) సాదించారు.గత సంవత్సరం నీట్ కౌన్సిలింగ్ సీట్ల కెటాయింపును బట్టి వీరిలో ఇద్దరికి యంబిబియస్,మరో ఇద్దరికి ఆయుర్వేదిక్,హోమియో మెడికల్ సీట్లు వచ్చే అవకాశం ఉందని ప్రిన్సిపాల్ ఆశాభావం వ్యక్తం చేశారు. అత్యుత్తమ ఫలితాలతో ఇతర విద్యార్థు లకు ఆదర్శంగా నిలుస్తున్న బెల్లంపల్లి సిఓఈ అధ్యాపకులను, ప్రిన్సిపాల్‌ను ఆదిలాబాద్ రీజియన్ ఆర్‌సిఓ కొప్పుల స్వరూపరాణి ప్రత్యేకంగా అభినందిం చారు. ఈ సందర్భంగా బుదవారం కళాశాలలో ప్రిన్సిపాల్, అధ్యాపకులు మిఠాయిలు పంచి ఒకరికొకరు అభినం దనలు తెలుపుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కోట రాజ్ కుమార్, అధ్యాపకులు పిన్నింటి కిరణ్,మిట్ట రమేష్,అనుముల అనిరుద్,చందా లక్ష్మీ నారాయణ,నాగిని శ్రీరామ వరమ, యండి.రఫి, ఆకెనేపల్లి రాజేష్,కట్ల రవీందర్ సూపరింటిండెంట్ అవదూత రాజశేఖర్, సిబ్బంది తేజశ్వి, ఆర్ సమెందర్ తదితరులు పాల్గొన్నారు.

# నీట్ ఫలితాల్లో పారమిత విద్యార్థుల ప్రభంజనం

- ముగ్గురు విద్యార్థులు సీట్ కోసం అర్హత సాధించారు
- పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద రావు





**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్ )** స్థానిక నగరంలో పద్మ నగర్ లోని పారమిత క్షేత్ర స్థాయి సి.బి.ఎస్.ఇ పాఠశాల సీనియర్ సెకండరీ విద్యార్థులు నీట్ ఫలితాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఈ ఫలితాల్లో బొమ్మిడి శివ 647 మార్కులతో అజేయంగా నిలువగా, ఎం డి ఆయన్ 608 మార్కులతో ద్వితీయ స్థానంలో నిలిచి అత్యుత్తమ ర్యాంకులు సాధించారని పారమిత విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఈ.ప్రసాద రావు తెలిపారు. మొత్తం తొమ్మిది మంది విద్యార్థులు పరీక్ష రాయగా ముగ్గురు విద్యార్థులు సీట్ కోసం అర్హత సాధించారు. ఈ సందర్భంగా పారమిత విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఈ ప్రసాదరావు విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు అనుకర్ రావు, రశ్మిత, వి. యు.ఎం. ప్రసాద్ ప్రిన్సిపాల్ శ్రీకర్, సమన్వయకర్త ఆర్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిది..





### జెండర్ స్పెషలిస్ట్ సుచరిత.. మొక్కలు నాటిన మహిళలు

**సుల్తానాబాద్, జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణాన్ని రక్షించే బాధ్యత మనందరిది అ ని జెండర్ స్పెషలిస్ట్ సుచరిత మహిళలకు పిలు పునిచ్చారు. ఈ మేరకు ప్రపంచ పర్యావరణ దినోత్సవంను పురస్కరించుకొని బుధవారం సు ల్తానాబాద్ మండలం గర్రెపల్లి గ్రామంలోని అంగ న్వాడీ సెంటర్‌లో మొక్కలు నాటారు. అనంత రం పర్యావరణం గురించి పిల్లలకు,తల్లులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బేటీ ప డవో బేటీ బచావోలో భాగంగా బాలికల సంర క్షణ,మహిళలు ఎదురుకునే సమస్యలకు హెల్ప్‌లైన్ నెంబర్ గురించి అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పులి అనూష, అంగన్వాడీ కార్యకర్తలు మాధవి,స్వర్ణలత,రమదేవి ,అభయ ఫౌండేషన్ జిల్లా కో ఆర్డినేటర్ అరుణ, స్వప్న మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అక్రమ రవాణా ..



**మంథని జూన్ 5 (నినాదం న్యూస్):** పేదలకు చేరాల్సిన రేషన్ బియ్యం దళారుల పాలు కావడంతో రేషన్ డీలర్లు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ముత్తారం మండలంలో పేదలకు చెందవలసిన బియ్యం అక్రమార్కుల చేతిలోకి వెళ్తుంది. రేషన్ బియ్యం డీలర్లు సేకరిస్తూ రాత్రి పగలు తేడా లేకుండా అడ్డగోలుగా సంపాదిస్తున్నారు. మండలంలో పంపిణీ బియ్యాన్ని రవాణా చేస్తున్నారని అందిన సమాచారం మేరకు బుధవారం సివిల్‌సప్లై అధికారులు గ్రామంలో వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అందులో ప్రజా పంపిణీ బియ్యం 100 క్వింటాళ్లు ఎటువంటి అనుమతులు లేకుండా రవాణా చేస్తున్నారని అతని వివరాలు తెలుసుకోగా దుగ్యాల సమ్మయ్య భూపాలపల్లి జిల్లా కాసింపల్లి గత కొంతకాలంగా తక్కువ రేటుకు బియ్యాన్ని గ్రామస్థుల దగ్గర కొనిఎక్కువ రేటుకు అమ్ముకొని లాభం పొందుతున్నా నని తెలిపాడు. భారత్ బెంజ్ నెంబర్ TS05 UB 3197 వాహనంలో అనుమతి లేని బియ్యాన్ని పెద్దపల్లికి తరలిస్తుండగా సివిల్ సప్లై DT ముత్తారం రోడ్డు వద్ద పట్టుకొని పోలీస్‌స్టేషన్‌కి వాహనంతో సహా వచ్చి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ముత్తారం ఎస్సై మధుసూదన్ రావు తెలిపారు.

# మృతిని కుటుంబానికి రైస్ బ్యాగులు అందజేత

- భక్తితో పాటు స్నేహానికి నిలువెత్తు నిదర్శనం
- అండగా నిలిచిన హనుమాన్ భక్తులు



**జమ్మికుంట, జూన్ 5(నినాదం న్యూస్) :** ఇల్లందకుంట మండలంలోని సిరిసేడు గ్రామానికి చెందిన పొన్నం రాజు గౌడ్ 37 సంవత్సరాలు గత కొన్ని నెలల క్రితం మరణించగా అదే గ్రామానికి చెందిన కొంతమంది హనుమాన్ భక్తులు మృతుని కుటుంబానికి క్వింటాల్ బియ్యం అందజేశారు... ఈ సందర్భంగా హనుమాన్ భక్తులు మాట్లాడుతూ పొన్నం రాజు గత కొన్ని సంవత్సరాలుగా తమతో హనుమాన్ మాల ధరించి భక్తి భావంతో ఉండేదని, ప్రతి పనిలో తమకు చేదోడు వాదోడుగా నిలుస్తూ అందరితో కలిసి ఉండేవాడని గత కొన్ని నెలల క్రితం అప్పుల బాధ తట్టుకోలేక ఉరివేసుకొని చనిపోవడం బాధాకరం అని, రాజు కి భార్యా తో పాటు ముగ్గురు ఆడపిల్లలు ఉన్నారని వారికి అండగా ఉండేందుకు హనుమాన్ భక్తులు కొంత డబ్బు జమ చేసి వారికి బియ్యం అందజేశామని తెలిపారు.. భవిష్యత్తులో వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు.. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బలబత్తుల సురేష్, కొంరాజు తిరుపతి, రమేష్, సారంగం రాంబాబు, రాజు, కుమార్, రాములు, సంపత్, శ్రీనివాస్, రాజేందర్, కుమారస్వామి, ఇతర స్వాములు, బాల స్వాములు పాల్గొన్నారు.

## ఇంచార్జి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్లు



**బెల్లంపల్లి జూన్ 5 (నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మున్సిపాలిటీ ఇంచార్జి మున్సిపల్ కమిషనర్‌గా వెంకటేశ్వర్లును నియమించారు. ఈ మేరకు బుధవారం బెల్లంపల్లి మున్సిపల్ కార్యాలయంలో ఆయన పదవీ బాధ్యతలు స్వీకరించారు. కాగా ఇక్కడ పనిచేసిన మున్సిపల్ కమిషనర్ మల్లారెడ్డి ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఇంచార్జిగా మసూద్ అలీ కొద్దిరోజులు పనిచేశారు. సిడిఎంఎ మందమర్రి మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు అదనపు బాధ్యతలు అప్పగించారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారులు,సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత



**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి (నినాదం న్యూస్):** ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని రక్షించడంలో ప్రతిఒక్కరు పాత్రధారులు కావాలని బాధ్యతగా తీసుకోవాలని ఆసిఫాబాద్ డిప్యూటీ రేంజ్ అధికారి యోగేష్ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొనికొమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం నుండి ప్రధాన రహదారుల గుండా రెబ్బెన ఇంచార్జ్ రేంజ్ అధికారి శ్రీధరాచారితో కలుషి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకంతో పర్యావరణం పూర్తిగా కాలుష్యం అవుతుందన్నారు. దాన్ని తగ్గించడంలో ప్రతి వ్యక్తి ముఖ్యమైన పాత్ర పోషించాల్సి ఉంటుందని తెలిపారు. మానవ అవసరాలకోసం ఎప్పుడైతే ప్రకృతిని నాశనం చేయటం ప్రారంభించామో అప్పుడే పతనం ప్రారంభమైందని అన్నారు. చివరకు మానవ మనుగడే ప్రశ్నార్థకం అయ్యే దశకు చేరబోతోందన్నారు. పరిశ్రమల నుంచి, వాహనాల నుంచి వచ్చే వ్యర్థాలు గాలిని, నీటిని, భూమిని, అంతరిక్షాన్ని అన్నింటిని కాలుష్యం చేస్తున్నవని తెలిపారు. వీటి నివారణ కోసం సాధ్యమైనంత వరకు మొక్కలు నాటి వాటిని పెంచే బాధ్యత తీసుకోవాలన్నారు. మొక్కల వల్ల కావలసినంత ఆక్సిజన్ లభించడంతో పాటు పర్యావరణ సమతుల్యం సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ రేంజ్ అధికారులు సరోజరాణి, రాజేశ్వరాచారి, సెక్షన్‌అధికారులు సాయి, సతీష్, భగవంతరావు, సత్యనారాయణ, బీట్ అధికారులు పాల్గొన్నారు.

## ఎంపి వంశీకృష్ణకు కాంగ్రెస్ నాయకులు శుభాకాంక్షలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్5 (నినాదం న్యూస్):** పెద్దపల్లి ఎంపిగా గెలుపొందిన గడ్డం వంశీకృష్ణకు బెల్లంపల్లి నియోజకవరానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు బుధవారం ఆయన నివాసంలో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాలలోని చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ నివాసంలో పెద్దపెల్లి ఎంపిగా గెలుపొందిన సందర్భంగా ఆయనను మర్యాదపూ ర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి,శాలువాతో సత్కరించారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని బెల్లంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి సహయ సహకారాలు అందించాలని వారు ఎంపిని కోరారు. కార్యక్రమంలో టిపిసిసి రాష్ట్ర ప్రచార కమిటీ కన్వీనర్ నాతరి స్వామి,బెల్లంపల్లి మాజీమున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు, కౌన్సిలర్‌లు గెల్లి రాజలింగు, గుజ్జ రవి,జిల్లా ప్రధాన కార్యదర్శి గెల్లి జయరాం,మత్తమారి సత్తిబాబు,జిల్లా ఎస్సీ సెల్ మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల యాదగిరి,మాజీ కౌన్సిలర్ కన్నయ్య సింగ్,అమానుల్లా ఖాన్,మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ అంజాద్ ఖాన్,గజెల్లి కృష్ణమోహన్ పలువురు కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఆధ్వర్యంలో విజయోత్సవ సంబరాలు



**మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూన్ 5 (నినాదం న్యూస్) :** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో బుధవారం రాత్రి విజయోత్సవ సంబరాలు జరుపుకు న్నారు. ఈ సందర్భంగా కాంట చౌరసాలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలలో బారీ మెజారిటీతో ఎంపిగా గడ్డం వంశీ గెలుపొందిన సందర్భంగా బెల్లంపల్లి పట్టణ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో రామాటాకీస్ చౌరస్తా వద్ద టపాసులు కాల్చి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతు బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహాయ సహకారాలతో స్థానిక నాయకులు,కార్యకర్తల సమిష్టి కృషితో పెద్దపల్లి ఎంపి గెలుపు సాధ్యమైయిందన్నారు. ఎంపి గడ్డం వంశీ ఆధ్వర్యంలో రాబోయే రోజుల్లో నియోజకవర్గ అభివృద్ధికి,సంక్షేమానికి పెద్దపీట వేసి ముందుకు సాగుతామని అన్నారు.

### బిజెపికి అధిక మెజారిటీ అందించిన

## మున్సిపల్ ప్రజలకు ధన్యవాదాలు

### కూకట్ల నాగరాజు బిజెపి అధ్యక్షులు



**సుల్తానాబాద్, జూన్ 5 (నినాదం న్యూస్):** బిజెపి పార్టీకి అధిక మెజారిటీ అందించిన సు ల్తానాబాద్ మున్సిపల్ ప్రజలకు బిజెపి అధ్యక్షు లు కూకట్ల నాగరాజు దన్యవాదాలు తెలిపారు. ఇటీవల పెద్దపల్లి పార్లమెంట్ ఎన్నికలలో భా గంగా భారత ప్రధాని నరేంద్ర మోదీ పై అభిమా నంతో, ఆయన చేపట్టిన సంక్షేమ పథకాలు ఆ కర్షతులై యువత ఓటు వేశారన్నారు. అలాగే ఐదు వందల సంవత్సరాలుగా పరిష్కారం కానీ అయోధ్య రామ మందిరాన్ని నిర్మించి శ్రీ బాల రాముని దర్శనం కలిగించిన నరేంద్ర మోదీ కి కృతజ్ఞతలు తెలుపుతూ బిజెపి పార్టీ తరుపున పోటీ చేసిన అభ్యర్థి గోమాస శ్రీనివాస్ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేశారని పేర్కొన్నారు. స్వ చ్ఛందంగా ఓటు వేసి తెరాస,కాంగ్రెస్ కంటే ఎ క్కువ ఓట్లు మెజారిటీ ఇచ్చిన మున్సిపాలిటీ ప్రజలకు,మోదీ అభిమానులకు,ప్రత్యేకంగా యు వతకు అహర్నిశలు బిజెపి పార్టీకి కృషి చేసిన కా ర్యకర్తలకు, బూత్ అధ్యక్షులకు, శక్తి కేంద్రం ఇం ఛార్జిలకు, ప్రతి ఒక్కరికీమున్సిపాలిటీ బిజెపి అ ధ్యక్షులు కూకట్ల నాగరాజు దన్యవాదాలు తెలి పారు.

## పర్యావరణ పరిక్షకుడిని అభినందించిన ఆర్డీవో



**మంథని జూన్ 5 (నినాదం న్యూస్):** పర్యావరణ పరిరక్షకుడు, అనేక మొక్కలను నాటి పర్యావరణ పరిరక్షణకు తోడ్పడుతూ, తనస్వంత ఖర్చులతో రోడ్డుకు ఇరువైపుల ఖాళీ స్థలాల్లో అనేక మొక్కలునాటి వాటిని పరిరక్షిస్తున్న గట్టు కృష్ణమూర్తి బుధవారం మంథని రెవెన్యూ డివిజనల్ అధికారి హనుమ నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో DAO తూము రవీందర్ కార్యాలయ సిబ్బంది పాల్గొనారు.

# నీట్-2024లో అల్ఫోర్స్ ధమాకా

## కరీంనగర్‌లో అభినందన సభ




**కరీంనగర్, జూన్ 5(నినాదం న్యూస్):** మంగళవారం విడుదలైన నీట్-2024 ఫలితాలలో అల్ఫోర్స్ విద్యార్థులు అత్యద్భుత మార్కులు సాధించారు. ఎన్.హేమంత్ 691 మార్కులు సాధించగా, వి. హాసిని 671, డి.పూజిత 650, ఎన్. కౌశిక్ రెడ్డి 647, పి.అక్షర రెడ్డి 639, వి. శ్రీముఖి 619, మరియాసభ 619, ఏ.శ్రీవర్ధిని 613, యమ్.కమాలికాప్రీతి 613, ఎన్. జ్ఞానద 604, ఏ. అమరేందర్ 598, బి.హాసిత 595, కె. శ్రీవిద్య 582, యమ్.డి.అఫ్ఘాన్ ఖాన్ 579, ఎన్.సాయిప్రతిజ్ఞ 573, యమ్.ప్రతిమ 571, పి.శ్రీనాథ్ 566, షేక్ ఉమ్రా 561, తేజస్విని 560, మహీన్ నజ్మీన్ 560 మార్కులు సాధించారు. కె.సుహృదా ఘవ పి.డబ్లు.డి కేటగిరిలో జాతీయస్థాయిలో 675 వ ర్యాంకు సాధించాడు. నీట్ కోచింగ్ లో డాక్టర్స్-30 అనే ప్రత్యేక ప్రోగ్రామ్ ద్వారా కోచింగ్ ను అందించిన రెండవ సంవత్సరములోనే ఆల్ఫోర్స్ విజయపరంపర కొనసాగుతోంది. 10 మంది విద్యార్థులు 600 పైన మార్కులు, 20 మంది విద్యార్థులు 560 పైన మార్కులు, 41 మంది విద్యార్థులు 500 ఆపై మార్కులు, 86 మంది విద్యార్థులు 450 మరియు ఆపై మార్కులు సాధించడము విశేషం. సుమారుగా 130 మంది విద్యార్థులు వివిధ ప్రతిష్టాత్మక మెడికల్ కళాశాలలలో సీట్లు సాధించగలరని ఈ సందర్భంగా అల్ఫోర్స్ విద్య సంస్థల చైర్మన్ వి నరేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం కరీంనగర్‌లో విద్యార్థుల అభినందన సభలో ఆయన పాల్గొని ప్రసంగించారు. పటిష్ట ప్రణాళికతో విద్యాబోధన, నిరంతర పర్యవేక్షణ, విద్యార్థుల అకుంటిత దీక్ష,పట్టుదల, కృషి వల్ల ఇంతటి ఘన విజయం సాధించడం జరిగిందన్నారు. తక్కువ మంది విద్యార్థులతో అధికముగా సీట్లు సాధించడం అల్ఫోర్స్ విజయాలకు నిదర్శనమన్నారు. నీట్ అయినా, ఐఐటి అయినా విద్యార్థులను విజయమార్గంలో నడిపిస్తున్న సంస్థ అల్ఫోర్సేనన్నారు. తెలంగాణ రాష్ట్రములో విద్యాభివృద్ధికై కృషి చేస్తున్న అల్ఫోర్స్ ను తల్లిదండ్రులు ప్రోత్సహిస్తూ తమ పిల్లలను అల్ఫోర్స్‌లో చేర్పిస్తున్నందుకు వారికి మన స్ఫూర్తిగా కృతజ్ఞతాభినందనలు తెలిపారు. రాబోయే కాలములో అత్యధిక మంది విద్యార్థులను మెడికల్, ఐఐటి మరియు ఎన్.ఐ.టిలలో సీట్లు సాధించే విధముగా తీర్చిదిద్దుతామని ఈ సందర్భముగా ఆయన హామీ ఇచ్చారు. ర్యాంకులు సాధించిన అల్ఫోర్స్ అణిముత్యాలను అభినందించారు. ఇంతటి విజయానికి తోడ్పడిన అధ్యాపక, అధ్యాపకేతర బృందానికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు.




# 2.5 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు పట్టి వేత

**ఒకరు అరెస్ట్, పరారీలో ముగ్గురు నిందితులు - రామగుండం సీపీ శ్రీనివాస్ వెల్లడి**



**పెద్దపల్లి ప్రతినిధి, జూన్ 05(నినాదం న్యూస్):** మంచిర్యాల జిల్లా పరిధిలో నకిలీ విత్తనాలు రవాణా చేస్తున్న ఒక వ్యక్తిని అరెస్టు చేయగా, మరో ముగ్గురు పరారీ లో ఉన్నట్లు రామగుండం సీపీ శ్రీనివాస్ తెలిపారు. రామగుండం కమిషనరేట్‌లో బుధవారం సీపీ విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడిం చారు. నకిలీ విత్తనాలు రవాణా అవుతున్నట్లు తెలిసిన సమాచారం మేరకు నీల్వాయి పోలీసులు, వ్యవసాయ అధికారులు వేమనపల్లిలో ఫెర్రీ పాయింట్‌కి వెళ్లి ఎద్దుల బండి ద్వారా 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలను రవాణా చేస్తున్న కోటపల్లికి చెందిన కోల సాయికిరణ్ పట్టుకున్నారు. ఇతని స్వస్థలం మహారాష్ట్రలోని సిరోంచ. కోల రమేష్, సుమిత్, జంగా సంపత్ లు పరారీలో ఉన్నారు. రూ. 6.75 లక్షల విలువైన 2.05 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాల (7 సంచులు),ఒక ఎద్దుల బండి, రెండు ఎద్దులు స్వాధీనం చేసుకున్నారు. నకిలీ పత్తి విత్తనాలను మంచిర్యాల జిల్లాలో విక్రయించి అధిక లాభం పొందాలనుకున్నారు. నకిలీ విత్తనాలు, నిందితుడిని పట్టుకోవడంలో చాకచక్యంగా వ్యవహరించిన నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్, కానిస్టేబుల్ రాజేందర్,రాజశేఖర్ లను సీపీ గారు ప్రత్యేకంగా అభినందించి రివార్డ్ అందజేశారు.విలేకరుల సమావేశంలో మంచిర్యాల డిసిపి అశోక్ కుమార్ ,అడిషనల్ డిసిపి రాజు, జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు, చెన్నూర్ రూరల్ సీఐ సుధాకర్, నీల్వాయి ఎస్సై శ్యామ్ పటేల్ పాల్గొన్నారు.

## నీట్ ర్యాంకర్లను అభినందించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ జూన్ 5 (నినాదం న్యూస్)** : మిర్యాలగూడ పట్టణంలోని కేఎల్ఎన్ జూనియర్ కళాశాల విద్యార్థులు విడుదలైన నీట్ పరీక్ష ఫలితాలలో ఆల్ ఇండియా ర్యాంకులు సాధించిన విషయం తెలిసిందే. బుధవారం మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే బిఎల్ఆర్ అభినందించారు. జిల్లాలోని అత్యధిక మార్కులు బి మేఘన 632, బి. అదవిత్ కృష్ణ 631 ఎన్ సమీర్ 491, బి అఖిల 428, పి సంజన 397, సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కిరణ్ కుమార్, డైరెక్టర్లు పిఎల్ఎన్ రెడ్డి, నరేందర్ రెడ్డి, హనుమంత రెడ్డిలున్నారు. ర్యాంకర్లు డాక్టర్లు, ఇంజనీర్లుగా తయారై ఉన్నత సేవలు అందించి మిర్యాలగూడ పేరు తీసుకురావాలని బిఎల్ఆర్ కోరారు.

## మొక్కలు నాటిన అదనపు జిల్లా జడ్జి వేణు..

**మిర్యాలగూడ, జూన్ 5:-(నినాదం న్యూస్)** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కోర్టు భవనాల సముదాయ ఆవరణలో మిర్యాలగూడ ఐదో అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ అధికార సేవా సంస్థ చైర్మన్ జి.వేణు మొక్కలను నాటారు. ఈ సందర్భముగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటిన పెంచేందుకు చర్యలు చేపట్టాలని కోరారు. వాటిని రక్షించి పర్యావరణాన్ని రక్షించాలని కోరారు. కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి బి.సుజయ్, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.స్వర్ణలత, రెండో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఎన్. అపూర్వ రవళి, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జి.రామకృష్ణారెడ్డి, న్యాయవాదులు, సిబ్బంది పాల్గొన్నారు.



## కల్కి ట్రైలర్ జూన్ 10న విడుదల

### ఆసక్తి పెంచుతున్న మూవీ ప్రమోషన్స్



ప్రస్తుతం సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఎన్నికల ఫలితాలకు సంబంధించిన వీడియోలు, ఫొటోలు ట్రెండ్ అవుతున్నాయి. వాటితో పాటు 'కల్కి' హ్యాష్ ట్యాగ్ కూడా ఎక్స్‌లో ట్రెండింగ్ అవుతోంది. దీనికి కారణం సినీప్రియులను ఖుష్ చేస్తూ.. 'కల్కి 2898 ఏడీ' చిత్రబృందం ఓ అప్‌డేట్‌ను పంచుకోవడమే. ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ దర్శకత్వంలో రూపొందిన ఈ సైన్స్ ఫిక్షన్ థ్రిల్లర్ అప్‌డేట్స్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. వారి ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ ఓ క్రేజీ అప్‌డేట్‌ను పంచుకుంది మూవీ యూనిట్. ఈ సినిమా ట్రైలర్ జూన్ 10న విడుదల చేయనున్నట్లు తెలుపుతూ ఓ కొత్త పోస్టర్‌ను షేర్ చేసింది. ఇప్పటికే విడుదలైన దీని టీజర్, ప్రత్యేక వీడియోలు విశేషంగా ఆకట్టుకొని సినిమాపై అంచనాలు పెంచేశాయి. ఇప్పుడు ట్రైలర్ వాటిని రెట్టింపు చేయడం ఖాయమని ఫ్యాన్స్ అనుకుంటున్నారు. ట్రైలర్‌ను థియేటర్‌లో ప్రదర్శించనున్నట్లు టాక్ వినిపిస్తుంది. ఏపీలో ఎక్కువ థియేటర్‌లలో దీన్ని ప్రదర్శించాలని చిత్రబృందం భావిస్తున్నట్లు తెలుస్తోంది. జూన్ 27న ఈ సినిమా ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకుల ముందుకురానుంది. దీంతో ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను భారీ స్థాయిలో దీన్ని నిర్వహించాలని ఎ÷-లాన్ చేస్తున్నారని సమాచారం. అది కూడా ఆంధ్రప్రదేశ్‌లోనే నిర్వహించనున్నట్లు వార్తలు వస్తున్నాయి. మరోవైపు కల్కి టీమ్ ప్రమోషన్ జోరు పెంచింది. సినీ సెలబ్రిటీల పిల్లలకు ఈ సినిమాలోని బుజ్జి, భైరవాల గిఫ్ట్‌లను పంపుతోంది. ఇప్పటికే రామ్ చరణ్, మహేశ్‌బాబు కుమార్తెలు ఈ బహుమతి అందుకోగా.. తాజాగా స్టార్ హీరో యశ్ పిల్లలు కూడా బుజ్జి-భైరవ స్టికర్లు అందుకున్నారు. త్వరలోనే మరికొంతమంది ఈ బహుమతులు అందుకోనున్నారు. ప్రచారంలో భాగంగానే తాజాగా 'బుజ్జి అండ్ భైరవ' పేరుతో టీమ్ యానిమేటెడ్ సిరీస్ తీసుకొచ్చింది. అమెజాన్ ప్రైమ్ వీడియో వేదికగా స్ట్రీమింగ్ అవుతున్న ఈ సిరీస్‌కు మంచి ప్రేక్షకాదరణ వచ్చింది. ప్రభాస్ సరసన దీపిక పదుకొణె నటిస్తుండగా.. సీనియర్ హీరో కమల్‌హాసన్ విలన్ పాత్రలో కనిపించనున్నారు. అలాగే అమితాబ్ బచ్చన్, పశుపతి, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు.

## కాంతారాలో మెప్పించిన సప్తమి గౌడ

### వాక్సిన్ వార్‌లో కీలక భూమిక



కన్నడ నటుడు రిషబ్ శెట్టి దర్శకత్వం వహించి, కథానాయకుడిగా నటించిన 'కాంతారా' ఎంత పెద్ద విజయం సాధించిందో అందరికీ తెలిసిన విషయమే. ఒక్క కన్నడంలోనే కాకుండా, ఆ సినిమా తెలుగుతో పాటు, మిగతా భాషల్లో సూపర్ డూపర్ హిట్ అయింది. అందులో రిషబ్ శెట్టి సరసన సప్తమి గౌడ అనే ఆమె కథానాయకురాలిగా నటించింది. రిషబ్ శెట్టి తో పాటు, సప్తమి గౌడకి కూడా మంచి పేరు వచ్చింది ఆ సినిమాలో. ఒక పల్లెటూరి అమ్మాయిగా, తరువాత ఫారెస్ట్ గార్డు గా సెలక్టు అయి, తన ఊరి వాళ్ళకి వ్యతిరేకంగా పోరాడాల్సి వచ్చినప్పుడు, ఎటువంటి భావోద్వేగాలు ఉంటాయి, అవన్నీ చక్కగా చేసి చూపించింది సప్తమి గౌడ. ఆ సినిమాలో రిషబ్ శెట్టికి జోడీగా నటించిన సప్తమి గౌడకి అది రెండో సినిమా. అంతకుముందు ఆమె 'పాప్ కార్న్ మంకీ టైగర్' అనే సినిమా మాత్రం చేసింది. రెండో సినిమా అయినా ఎంతో అనుభవం వున్న నటిలా చాలా చక్కని నటనతో ప్రేక్షకులను ఆకట్టుకుంది సప్తమి గౌడ. 'కాంతారా' తరువాత సప్తమి గౌడ 'వాక్సిన్ వార్' అనే సినిమాలో నటించింది. ఇది దక్షిణాది భాషలతో పాటు, హిందీలో కూడా నిర్మించారు, అక్కడ కూడా విడుదల చేశారు. ఇది ఒక వైద్య వృత్తికి సంబంధించిన సినిమా. ఇందులో కోవిడ్ వ్యాధి వచ్చినప్పుడు ఆ వ్యాధి నివారణ కోసం శాస్త్రవేత్తలు ఎలా వ్యాధిని కనిపెట్టారు, వారికి కలిగిన అవరోధాలు, ఇంకా అటువంటి విషయాలతో ఈ సినిమా నిర్మించారు. వివేక్ అగ్నిహోత్రి ఈ సినిమాకి దర్శకుడు. ఈ సంవత్సరం ఆమె సినిమా 'యువ' కూడా విడుదలైంది. మార్చి 29న విడుదలైన ఈ సినిమాకి మిశ్రమ స్పందన లభించింది. 'కేజీఎఫ్' , 'సలార్' లాంటి సినిమాలు నిర్మాణం చేసిన హోంబలే ఫిలిమ్స్ ఈ సినిమాకి నిర్మాతలు కావటం విశేషం. ఈ సినిమాకి విమర్శకుల దగ్గరనుండి మంచి ప్రశంశలు వచ్చాయి. ఇది ఒక యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది. సప్తమి గౌడ సామాజిక మాధ్యమాల్లో ముఖ్యంగా ఇన్స్టాగ్రామ్ లో చాలా చురుకుగా ఉంటూ ఉంటుంది. ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను తీసుకుంటూ అభిమానులకి వాటిని షేర్ చేస్తూ ఉంటుంది. ఈమధ్యనే బెంగుళూరులో వర్షం పడుతుంటే అటు ఇటు తిరుగుతున్నాను అంటూ కొన్ని ఫోటోలు షేర్ చేసింది సప్తమి గౌడ.

సినిమా నినాదం

## బాబు, పవన్‌లకు జూనియర్ ఎన్టీఆర్ విషెస్



చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌లకు జూనియర్ ఎన్టీఆర్ శుభాకాంక్షలు తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌లో అసాధా రణ విజయాన్ని సొంతం చేసుకున్న కూటమికి చిత్ర పరిశ్రమ నుంచి శుభాకాంక్షలు వెల్లువెత్తుతు న్నాయి. తెదేపా అధినేత చంద్రబాబు, జనసేనాని పవన్ కల్యాణ్‌లను అభినందిస్తూ సినీ ప్రముఖులు సోషల్ మీడియాలో పోస్టులు పెడుతు న్నారు. తాజాగా ఎన్టీఆర్ పోస్ట్ పెట్టారు. చారిత్రాత్మకమైన విజయాన్ని సాధించినందుకు ప్రియమైన చంద్రబాబు మావయ్యకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు. మీ ఈ విజయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని అభివృది ధపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నా. అద్భుతమైన మెజారిటీతో గెలిచిన నారా లోకేశ్‌కు, మూడోసారి ఘన విజయం సాధించిన బాలకృష్ణ బాబాయ్‌కి, ఎంపీలుగా గెలిచిన శ్రీభరత్, పురందేశ్వరి అత్తకు శుభాకాంక్షలు. అలాగే ఇంతటి ఘన విజయాన్ని సాధించిన పవన్ కల్యాణ్‌గారికి నా హృదయ పూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు. మీ కృషి, పట్టు దల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుని కచ్చితంగా మెరుగుపరుస్తుందని ఆశిస్తున్నా. వరుసగా మూడోసారి హిందూపురం శాసనసభ్యుడుగా అఖండ విజయం సాధించిన నందమూరి బాలకృష్ణ బాబాయ్‌కు శుభాకాంక్షలు. భారీ మెజారిటీతో గెలుపొందిన నారాలోకేష్, శ్రీ భరత్, పురందేశ్వరి అత్త గారికి నా శుభాకాంక్షలు. అలాగే జనసేన అధ్యక్షులు పవన్‌కల్యాణ్ గారికి ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో అద్భుత విజయం సాధించినందుకు నా శుభాకాంక్షలను నందమూరి కల్యాణ్‌రామ్ తెలిపారు. ప్రధాని మోదీ నాయకత్వం లో ఎన్డీయే కూటమికి, ఆంధ్రప్రదేశ్‌లో భారీ విజయాన్ని సొంతం చేసుకున్న చంద్రబాబు, పవన్‌క ల్యాణ్‌కు శుభాకాంక్షలు. ఆ దేవుడి ఆశీస్సులు మీపై ఎప్పుడూ ఉండాలని కోరుకుంటున్నట్లు నాగార్జున వెల్లడించారు. దార్శనికుడు చంద్రబాబుకు శుభాకాంక్షలు. అద్భుతమైన విజయం సాధించా రని రామ్‌చరణ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ ఎన్నికల్లో విజయం సాధించిన కూటమి సభ్యులందరికీ విజయాభినందనలు. చంద్రబాబు, పురందేశ్వరి, పవన్ కల్యాణ్‌లకు ప్రత్యేక అభినందనలు అని పరుచూరి గోపాలకృష్ణ తెలిపారు. చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరితో దిగిన ఫొటోను గాయని స్మిత షేర్ చేసి విషెస్ చెప్పారు.

## టిడిపి రాకతో చిత్రసీమలో హుషారు

**ఇక పడిగాపుల జీవితం తప్పిందన్న భావన**

తెలుగు దేశం, జనసేన, బీజేపీ కూటమి అధికారంలోకి రావడంతో ఏపీలో తెలుగు సినిమాకు పూర్వ వైభవం వస్తుందని అందరూ సంతోషం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు టాలీవుడ్ ఫిల్మ్ ఇండస్ట్రీ ఇబ్బంది పడింది. బెనిఫిట్ షోలు, టికెట్ రేట్స్ విషయంలో సమస్యలు ఎదుర్కొంది. ఇక మీదట ఆ ఇబ్బందులు, సమస్యలు ఉండవని చెప్పవచ్చు. మరీ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ఫలితాలు వచ్చిన తర్వాత థియేటర్లలో విడుదల కానున్న భారీ పాన్ ఇండియా సినిమా 'కల్కి 2898 ఏడీ'. టీడీపీ రాకతో ఆ సినిమా నిర్మాతకు ఫుల్ ప్రాఫిట్స్ గ్యారంటీ అని చెప్పొచ్చు. సినిమా బడ్జెట్ ఎంతైనా కావచ్చు. టికెట్ రేటు మాత్రం డిసైడ్ చేసేది ఏపీలో జగన్ ప్రభుత్వమే. ఆ టికెట్ రేట్లు పెంచుకోవడానికి అమరావతిలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి క్యాంపు కార్యాలయం ముందు పడిగాపులు కాశారు స్టార్ హీరోలు, నిర్మాతలు. తెలుగు సినిమా ఇండస్ట్రీలోని అగ్ర నిర్మాతల్లో కొందరు ముందు నుంచి తెలుగు దేశం పార్టీకి వీర విధేయులు. వాళ్ళ సినిమాలు వచ్చినప్పుడు జగన్ ప్రభుత్వం కక్ష పూరితంగా వ్యవహరించిందని ఇన్ సైడ్ వర్గాల టాక్. అటువంటి నిర్మాతల్లో వైజయంతీ మూవీస్ అధినేత సి. అశ్వనీదత్ ఒకరు. రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా సుమారు ఐదు వందల కోట్ల నిర్మాణ వ్యయంతో తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' విడుదల ముందు మరో ఆలోచన లేకుండా నారా చంద్రబాబు నాయుడుకు, తెలుగు దేశం పార్టీకి సంపూర్ణ మద్దతు ఇచ్చారు. ఒకవేళ వైసీపీ మళ్లీ అధికారంలోకి వస్తే? ఆ ఆలోచన 'కల్కి' మూవీ డిస్ట్రిబ్యూషన్, ఎగ్జిబిషన్ హక్కులు కొన్న, కొనుగోలు చేయాలని అనుకుంటున్న కొంత మందిలో భయాన్ని కలిగించింది. ఏపీలో 'కల్కి 2898 ఏడీ' బెనిఫిట్ షోలు పడతాయని చెప్పడంలో ఎటువంటి సందేహం అవసరం లేదు. అంతే కాదు... టికెట్ రేట్లు సైతం పెంచుకోవడానికి అనుమతులు రావడం పెద్ద కష్టం ఏమీ కాదు. ఒక్క 'కల్కి' సినిమాకు మాత్రమే కాదు... ఏపీలో ఇతరత్రా సినిమాలకు సైతం కొత్త ప్రభుత్వం నుంచి పూర్తి స్థాయిలో సహాయ సహకారాలు అందుతాయి. ముందు నుంచి సినిమా ఇండస్ట్రీకి తెలుగు దేశం పార్టీ సన్నిహితంగా మెలిగింది. ఆ పార్టీ స్థాపకుడు నందమూరి తారక రామారావు హీరో కావడం, ఆయన వారసులు అటు పార్టీలో ఇటు సినిమా ఇండస్ట్రీలో ఉండటం మాత్రమే కాదు... చిత్రసీమ కష్టసుఖాలు తెలిసిన కొందరు తెలుగు దేశంలో ఉండటం కూడా ఆది నుంచి సత్సంబంధాలు కొనసాగేలా ఉండటానికి కారణం అయ్యింది.



## బెంగాల్ రాజకీయాల్లో నటి రచన మోత

### టీఎంసి ఎంపిగా అఖండ విజయం

తెలుగులో పలు సినిమాల్లో నటించి మెప్పించిన బెంగాలీ నటి రచన బెనర్జీ అక్కడి రాజకీయాల్లో చరిత్ర సృష్టించింది. తొలి ప్రయత్నంలోనే మరో నటి బీజేపీ అభ్యర్థి లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీ తేడాతో విజయం సాధించి వార్తల్లో నిలిచింది. బెంగాలీలో సుమారు 200 వరకు చిత్రాల్లో నటించిన రచన ఓడియాలోనూ ఎక్కువ చిత్రాలు చేసి మంచి పేరు తెచ్చుకుంది. ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, హిందీ చిత్రాలలోనూ నటించింది. గతంలోనూ తెలుగు సినిమాల్లో నటించిన నవనీత్ రానా మహారాష్ట్ర అమరావతి నుంచి ఎంపీగా గెలిచిన విషయం అందరికి తెలిసిందే. తెలుగులో ఈవీవీ సత్యనారాయణ దర్శకత్వంలో జేడీ చక్రవర్తి హీరోగా వచ్చిన నేను ప్రేమిస్తున్నాను అనే చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన రచనా బెనర్జీ ఇక్కడ డజన్‌కు పైగానే చిత్రాలు చేసింది. తెలుగులో చివరగా 2002లో వచ్చిన లాహిరి లాహిరిలో సినిమాలో సుమన్ సరసన నటించిన రచన ఆ తర్వాత తెలుగులో కనిపించ లేదు. తన రాష్ట్రంలో సినిమాలు, టీవీ షోలతో బీజీ అయింది. దీదీ నెం1 అనే టెలివిజన్ షోతో పశ్చిమ బెంగాల్ రాష్ట్ర వ్యాప్తంగా అద్భుతమైన పేరు తెచ్చుకున్న రచన రెండు మూడు నెలల క్రితమే సీఎం మమతా బెనర్జీ సమక్షంలో తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో చేరి సంచ లనం సృష్టించింది. ఆ వెంటనే వచ్చిన లోక్‌సభ ఎన్నికల్లో హూగ్లీ నియోజకవర్గం నుంచి బరిలో నిలిచింది. ఈ క్రమంలో తన ప్రత్యర్థి బీజేపీ పార్టీ అభ్యర్థి, సిట్టింగ్ ఎంపీ లాకెట్ ఛటర్జీపై 70 వేల ఓట్ల మెజార్టీతో గెలవడం విశేషం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai EnterprisesPlot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S). Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, RNI NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741